ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com



epaper.prajakalam.in
www.prajakalam.in
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



బుధవారం | 28-01- 2026 | సంపుటి: 16, సంచిక: 295, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada


### తెలంగాణ మున్సిపల్ ఎన్నికల

# నోటిఫికేషన్ విడుదల

## 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో ఎలక్షన్



- నేటి నుంచి ఈ నెల 30 వరకు నామినేషన్లు
- 31న స్క్రూట్నీ.. ఫిబ్రవరి 3 వరకు విత్ డ్రాలు
- ఫిబ్రవరి 11న పోలింగ్.. 13న ఫలితాలు
- 16వ తేదీన మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక
- 8,203 పోలింగ్ కేంద్రాలు..136 చోట్ల కౌంటింగ్
- గుర్తుల కేటాయింపు తర్వాత ప్రచారానికి మిగిలేది ఆరు రోజులే
- పట్టణాల్లో అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

**హైదరాబాద్, జనవరి 27 (ప్రజాకలం ప్రతినిధి) :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికలకు సంబంధించిన నోటిఫి కేషన్ విడుదల చేశారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి. జనవరి 28వ తేదీ నుంచి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు స్వీకరించనున్నారు. నామినేషన్లు దాఖలు చేయడానికి జనవరి 30 వరకు అవకాశం కల్పించారు. అలాగే 31వ తేదీన నామినేషన్ల స్క్రూటినీ ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3వ తేదీ వరకు అవకాశం ఇచ్చారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్ నిర్వహించి.. 13వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 16వ తేదీన చైర్ పర్సన్స్, మేయర్ల ఎన్నిక ప్రక్రియ చేపడతారు. రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో 52.43 లక్షల మంది ఓటర్లు తమ

తరువాయి 2వ పేజీలో...

### నలుగురు మంత్రులు

# కలిస్తే తప్పేంటి?

- మినిస్టర్స్ భేటీపై విష ప్రచారం చేస్తున్నారు
- బహిరంగంగా వెళ్తే రహస్యం ఎలా అవుతుంది?
- ప్రధాన చర్చ మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపైనే
- ప్రజాభవన్ లో సమావేశంపై మంత్రి శ్రీధర్ బాబు క్లారిటీ



**హైదరాబాద్, జనవరి 27 (ప్రజాకలం ప్రతినిధి) :** ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తుల మధ్య జరిగే ప్రతి చర్చకు రాజకీయాలను ఆపాదిస్తూ "రహస్య భేటీ" అంటూ విష ప్రచారం చేయడం తగదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంత్రుల భేటీపై సోషల్ మీడియా, ప్రసార మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని మంగళవారం తీవ్రంగా ఖండించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే కొందరు కావాలనే పని గట్టుకొని ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో క్యాబినెట్ అనేది ఒక యూనిట్. పాలనాపరమైన అంశాల్లో ఎక్కడా జాప్యం ఏర్పడకుండా ఉండటానికి సీనియర్ మంత్రులుగా మేం చర్చించుకుంటే అందులో తప్పేముందన్నారు.

తరువాయి 2వ పేజీలో...

### దివ్యాంగుల సంక్షేమానికి

# 100 కోట్లు ఖర్చు

- దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- మధిర నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాల పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం



మధిర, జనవరి 27( ప్రజా కలం న్యూస్) దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, చదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు, కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని, వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

తరువాయి 2వ పేజీలో...



### రోడ్ల విస్తరణతోనే

# సుందర నగరం

- ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం
- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- నగరంలోని 36వ డివిజన్ లో రజక భవన్ నిర్మాణానికి శంఖుస్థాపన, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, జనవరి 27( ప్రజా కలం న్యూస్) ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం రూపకల్పనకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక 36వ డివిజన్ లో 63 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రజక భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన, రూ. 2.43 కోట్ల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక

తరువాయి 2వ పేజీలో...

### అధిక ఫీజులతో దోచుకుంటున్నారు..

# అంతా దొంగలే..

## - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



నల్లగొండ, జనవరి 27: కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటు న్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే సదరు స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళ వారం నల్లగొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తా'.. 'నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతా. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిము త్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తయారు చేయాలి.

నిజాయితీగా బతికా.. పేద వారికి సహా యం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు.

## కలం కౌంటర్






# మదర్ ఆఫ్ డీల్స్

## - భారత్ తో ఈయూ చారిత్రక ఒప్పందం

న్యూఢిల్లీ, జనవరి 27 : భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) ఖరారైంది. 18 ఏళ్ల సుదీర్ఘ చర్చల తర్వాత కుదిరిన ఈ ఒప్పందాన్ని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీ, ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా, కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టాలతో జరిగిన 16వ శిఖరాగ్ర సమావేశంలో ఈ ఒప్పందాన్ని అధికారికంగా ఖరారు చేశారు. ఈ ఒప్పందం ద్వారా భారత్ నుంచి జరిగే 97 శాతం ఎగుమతులపై సుంకాలు రద్దు కానున్నాయి. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, రత్నాలు, లెదర్ వంటి రంగాలకు ఇది భారీ ఊతాన్ని ఇవ్వనుంది. అదే సమయంలో యూరప్ కార్లు, యంత్ర పరికరాలకు భారత మార్కెట్‌లోకి ప్రవేశం సులభతరం అవుతుంది. "ఈరోజు యూరప్, భారత్ చరిత్ర సృష్టిస్తున్నాయి. మేం 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'ను ముగించాం. ఇరుపక్షాలకు ప్రయోజనం చేకూర్చేలా 200 కోట్ల మంది ప్రజలతో స్వేచ్ఛా వాణిజ్య క్షేత్రాన్ని సృష్టించాం" అని ఉర్సులా 'ఎక్స్' వేదికగా తెలిపారు. ఈ ఒప్పందం రెండు ప్రపంచ దిగ్గజాల మధ్య భాగస్వామ్యానికి చక్కటి ఉదాహరణ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వాణిజ్యంతో పాటు రక్షణ, భద్రత, వాతావరణ మార్పులు, కీలక సాంకేతికతలు వంటి అంశాలపై కూడా ఇరుపక్షాలు దృష్టి సారించాయి. అమెరికా, చైనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, ఇతర ప్రాంతాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని చూస్తున్న ఐరోపాకు ఈ ఒప్పందం వ్యూహాత్మకంగా చాలా కీలకం. ఈ ఒప్పందం వచ్చే ఏడాది నుంచి అమల్లోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈయూ ప్రెడిసెంట్ వాన్ డెర్ లేయెన్, యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టాతో భారత ప్రధాని మోదీ చర్చలు జరిపారు. రెండు పక్షాలు ప్రపంచ భౌగోళిక, రాజకీయ అనిశ్చితి వేళ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నించాయి. వాణిజ్య ఒప్పందం అనంతరం ఈయూ ప్రెసిడెంట్ వాన్ డెర్ లేయెన్ మాట్లాడుతూ.. "యూరప్, భారతదేశం ఈ రోజు చరిత్ర సృష్టించాయి. మేం అన్ని ఒప్పందాలకు తల్లిగా ఈ వాణిజ్య ఒప్పందాన్ని భావిస్తున్నాం. మేం 2 బిలియన్ల ప్రజల స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి అవకాశం కల్పించాం.

తరువాయి 2వ పేజీలో...

### తెలంగాణ మున్సిపల్ ఎన్నికల

# నోటిఫికేషన్ విడుదల

మొదటి పేజీ తరువాయి...

ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 2,996 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా.. 8203 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓట్ల కౌంటింగ్ కోసం 136 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

**అమల్లోకి ఎన్నికల కోడ్..**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు సైతం ఎక్కడికక్కడ తనిఖీలు ముమ్మరం చేశారు.

**మున్సిపల్ ఎన్నికల ముఖ్య తేదీల వివరాలు సంక్షిప్తంగా..**

జనవరి 28 – నామినేషన్ల స్వీకరణ ప్రారంభం
జనవరి 30 – నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీ
జనవరి 31 – నామినేషన్ల స్క్రుటినీ
ఫిబ్రవరి 03 – నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు
ఫిబ్రవరి 11 – పోలింగ్
ఫిబ్రవరి 12 – అవసరమైన చోట రీపోలింగ్
ఫిబ్రవరి 13 – ఓట్ల లెక్కింపు
ఫిబ్రవరి 16 – మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక, కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక

మున్సిపల్ ఎన్నికల్లో సుమారు 53 లక్షల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

**పార్టీలకు నో టైమ్..**

రాష్ట్రంలో మరో ఎన్నికల సంగ్రామానికి రంగం సిద్ధమైంది. ఇటీవలే పంచాయతీ ఎన్నికలు ముగియగా.. ఆ హడావుడి తగ్గక ముందే మరో ఎన్నికలకు రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ సిద్ధమైంది. తాజాగా మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్?ను ఈసీ రిలీజ్ చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. అయితే, తాజా నోటిఫికేషన్‌తో ఈసీ అన్ని పార్టీలకు బిగ్ షాకిచ్చిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే.. అభ్యర్థులను ఖరారు చేసేందుకు కనీస సమయం కూడా ఇవ్వలేదు ఈసీ. నేటి నుంచే(జనవరి 28వ తేదీ) నామినేషన్ల ప్రకియ ప్రారంభం అవుతుండటం.. కేవలం 3 రోజులు అంటే జనవరి 30 వరకు మాత్రమే నామినేషన్లకు అవకాశం కల్పించడంతో ఆయా పార్టీలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఈసీ ఇచ్చిన మూడు రోజుల వ్యవధిలోనే అభ్యర్థులను ఖరారు చేసుకోవడం, వారికి బీఫాం ఇవ్వడం చేయాలంటే ఆయా పార్టీలకు పెద్ద టెన్షన్‌తో కూడిన పనే అని చెప్పాలి. పైగా ప్రచారం చేసే సమయం కూడా పెద్దగా లేదు. ఫిబ్రవరి 11వ తేదీనే రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. దీంతో ప్రచారానికి కూడా ఎక్కువ సమయం లేకుండా పోయింది.

రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 2,996 వార్డులకు ఎన్నికలు జరుగనుండగా.. ఆయా స్థానాల్లో పోటీ చేసేందుకు, ప్రధాన పార్టీల నుంచి టికెట్ పొందేందుకు ఎంతోమంది ఆశావహులు ఎదురు చూస్తున్నారు. మున్సిపల్ ఎన్నికలు త్వరలో జరగనున్నాయని సమాచారం బయటకు వచ్చినప్పటి నుంచే ఆశావహులు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తూ వచ్చారు. గ్రౌండ్ లెవల్లో పనులు చేసుకుంటూనే.. పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమైపోయారు. అయితే, ఆశావహులు ఎంతమంది ఉన్నప్పటికీ.. పార్టీల తరఫున టికెట్ మాత్రం కొందరికే వచ్చే అవకాశం ఉంటుంది. ఇందుకోసం అభ్యర్థుల బలాబలాలను పరిశీలించి.. ఎవరైతే గెలవగలరో వారికి మాత్రమే టికెట్ కేటాయిస్తారు. ఈ తతంగం అంతా చేయాలంటే ఖచ్చితంగా టైమ్ పడుతుంది. కానీ, ఈసీ మాత్రం రాజకీయ పార్టీలకు అంత టైమ్ ఇవ్వలేదు. కేవలం మూడు రోజులు మాత్రమే నామినేషన్లకు అవకాశం ఇవ్వడంతో.. ఆయా పార్టీల్లో, ఆశావహుల్లో టెన్షన్ నెలకొంది. ఎలాగైనా టికెట్ దక్కించుకోవాలని ఆశావహులు.. గెలుపు గుర్రాలకే టికెట్ ఇవ్వాలని పొలిటికల్ పార్టీలు భావిస్తున్న తరుణంలో.. ఈసీ నోటిఫికేషన్ అందరి నోట్లో వెలక్కాయ పడినట్లుగా మారింది. అభ్యర్థులను ఎలా ఎంపిక చేయాలి.. ఎవరిని ఎంపిక చేయాలి.. టికెట్ ఆశించి భంగపడిన వారిని ఎలా కంట్రోల్ చేయాలా అని ఆయా పార్టీల పెద్దలు సతమతం అవుతున్నారు. అభ్యర్థుల ఎంపికల విషయంలో తొందరపడితే నష్టపోవచ్చనే భయం అన్ని పార్టీల నేతలను వెంటాడుతోంది. అలాగని నిదానంగా ఎంపిక చేయడానికి సమయం కూడా లేదు. దీంతో ముందు నుయ్యి.. ఎనుక గొయ్యి అన్నట్లుగా రాజకీయ పార్టీల పరిస్థితి తయారైంది.

# దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు



మొదటి పేజీ తరువాయి...

దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు. అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఇరిగేషన్ ఎస్ఇ వాసంతి, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ ఎస్ఇ యాకుబ్, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా రావు, వ్యవసాయ శాఖ ఏడి విజయ చందర్, మధిర తహసీల్దార్ రాం బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణతోనే సుందర నగరం

మొదటి పేజీ తరువాయి...

ఆరోగ్య కేంద్ర భవనానికి మంత్రివర్యులు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్స్, సిబ్బందిని పెంచి, 12 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజారోగ్యం కోసం పట్టణ పీ. హెచ్.సీ. ల ఏర్పాటు చేశామన్నారు. పట్టణ పి. హెచ్.సి. లతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి లోడ్ తగ్గుతుందని అన్నారు. ఆరోగ్య కేంద్ర సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే మధ్య తరగతి, పేద వారికి ఉపయోగం కలుగుతుందని అన్నారు. కోట్ల రూపాయలు ఉన్నా రహదారులు ఇరుకుగా ఉంటే ఏమి ఉపయోగం లేదని, జనాభాకు తగ్గట్టు రహదారుల విస్తరణ చేస్తే, వ్యాపారం బాగా ఉంటుందని, విలువ పెరుగుతుందని, నగరం అందంగా తయారవుతుందని తెలిపారు. రోడ్ల విస్తరణతోనే మీ ఆస్తులకు విలువ ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని మంత్రి అన్నారు. కస్బా బజార్ విస్తరణతో బ్రాండెడ్ షో రూమ్ లు వచ్చాయని తెలిపారు. చుట్టుపక్కల జిల్లాల వారు ఖమ్మం లో నివసించేలా మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. విస్తరణలో కోల్పోయిన వారికి అన్ని విధాలా న్యాయం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అన్ని కులాలు, వర్గాల వారు సామరస్య జీవనం ఉండేలా ఖమ్మం నగరాభివృద్ధి చేయాలని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. సిట్ విచారణకు మాజీ ఎంపీ సంతోష్

హైదరాబాద్, జనవరి 27: తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ రావు సిట్ విచారణకు హాజరయ్యారు. మంగళవారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లోని ఏసీపీ కార్యాలయానికి చేరుకున్న సంతోష్ రావు.. సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించి, వాంగ్మూలం నమోదు చేయనున్నారు సిట్ అధికారులు. సంతోష్ రావుకు ఇప్పటికే 160 సీఆర్పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లకు ఇచ్చిన విధంగానే సంతోష్ రావుకూ నోటీసులు పంపింది సిట్ బృందం. ఎస్ఐబీ చీఫ్‌గా ప్రభాకర్ రావు పదవీ విరమణ పొందిన తర్వాత ఇంటెలిజెన్స్ చీఫ్‌గా కొనసాగించడం ఎవరి నిర్ణయం అనే దానిపై సంతోష్ రావును సిట్ విచారించనున్నట్లు సమాచారం. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు సిట్ గుర్తించింది. ఫోన్ ట్యాపింగ్ కోసమే రిటైర్డ్ అయిన తరువాత కూడా ఎస్ఐబీ చీఫ్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రభాకర్ రావును ప్రభుత్వం కొనసాగించినట్లు సిట్ అను మానిస్తోంది. ఈ బాధ్యతలు అప్పగించడంలో నిర్ణయం, ఆదేశాలు ఎవరిచ్చారనే దానిపై సంతోష్ రావును సిట్ ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్‌లో ఆయన కొన్ని నంబర్లను ఎస్ఐబీకి ఇచ్చి ట్యాప్ చేయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏ నంబర్ ట్యాప్ చేయాలో సంతోష్ రావు నుంచి ఆదేశాలు అందినట్లు సిట్ ఆధారాలు సేకరించింది.

# నలుగురు మంత్రులు కలిస్తే తప్పేంటి?

మొదటి పేజీ తరువాయి...

అది ప్రభుత్వ సమష్టి బాధ్యత. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నివాసంలో మేము భేటీ అయ్యి పాలనాపరమైన అంశాలను చర్చించాం అని స్పష్టం చేశారు. లోక్ భవన్ లో ఎట్ హోమ్ కార్యక్రమం ముగిసిన తర్వాత అందరి ముందే మేమంతా ఒకే కారులో వెళ్లాం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించాం. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సన్నద్ధత అనేది రాజకీయ పార్టీల ప్రాథమిక బాధ్యత. దీనికి కూడా లేనిపోని రంగులు పూయడం సమంజసం కాదు" అని అన్నారు. నిర్మాణాత్మకమైన విమర్శలను మేము ఎప్పుడూ స్వాగతిస్తాం. కానీ వ్యక్తిత్వ హననానికి, ఊహాజనిత కథనాలకు పాల్పడితే అది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరం. రాష్ట్రాభివృద్ధి కోసం భావితరాల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న మా ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయడం ఇకనైనా మానుకొని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి అని కోరారు.

**మంత్రుల భేటీ.. తప్పేముంది?**
**– టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సోమవారం రాత్రి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం దేశంలో లేని సమయంలో నలు గురు మంత్రులు సమావేశం కావడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. లోక్‌భవన్‌లో గవర్నర్ నిర్వహించిన 'ఎట్ హోం' కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రులు అక్కడ నుండి నేరుగా ప్రజాభవన్‌కు వెళ్లారు. సీఎం రేవంత్ అమెరికాలో లీడర్ షిప్ కోర్సు చేసేందుకు వెళ్లిన సమయంలో మంత్రులు భేటీ కావడంపై విపక్షాలు భిన్నంగా స్పందిస్తున్నాయి. ఈ భేటీలో మంత్రులు రాష్ట్ర రాజకీయ పరిణామాలు, త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. అదే రోజు మధ్యాహ్నంజగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మంత్రి ఉత్తమ్ నివాసానికి వెళ్లి కలిశారు. నిజామాబాద్ లోక్‌సభ కి మున్సిపల్ ఎన్నికల పార్టీ ఇన్‌ఛార్జిగా ఉత్తమ్ ఉన్నారు. జగిత్యాల కూడా అదే పరిధిలో ఉండటంతో జీవన్‌రెడ్డి భేటీలో చర్చించిన విషయాలను డిప్యూటీ సీఎం భట్టికి మంత్రి ఉత్తమ్ వివరించినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో మంత్రుల మధ్య అంతర్గత విభేదాల పరిష్కారంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో విజయం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశంపై మంత్రులు చర్చించారు. పంచాయతీ ఎన్నికల కంటే ఎక్కువ స్థాయిలో పార్టీ విజయం సాధించడానికి వ్యూహాలకు పదునుపెట్టారు. వీటితో పాటు ఇటీవల కాంగ్రెస్ మంత్రుల మధ్య వివాదాస్పదమైన సింగరేణి సంస్థకు చెందిన నైనీ బొగ్గు గని టెండర్ల రద్దుపై సాగుతున్న ప్రచారంపై సైతం చర్చించి ఉంటారు. టెండర్ల కేటాయింపు ప్రక్రియలో పూర్తి పారదర్శకత కోసమే, ఆరోపణలు రాగానే ప్రభుత్వం నైనీ టెండర్లను రద్దు చేసిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులకు వివరించారు. కేవలం ఈ టెండర్ కోసమే సైట్ విజిట్ సర్టిఫికెట్ తీసుకురాలేదని, గతం నుంచి ఉందన్నారు. తెలంగాణ మంత్రులు నలుగురు అత్యవసర భేటీపై నెలకొన్న రాజకీయ ఉత్కంఠపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో నలుగురు మంత్రులు సమావేశం కావడంలో ఆశ్చర్యం లేదన్నారు. సీఎం అందుబాటులో లేనప్పుడు పాలనాపరమైన అంశాలపై మంత్రులు చర్చించుకోవడంలో తప్పులేదన్నారు. ప్రభుత్వ యంత్రాంగం సజావుగా సాగడానికి మంత్రుల మధ్య సమన్వయం అవసరం. అందులో భాగంగానే భట్టితో ముగ్గురు మంత్రులు భేటీ అయ్యారని అభిప్రాయపడ్డారు. భట్టి నేతృత్వంలో మంత్రుల సమావేశం వెనుక ఎటువంటి రాజకీయ కుట్రలు లేవని, కేవలం రాష్ట్ర పరిస్థితులు, ప్రభుత్వ ప్రాధాన్యతలపై చర్చించేందుకే భేటీ అయ్యారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేబినెట్ మంత్రుల మధ్య సమన్వయం ఉండటం వల్ల పరిపాలనలో జాప్యం జరగదని, అపార్థాలు ఉండవన్నారు. ప్రజలకు సేవలు అందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని పార్టీ భావిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి విదేశాల నుంచి తిరిగి వచ్చిన తర్వాతే రాష్ట్ర పరిస్థితు లపై సమగ్ర సమీక్ష జరుగుతుందని, అనం తరం హైకమాండ్‌కు నివేదిక సమర్పిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.

# అరణ్య సంరక్షణతోనే గ్రామీణ ఆర్థికాభివృద్ధి

**- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి**
**- "తెలంగాణ వన్ జీవన్‌ధారా,ఖమ్మం" పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు**




ఖమ్మం, జనవరి 27( ప్రజా కలం న్యూస్)

తెలంగాణ రైజింగ్ – విజన్ 2047కు అనుగుణంగా, అరణ్యాలపై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించడం, అక్రమ ఆక్రమణలను నియంత్రించడం, అలాగే మానవ–వన్యప్రాణి సంఘర్షణలను నివారించడమే ప్రధాన లక్ష్యంగా ఖమ్మం జిల్లా అటవీ శాఖ ముందడుగు వేసిందని, అరణ్య సంరక్షణను గ్రామీణ ఆర్థికాభివృద్ధితో అనుసంధానిస్తూ, అరణ్యాలపై ఆధారపడే సముదాయాలకు స్థిరమైన గ్రీన్ జీవనోపాధులు కల్పించే దిశగా జిల్లా అరణ్య అధికారి, ఖమ్మం ప్రతిపాదించిన వినూత్న కార్యక్రమమే "తెలంగాణ వన్ జీవన్‌ధారా – ఖమ్మం" అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "తెలంగాణ వన్ జీవన్‌ధారా – ఖమ్మం (టీవీఎజ్ –ఖమ్మం)" పైలట్ ప్రాజెక్టును పార్లమెంట్ సభ్యులు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, "అడవులను రక్షించుకుంటూనే సముదాయ ఆధారిత గ్రీన్ జీవనోపాధులను అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక ప్రజలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని అన్నారు. "తెలంగాణ రైసింగ్ – విజన్ 2047" లక్ష్యాలకు అనుగుణంగా వన సంరక్షణ సమితులను ( వి ఎస్ ఎస్ ) స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్దే ఈ వినూత్న ప్రయత్నాన్ని ఎంపీ ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో అరణ్య సంరక్షణ ఫలితాలు మరియు సముదాయ ఆదాయం రెండింటినీ ఒకే పాలనా వ్యవస్థలో అనుసంధానిస్తూ స్థిరమైన జీవనోపాధులను అమలు చేయడమే ఇట్టి ప్రాజెక్టు లక్ష్యమని తెలిపారు. అరణ్యాలను నాశనం చేయకుండా, అరణ్యాల నుంచే ఆదాయం అనే సిద్ధాంతమే ఈ కార్యక్రమానికి పునాది అని జిల్లా అటవీ అధికారి తెలిపారు. వన సంరక్షణ సమితులను స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్ది, పర్యావరణ భద్రతతో పాటు గ్రామీణ సమగ్రాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అన్నారు. నైపుణ్యాభివృద్ధి, యూనిట్ల స్థాపన, మార్కెట్ అనుసంధానం, ప్రభుత్వ, కార్పోరేట్ సంస్థల భాగస్వామ్యాల ద్వారా వన సంరక్షణ సమితులను పనితీరు ఆధారిత సముదాయ సంస్థలుగా అభివృద్ధి చేస్తామన్నారు. నెలవారీ కెపిఐలు, పారదర్శక లెక్కలు, ఆడిట్ క్రమశిక్షణతో ప్రాజెక్టు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఉన్న యూనిట్ల బలోపేతం వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు, ఆటోలు, టెంట్ యూనిట్లు, లీఫ్ ప్లేట్ యూనిట్లు వంటి ఆస్తులను వ్యాపార ప్రణాళికలు, మార్కెట్ లింకేజీల ద్వారా స్థిర ఆదాయ వనరులుగా అభివృద్ధి చేయనున్నట్లు అటవీ అధికారి అన్నారు. కేంద్ర పథకాలు జిఐఎం, కాంపా, నేషనల్ బాంబు మిషన్, పీఎంఇజిపి/ఎంఎస్ఎంఇ, పీఎం కెఐవై, పీఎం సూర్య ఘర్ తదితర పథకాలు సద్వినియోగం చేసుకొనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ, సెర్ప్, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్ఎంఇ ల సహకారం తీసుకోనున్నట్లు అటవీ అధికారి అన్నారు.

భాగస్వామ్యాలు: జెఐసిఏ, సిఎస్ఆర్ సంస్థలు, ఎన్జీవోస్ ల భాగస్వామ్యం తీసుకుంటామన్నారు. "తెలంగాణ వన్ జీవన్ ధారా – ఖమ్మం" ద్వారా వన సంరక్షణ సమితులను స్వయం ఆధారిత గ్రీన్ ఎంటర్‌ప్రైజ్‌లుగా తీర్చిదిద్ది, అరణ్య సంరక్షణతో పాటు గ్రామీణ ఆర్థికాభివృద్ధి సాధించడం ఈ విధానం ప్రధాన లక్ష్యమని,

ఈ కార్యక్రమం 2047 నాటికి జిల్లా అంతటా విస్తరించి, ఖమ్మం జిల్లాను పర్యావరణ–ఆర్థిక వృద్ధిలో అగ్రగామిగా నిలబెడుతుందని జిల్లా అటవీ అధికారి తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఎఫ్డివో మంజుల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మదర్ ఆఫ్ డీల్స్

మొదటి పేజీ తరువాయి...

రెండు వైపులా ప్రయోజనం పొందడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇది ప్రారంభం మాత్రమే. మేం మా వ్యూహాత్మక సంబంధాన్ని మరింత బలోపేతం చేయాలని భావిస్తున్నాం"అని ఆమె అన్నారు. సోమవారం కర్తవ్య పథ్ లో జరిగిన భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇద్దరు ఇజ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారతదేశం, ఇజ ఈఋం చర్చల ముగింపును అధికారికంగా ప్రకటిస్తూ ప్రస్తుతం తాత్కాలిక ఒప్పంద పత్రంపై సంతకం చేశాయి. ఈ ఒప్పందంపై రెండువైపులా చట్టపరమైన పరిశీలన జరగనున్నందున, అధికారికంగా సంతకం చేయడానికి కనీసం 6 నెలలు పట్టవచ్చని అధికారులు తెలిపారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు మొదట 2007 లో ప్రారంభమయ్యాయి, అయితే ఆశయాలపై విభేదాల కారణంగా 2013 లో నిలిపివేయబడ్డాయి. జూన్ 2022 లో చర్చలు పునరుద్ధరించబడ్డాయి.

వాణిజ్యం, రక్షణ, వ్యూహాత్మక సహకారం

ఇజ భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2024?25 ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు జూఆ 136 బిలియన్లుగా ఉంది. ఇందులో భారత్ ఎగుమతులు జూఆ 76 బిలియన్లు కాగా, దిగుమతులు జూఆ 60 బిలియన్లుగా ఉన్నాయి. వాణిజ్యంతో పాటు, ఈ సమ్మిట్ రక్షణ, భద్రతా సహకారం, వాతావరణ చర్య, టెక్నాలజీ అంశాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. ఈఋం తో పాటు, రెండు పక్షాలు రక్షణ ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం, విస్తృత వ్యూహాత్మక ఎజెండాను ఆవిష్కరించనున్నాయి.

రక్షణ, భద్రతా ఒప్పందాలు

భారతదేశం, ఇజ 2004 నుండి వ్యూహాత్మక భాగస్వాములుగా ఉన్నాయి. ప్రతిపాదిత భద్రత, రక్షణ భాగస్వామ్యం రక్షణ, భద్రతలో సహకారాన్ని మరింత పెంచుతుందని, ఇజ ూంఈఇ (యూరప్ కోసం భద్రతా చర్య) కార్యక్రమం కింద భారత కంపెనీలకు అవకాశాలను తెరుస్తుందని అధికారులు తెలిపారు. సభ్య దేశాలలో రక్షణ సన్నద్ధతను పెంచడానికి చేపట్టిన యూరో 150 బిలియన్ల ఆర్థిక సాధనం. సమాచార ఒప్పందం భద్రత కోసం చర్చలను ప్రారంభించాలని కూడా 2 పక్షాలు భావిస్తున్నాయి. ఇది పారిశ్రామిక రక్షణ సహకారాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. భారత కార్మికుల యూరప్‌కు వలసలను సులభతరం చేసే ఒక ఒప్పందంపై సంతకం చేసే అవకాశం ఉంది. ఇది ఇజ సభ్య దేశాల ద్వారా మెరుగైన కార్యక్రమాలకు ఒక ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది. ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ ఇప్పటికే భారతదేశంతో వలసలు, ఇతర అంశాలపై భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి.



**గళం మీది కలం మాది**

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆




# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

బుధవారం, జనవరి 28, 2026




## మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు**

పెద్దపల్లి,జనవరి 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ,హైదరాబాద్ వారు తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ మైనారిటీ అభ్యర్థులకు అకౌంట్ అసిస్టెంట్ యుసింగ్ టాలి,ఫైర్ అండ్ సేఫ్టీ,ఫ్రంట్ ఆఫీస్ ఎక్సిక్యుటివ్,డిజిటల్ మార్కెటింగ్ కోర్సులలో 3 నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించుట కొరకు పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీస్ ముస్లిం,సిక్కు,జైన్స్,బుద్ధిష్ట్,పార్సిస్ అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానించడమైనది.అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండి వయసు 18 నుండి 35 సంవత్సరాల లోపు వుండాలి.ఆసక్తి కలిగిన నిరుద్యోగ మైనారిటీస్ అభ్యర్థులు తమ ధరఖాస్తులను ఫిబ్రవరి 3-2026 లోపు పెద్దపల్లి కలెక్టరేట్ లోని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయము,మొదటి అంతస్తు, రూమ్ నెం.232 నందు సమర్పించాలని,ఇతర వివరముల కొరకు ఫోన్ నంబర్ నందు 08728-222266 పని దినాలలో ఉదయం 10:30 గంటల నుండి 5:00 గంటల వరకు సంప్రదించవచ్చని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు ఆ ప్రకటనలో తెలిపారు.

## నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

**..కమిషనర్ మోహన్..**

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, జనవరి 27 (ప్రజాకలం) :తెలంగాణ రాష్ట్ర 2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్




ఎన్నికలు నిర్వహించుటకు షెడ్యూల్ ప్రకటించారని, షెడ్యూల్ ప్రకారం నేటి నుండి 28 తేదీ నుండి 30 వరకు నామినేషన్లు స్వీకరించబడుతుందని మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ మున్సిపల్ కార్యాలయం ప్రక్కన గల మెప్మా భవనంలో గ్రౌండ్ ఫ్లోర్ నందు 1 నుండి 9 వార్డులకు, మొదటి అంతస్తులో 10వ వార్డు నుండి 26వ వార్డు లకు సంబంధించిన నామినేషన్లు స్వీకరించబడుతాయని. మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు విషయాన్ని గమనించాలని కమిషనర్ తెలిపారు.

# గులాబీకి షాక్..

## కాంగ్రెస్‌లోకి చేరికల వెల్లువ




పెద్దపల్లి,జనవరి 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) నియోజకవర్గ అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ పాలనకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి భారీగా చేరికలు కొనసాగుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని,అటు పార్టీ బలోపేతానికి,ఇటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చారు. పట్టణంలోని 1వ వార్డు బందంపల్లికి చెందిన మాజీ కౌన్సిలర్ వీరబోయిన శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ మాదసి రవీందర్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. వీరితో పాటు ప్రసాద్,కదారి తిరుపతి, దామోదరీ శ్రీనివాస్,కొలకాని రవి,నక్క శంకర్,చిట్టవేన మహేష్ తదితరులకు ఎమ్మెల్యే విజయరమణ రావు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు.

**విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం**

రాజకీయ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే విద్యుత్ ప్రజాబాటలో భాగంగా 21వ వార్డు శాంతినగర్‌లో పర్యటించారు.కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు గతంలో ఉన్న 137/100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో,అదనపు సామర్థ్యంతో ఏర్పాటు చేసిన160 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, ఏడీఈ, ఏఈలతో పాటు స్థానిక మాజీ కౌన్సిలర్లు,శాంతినగర్ కాలనీ వాసులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి మున్సిపల్ నామినేషన్ల స్వీకరణ

**- సహాయ జిల్లా ఎన్నికల అధికారి ఆకుల వెంకటేష్**

పెద్దపల్లి,జనవరి 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026 ప్రక్రియలో భాగంగా పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో జనవరి 28 నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది.ఈ నెల 30వ వరకు ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు రిటర్నింగ్ అధికారుల ద్వారా నామినేషన్లు స్వీకరించనున్నట్లు సహాయ జిల్లా ఎన్నికల అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు.నామినేషన్ల పర్వం ప్రారంభం కానున్న నేపథ్యంలో శాంతిభద్రతల దృష్ట్యా పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై లక్ష్మణ్ రావు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ




అభ్యర్థులు సాగర్ రోడ్ మీదుగా కార్యాలయానికి చేరుకోవాలని, కార్యాలయానికి 100 మీటర్ల పరిధి వరకు వాహనాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.నామినేషన్ వేసే వ్యక్తితో పాటు కేవలం ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతిస్తామన్నారు.కార్యాలయ గ్రౌండ్ ఫ్లోర్?లో వార్డుల వారీగా నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని,రూమ్ నంబర్ 1లో 1-12 వార్డులు,రూమ్ నంబర్ 2లో 13-24 వార్డులు,రూమ్ నంబర్ 3లో 25-36 వార్డుల అభ్యర్థులు తమ నామినేషన్లు సమర్పించాలని ఆయన సూచించారు.

## పాలితం సర్పంచ్‌పై అనుచిత వ్యాఖ్యలు

**- అట్రాసిటీ కేసు పెడతామని బెదిరింపులపై గ్రామస్తుల ఆగ్రహం**




పెద్దపల్లి,జనవరి 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి మండలం పాలితం గ్రామ సర్పంచ్ వేలిచాల రాజయ్య గౌడ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా,ప్రశ్నించిన గ్రామస్తులపై తిరిగి అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది.ఈ ఘటనపై మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రతినిధులు మరియు పాలితం గ్రామస్తులు విలేకరుల సమావేశం నిర్వహించి అసలు నిజాలను వెల్లడించారు.గ్రామ సర్పంచ్ రాజయ్య గౌడ్ దొంగలకు సపోర్ట్ చేస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యకర్త బసల్లి నరేష్ చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదం మొదలైందన్నారు.ఈ క్రమంలో నరేష్ భార్య అరుణ,గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్‌ను ఉద్దేశించి నడిరోడ్డుపై బూతులు తిడుతూ,అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని గ్రామస్తులు తీవ్రంగా తప్పుబట్టారు. సర్పంచ్‌ను అలా దూషించడం పద్ధతి కాదని ప్రశ్నించడానికి గ్రామస్తులు ఆమె ఇంటికి వెళ్లగా,అరుణ మరియు నరేష్ కుటుంబం దీనిని కుల దూషణగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని గ్రామస్తులు తెలిపారు.తమపై గొడవకు వచ్చారని ఆరోపిస్తూ,సర్పంచ్ తోపాటు గ్రామస్తులందరిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరింపులకు దిగుతున్నారని వారు ఆరోపించారు.ఈ విషయంపై ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రచార కార్యదర్శి బసెల్లి నారాయణ మాట్లాడుతూ రాజకీయ కక్షలతో గ్రామంలో కులాల మధ్య చిచ్చు పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. కేవలం ప్రశ్నించినందుకు అట్రాసిటీ కేసుల పేరుతో భయపెట్టడం చట్టాన్ని దుర్వినియోగం చేయ డమేనని మండిపడ్డారు.సర్పంచ్‌ను దూషించిన వారు క్షమాపణ చెప్పాల్సింది పోయి,కుల రంగు పులమడం రాజ్యాంగబద్ధమైన చట్టాలను కించపరచడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి గ్రామస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పాలితం గ్రామ ప్రజలు జంజర్ల మల్లిక,రెడ్డిమల్ల లక్ష్మి,సటు సౌందర్య,జంజర్ల లక్ష్మి,కొప్పుల సంపత్,కొప్పుల ఆదర్శ్, మామిడిపల్లి రవి,ఈదునూరి శ్రీనివాస్,జంజర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష



పెద్దపల్లి,జనవరి 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు బూరుగు సదయ్య గౌడ్ నాలుగు రోజుల క్రితం తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి మరణించిన విషయం తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ దాసరి ఉష మంగళవారం అప్పన్నపేట గ్రామానికి వెళ్లి సదయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు.మృతుడి భార్య కవిత, కుమారులు సందీప్,శ్రీనాథ్‌లను ఆమె ఓదార్చి,వారికి ధైర్యం చెప్పారు.ఒక పేద గీత కార్మిక కుటుంబానికి జరిగిన ఈ నష్టం పూడ్చలేనిదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.కుల వృత్తినే నమ్ముకుని జీవించే గౌడ సోదరులకు ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో రక్షణ మరియు బీమా సౌకర్యాలు అందాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.బాధితుడి కుటుంబానికి బీసీ జేఏసీ అన్ని విధాలా అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బొబ్బిలి లింగయ్య గౌడ్,మిట్టపల్లి శ్రీహరి,లక్మన్, రాజేశం,రాములు,ఎల్లేష్,కొండి సతీష్,మెరుగు సాగర్, కన్నం శ్రావణ్,తదితరులు పాల్గోన్నారు.

## బహుజన రాజ్యంతోనే అణగారిన వర్గాలకు న్యాయం

**జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య - బహుజనుల గోస కరపత్రం ఆవిష్కరణ**




పెద్దపల్లి,జనవరి 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) స్వతంత్ర భారతంలో 78 ఏళ్లు గడుస్తున్నా బహుజనుల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని,వారి సమస్యలను ఎలుగెత్తి చాటేందుకే బీఎస్పీ పోరాడుతుందని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య పేర్కొన్నారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు 78 ఏళ్ల బహుజనుల గోస కరపత్రాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీ మరియు కార్పొరేషన్ ఎన్నికల కోసం బహుజన్ సమాజ్ పార్టీ సమరోత్సాహంతో సిద్ధంగా ఉందని ప్రకటించారు.జిల్లాలోని అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులను బరిలోకి దించుతున్నామని, ప్రజలు ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్,ఇంచార్జ్ పేగ నరేష్,జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్,జిల్లా ఈ.సి.సభ్యులు బొంకురి రమేష్,జిల్లా మహిళా కన్వీనర్ కాంపెల్లి అనిత,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య,రామగుండం అధ్యక్షులు జనగామ లింగయ్య,ఇంచార్జ్ జింక ఉదయ్,ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్,పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జై కేతనం

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జ్ జువ్వాడి నర్సింగరావు**

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జనవరి 27 (ప్రజా కలం) వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మెట్ పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జై కేతనం ఎగరవేస్తుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెట్ పల్లి మండలం, పట్టణంకు చెందిన పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జ్ జువ్వాడి నర్సింగారావు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి మండలంకు 14.లక్షలపై చిలుకు రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అలాగే మెట్ పల్లి పట్టణం చెందిన 70. మంది కి 14 లక్షల పై చిలుకు రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మొత్తం 29 లక్షల ఇరవై ఆరువేల ఎనిమిది వందల రూపాయలు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందన్నారు. దాదాపు రెండు సంవత్సరాలు నుండి ఐదు కోట్లపైగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక నిధులు మంజూరు అయ్యాయని అలాగే గొర్రె పెల్లి లో విద్యుత్ స్తంభం ఎక్కి విద్యుత్తు షాక్ గురై కింద పడి మరణించిన ఆయన కుటుంబ సభ్యులకు ఐదు లక్షల బీమా చెక్కును ఇవ్వడం జరిగిందని తెలిపారు. పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ వచ్చాక అత్యధిక అభివృద్ధి పనులు జరిగాయని ఇది ప్రజలు గెలిపించుకున్న ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మైలారం లింబాద్రి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, ద్యావన పెల్లి రాజారాం, జెట్టి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



ప్రజాకలం
బుధవారం, జనవరి 28, 2026

# రాష్ట్రాలతో గవర్నర్ల పంచాయితీ

దక్షిణాది రాష్ట్రాల్లో ప్రస్తుతం గవర్నర్ల తీరుపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కేంద్ర–రాష్ట్ర సంబంధాల మధ్య వారధిగా ఉండాల్సిన గవర్నర్లు, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలతో ఢీ అంటే ఢీ అనే స్థాయికి వెళ్లడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆందోళన కలిగిస్తోంది. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రానికి అధిపతి గవర్నర్. కానీ, అధికారం మాత్రం ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వానిదే. అయితే ఇటీవల కాలంలో ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటకలలో గవర్నర్లు అనుసరిస్తున్న తీరు రాజ్యాంగ సంప్రదాయాలను తుంగలో తొక్కేలా ఉందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పుకు గౌరవం ఇవ్వాల్సిన స్థానంలో ఉన్న వ్యక్తులు, రాజకీయ ఏజెంట్లుగా మారుతున్నారా? అనే సందేహాలు కలగక మానవు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 176(1) ప్రకారం, ప్రతి ఏటా మొదటి అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగించడం ఒక తప్పనిసరి ప్రక్రియ. ఈ ప్రసంగం గవర్నర్ వ్యక్తిగత అభిప్రాయం కాదు అది ప్రభుత్వం రూపొందించిన విధాన పత్రం. కానీ, ప్రస్తుత గవర్నర్లు ఈ సంప్రదాయానికి తూట్లు పొడుస్తున్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి జాతీయ గీతం అంశాన్ని తెరపైకి తెచ్చి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయడం చర్చనీయాంశమైంది. రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించే 'తమిళ్ తాయి వాల్తు' విషయంలో ఆయన వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రభుత్వ హక్కులను ప్రశ్నించడమే అవుతుంది. తమిళనాడు అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించి ప్రసంగించాల్సిన గవర్నర్ మధ్యలోనే వెళ్లిపోయారు. సభలో జాతీయ గీతం పాడాలని కోరినా సభాపతి వినిపించుకోలేదని లోక్‌భవన్ వెల్లడించింది. దేశంలోని అన్ని శాసన సభలలో గవర్నర్ ప్రసంగానికి ముందు జాతీయ గీతాలాపన చేయడం సంప్రదాయంగా కొనసాగుతోందని, స్టాలిన్ సర్కారు మాత్రం ఈ సంప్రదాయాన్ని బ్రేక్ చేస్తోందని పేర్కొంది. దీనికి నిరసనగా గవర్నర్ ఆర్.ఎన్.రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసినట్లు సమాచారం.కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ప్రస్తుత గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఇప్పుడు ప్రసంగంలోని కొన్ని భాగాలను కావాలనే వదిలేయడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే అంశాలు ఉండకూడదనే నెపంతో ప్రభుత్వం పంపిన స్క్రిప్ట్‌ను ఎడిట్ చేయడం రాజ్యాంగ విరుద్ధం. తాజాగా కర్ణాటక గవర్నర్ తావర్ చంద్ గెహ్లాట్ కూడా ఇదే బాట పట్టారు. కేంద్రంపై విమర్శలు ఉన్న భాగాలను దాటవేస్తూ ఆయన ప్రసంగించడం, రాష్ట్ర ప్రభుత్వంపై తన ఆధిపత్యాన్ని ప్రదర్శించడమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.రాజ్యాంగ పరిషత్ చర్చల్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గవర్నర్ల పాత్రను చాలా స్పష్టంగా వివరించారు. గవర్నర్‌కు సొంతంగా నిర్ణయాలు తీసుకునే అధికారం చాలా పరిమితమని, రాష్ట్ర మంత్రిమండలి సూచనల మేరకే ఆయన నడుచుకోవాలని స్పష్టం చేశారు. సాధారణంగా రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిన ప్రసంగ పాఠాన్ని గవర్నర్ చదవడం ఆనవాయితీ. అయితే, గురువారం సభకు వచ్చిన గవర్నర్ గహ్లోత్ ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రతిని పక్కన పెట్టారు. "ఈ రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తోంది.. సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని కేవలం రెండు లైన్లు మాత్రమే చదివి సభ నుండి వెళ్లిపోయారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే అంశాలు ప్రసంగంలో ఉండటం పట్ల ఆయన ముందుగానే అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.గవర్నర్ తీరుపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్రంగా స్పందించారు. క్యాబినెట్ నిర్ణయాలను గౌరవించకుండా గవర్నర్ రాజ్యాంగ వ్యతిరేక చర్యకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తయారు చేసిన ప్రసంగాన్ని కాదని, ఆయన సొంతంగా సిద్ధం చేసుకున్న వ్యాఖ్యలు చేయడం చెల్లదని పేర్కొన్నారు. దీనిపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నామని, అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని సీఎం స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగాలను యథావిధిగా చదివిన గవర్నర్, ఈసారి వ్యూహాత్మక మార్పు చేయడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. కేంద్ర–రాష్ట్ర సంబంధాల విషయంలో గవర్నర్ కార్యాలయం రాజకీయ వేదికగా మారుతోందని వారు విమర్శిస్తున్నారు. ఈ పరిణామంతో కర్ణాటకలో పాలక పక్షం, గవర్నర్ మధ్య ఉన్న సంబంధాలు మరింత క్షీణించే అవకాశం కనిపిస్తోంది.బ్రిటిష్ పార్లమెంటరీ విధానంలోని "ది కింగ్ కెన్ డు నో రాంగ్" అనే సూత్రం ఇక్కడ వర్తిస్తుంది. అంటే ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగంలో తప్పులున్నా, ఒప్పిదాలున్నా దానికి బాధ్యత ప్రభుత్వానిదే తప్ప గవర్నర్‌ది కాదు. కాబట్టి, దానిని యథాతథంగా చదవడం గవర్నర్ బాధ్యత. గవర్నర్లు తమకు నచ్చిన పేరాలను చదివి, నచ్చనివి వదిలేయడం వల్ల సభలో జరిగే ధన్యవాద తీర్మానంపై చర్చ అసంపూర్ణంగా మారుతుంది. ప్రభుత్వం ఏయే అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని భావిస్తుందో, వాటిని గవర్నర్ అడ్డుకోవడం అంటే పరోక్షంగా ప్రజాతీర్పును అడ్డుకోవడమే.గవర్నర్ వ్యవస్థ అనేది కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం కోసం ఉండాలి కానీ, రాష్ట్ర ప్రభుత్వాల పనులకు ఆటంకం కలిగించే స్పీడ్ బ్రేకర్ లా మారకూడదు. గవర్నర్లు ఒక రాజకీయ పార్టీ ప్రతినిధులుగా కాకుండా, రాజ్యాంగ రక్షకులుగా వ్యవహరించాలి. సుప్రీంకోర్టు సైతం గతంలో పలు సందర్భాల్లో గవర్నర్ల పరిధిని గుర్తు చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలతో ఘర్షణ పడటం వల్ల అభివృద్ధి కుంటుపడటమే కాకుండా, సమాఖ్య స్ఫూర్తి దెబ్బతింటుంది. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నవారు వ్యక్తిగత, రాజకీయ ఎజెండాలను పక్కన పెట్టి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఎస్సారెస్పీ కెనాల్ లో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం..

ఇబ్రహీంపట్నం జనవరి 27 (ప్రజా కలం ప్రతినిధి)

ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన జింక గంగాధర్ అనే వ్యక్తి ఈనెల 26న రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కాలువలో పడి గల్లంత కాగా మృతుడి సోదరుడైన జింక శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అతని కోసం ఎస్సారెస్పీ కెనాల్ వెంబడి గాలిస్తుండగా మంగళవారం మధ్యాహ్న సమయంలో ఇబ్రహీంపట్నం గ్రామ శివారులోని మృతుడి శివం ఎస్సారెస్పీ కెనాల్ నీటిలో లభ్యం అయింది అని పోలీసులు తెలిపారు. కాగా మృతదేహాన్ని సోదరుడు జింక శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు

## రంజాన్ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



జగిత్యాల,(మెట్ పల్లి) ప్రతినిధి జనవరి 27 (ప్రజాకలం) :

రంజాన్ మాసం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందస్తు పండగ ఏర్పాట్లలో భాగంగా వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, పీస్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలతో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత మంగళవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పీస్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు మాట్లాడిన అంశాలు నోట్ చేసుకున్నామని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని మసీద్ ల వద్ద పారిశుధ్య కార్యక్రమ నిర్వహణ, బ్లీచింగ్ చల్లడం, డస్ట్ బిన్ ల ఏర్పాటు వంటి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పంచాయితీ అధికారులను ఆదేశించారు. విద్యుత్ నిరంతరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ అందరూ కలిసి రంజాన్ పండగను ఘనంగా జరుపుకోవాలని ఇందుకు మత పెద్దలు సహకరించాలని అధికారులందరు సమన్వయంతో అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, పీస్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ ను సన్మానించిన జగ్గసాగర్ సర్పంచ్ పుల్ల సాయ గౌడ్ జగన్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, జనవరి 27 (ప్రజాకలం) :గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ తహసిల్దారుగా కలెక్టర్ సత్య ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న తహసిల్దార్ నీతు ను జగ్గసాగర్ సర్పంచ్ పుల్ల సాయ గౌడ్ జగన్ సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించి ఇలాంటి ఎన్నో సేవా పతకాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుల్ల సాయగౌడ్ జగన్, కొముల రాజు, పాల్ రెడ్డి, దేవనపల్లి సాగర్, చేపూరి రఘు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

### - జిల్లా ఎస్పి అశోక్ కుమార్



జగిత్యాల,(మెట్ పల్లి) ప్రతినిధి జనవరి 27 (ప్రజాకలం) : మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం తెలిపారు. ఎన్నికలు నిర్వహించే జగిత్యాల, రాయికల్, ధర్మపురి, కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీలకు రేపటి నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరుగుతుందని, నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందని అన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిది నిబంధన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. నామినేషన్ల దాఖలు సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థులు అనుమతి పొందిన వాహనాలను మాత్రమే వినియోగించాలని, ఊరేగింపు కార్యక్రమాలు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలన్నారు. కుల, మత, ప్రాంత, వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడరాదన్నారు. వాహనాలకు లౌడ్ స్పీకర్లు వినియోగించాలంటే సంబంధిత అధికారుల నుండి అనుమతి తప్పనిసరిగా పొందాలి. వాహనాలపై రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్ ఒరిజినల్ కాపీతో పాటు వాహనం నంబర్, అభ్యర్థి పేరు ప్రదర్శించాలి. నామినేషన్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదు. నామినేషన్ సమర్పించడానికి ఊరేగింపుతో వచ్చే అభ్యర్థి తన అనుచరులు, మద్దతుదారులు మొదలైన వారు రిటర్నింగ్ అధికారి కార్యాలయనికి 100 మీటర్ల పరిధి వరకు మాత్రమే అనుమతించబడును. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ప్రవేశం ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థి మరియు మరో ఇద్దరికి మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పదవ తరగతి స్నేహితులు



గొల్లపల్లి జనవరి 27 ప్రజా కలం ప్రతినిధి గొల్లపల్లి మండల కేంద్రానికి చెందినజనుప శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా అతని 2005–2006 పదవ తరగతి మిత్రులు డబ్బులు పోగేసి మంగళవారం అతని కుటుంబ సభ్యులకు 2,02,000/– రెండు లక్షల రెండు వేయిల రూపాయల నగదు ఆర్థిక సాయాన్ని అందించి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్పుల రాము, నేరెళ్ల మహేష్, చెవులమద్ది తిరుపతి,నేరెళ్ళ మునేందర్ ,గుండా గంగాధర్, సంతోష్, మజీద్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీ వీల్స్ తో రోడ్డెక్కుతున్న ట్రాక్టర్లు

### పట్టించుకోని అధికారులు - కోట్లాది రూపాయలు వృథా



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, జనవరి 27 (ప్రజాకలం) :ప్రభుత్వం రూ. కోట్లు వెచ్చించి మారుమూల ప్రాంతాలకు సైతం రహదారులు నిర్మిస్తుంటే కొందరు ట్రాక్టర్ కేజీ వీల్స్ తో ఇష్టానుసారంగా రోడ్లపైకి వస్తున్నారు. అయినా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకుండా చోద్యం చూస్తున్నారు. ఫలితంగా కోట్లాది రూపాయల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరవుతోంది. తారు రోడ్లపై కేజీవీల్స్ ఉన్న ట్రాక్టర్లు తిరగరాదనే నిబంధన ఉన్నప్పటికీ ఇది ఎక్కడా అమలు కావడంలేదు. ఇలాంటి దృశ్యం మంగళవారం ప్రజా కలం కు చిక్కింది. పట్టణ శివారులోని ఆరాపేట శివాలయం ముందు జాతీయ రహదారిపై ఓ ట్రాక్టర్ డ్రైవర్ నిబంధనలకు విరుద్ధంగా తన ట్రాక్టర్ కు కేజీ వీల్స్ బిగించి వెళుతుండగా తారు రోడ్డు డ్యామేజ్ గా మారుతుంది. కేజీ వీల్స్ తో రోడ్ల పై ట్రాక్టర్ లు తిరిగితే కేసు నమోదు చేస్తామని చెబుతున్న అధికారులు. కేజీ వీల్స్ తో ఇష్టానుసారంగా తిరుగుతున్న ట్రాక్టర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కూసుమంచి మండల వాసి అల్లం రవికుమార్ కి నంది అవార్డు





పాలేరు జనవరి 27(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల పరిధిలోని కిష్టాపురం గ్రామ వాసి అల్లం రవికుమార్ నంది అవార్డును అందుకున్నారు. రుద్రా బెస్ట్ హెల్పింగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉత్తమ డివోషనల్ సింగర్ అవార్డు అల్లం రవికుమార్ కి ఇచ్చారు. హనుమాన్ చాలీసా, అయ్యప్ప, అమ్మవారి భజనలు, మణిద్వీప వర్ణనలాంటి హిందూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తూ తన గానంతో మండల ప్రజల అభినందనలు మన్ననలు పొందుతూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని అల్లం రవికుమార్ సంపాదించాడు. ఈ సేవలకు గుర్తింపుగానే హైదరాబాద్ అమీర్ పేట సత్యసాయి మేఘన ఆడిటోరియం నందు ప్రముఖ టీవీ, సినిమా యాక్టర్ సలీం, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, చేతుల మీదుగా నంది అవార్డు అందించారు. ఈ సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు , నాయకులు, కళాకారులు, గ్రామస్తులు, హర్షం వ్యక్తం చేశారు.

## రెండేళ్లలో ఎంతో అభివృద్ధి

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జనవరి 27 (ప్రజా కలం) రెండేళ్లలో ఎంతో అభివృద్ధి జరిగిందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు తెలిపారు. మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జ్ జువ్వాడి నర్సింగరావు విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక అత్యధిక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. మహిళలకు ఫ్రీ బస్, 200 యూనిట్ల కరెంటు ఉచితం, ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు, 500 రూపాయలు సిలిండర్ సబ్సిడీ వంటి కార్యక్రమాలు ఎన్నో చేశాయని పేర్కొన్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలోమంచి అభివృద్ధి జరిగినా మున్సిపాలిటీలలో కోరుట్ల నియోజకవర్గం కోరుట్ల మున్సిపాలిటీలలో 18 కోట్ల 70 లక్షల రూపాయలు మెట్ పల్లి మున్సిపాలిటీకి18 కోట్ల డెబ్బై లక్షల మంజూరు పనులు మంత్రిగారు ప్రారంభించారని అభివృద్ధి పనులు జరగాయని వెల్లడించారు. రెండు చైర్మన్ పీఠాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అందరి సహకారంతో పట్టణంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్ష మేరకుమున్సిపాలిటీలు కైవసం చేసుకుంటున్నామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మైలారం లింబాద్రి, ధ్యావల పెల్లి రాజారాం,మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

MINISTRY OF MINORITY AFFAIRS

సువర్ణ అవకాశము

APPC

ప్రధానమంత్రి విరాసత్ కా సంవర్ధన్ (PM VIKAS)

భారత ప్రభుత్వ నేతృత్వంలో మైనారిటీ వర్గాలకు చెందిన మంత్రిత్వ శాఖ మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు సంక్షేమానికి ఒక బృహత్తర పథకం ప్రవేశపెట్టినది. అది ప్రధానమంత్రి విరాసత్ కా సంవర్ధన్ (PM VIKAS). ఈ నైపుణ్య శిక్షణ బాధ్యతను నిర్వహించడానికి Andhra Pradesh Productivity Council (APPC) ని ఎంపిక చేసుకున్నది. ఆసక్తిగల మైనారిటీ యువతీ యువకులు ఉచితముగా శిక్షణ పొంది మరియు ఉద్యోగం పొందుటకు అవకాశం కల్పిస్తున్నాము.

స్టైఫండ్ ఇవ్వబడును
ఉచిత శిక్షణ మరియు ఉపాధి

కోర్సు : MULTI SKILL TECHNICIAN – CONSUMER DURABLES
అర్హత : 8th class / 10th Class Pass
వయస్సు: 18 నుండి 45 సం||లు

ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

వివరములకు మరియు రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన చిరునామా

Andhra Pradesh Productivity Council (APPC)
#16-2-737, Block-2, Andhra Colony, Malakpet, Behind Super Bazar, Hyderabad-500036, Telangana

For Registration Contact:
Mr. Rakesh Cell: 9177040587

# బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ రేసులో ఏదునూరి శ్రీను

## - నేడో రేపో నామినేషన్ దాఖలు చేసే అవకాశం



వైరా, జనవరి 27 (ప్రజా కలం): వైరా మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా ఆ పార్టీ మండల నాయకులు ఏదునూరి శ్రీనువాసరావు బరిలో ఉండనున్నారు. పార్టీ కోసం నిరంతరం పనిచేసిన ఆయన ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. ఈ మేరకు పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో వార్డులో ప్రజలందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా తన వంతు సహాయ సహకారాలను అందించినట్లు వెల్లడించారు. కౌన్సిలర్ గా వార్డు ప్రజలకు సేవలు అందించేందుకు ఎన్నికల బరిలో ఉంటున్నానని, వార్డులోని ప్రజలు ఆలోచించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

# పేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

## - అన్వర్ పాషాకు రూ.2.20 లక్షల చెక్కు అందజేత

## - మంత్రి పొంగులేటి చొరవతో ఆర్థిక వెసులుబాటు




పాలేరు జనవరి 27( ప్రజా కలం న్యూస్)

పాలేరు ఏదులాపురం మున్సిపాలిటీ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) భరోసానిచ్చింది. ఏదులాపురం మున్సిపాలిటీ రెండో వార్డుకు చెందిన షేక్ అన్వర్ పాషా కుమారుడు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం భారీగా ధనం వెచ్చించారు. ఈ విషయాన్ని స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మహేష్.. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేయించారు. మంత్రి సిఫారసుతో ప్రభుత్వం నుంచి రూ. 2,20,000 మంజూరయ్యాయి. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుడు అన్వర్ పాషా ఈ చెక్కును అందుకున్నారు. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకున్న మంత్రికి, సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సొంత గూటికి మాజి ఎమ్మెల్యే ఆరూరి

## - బిజెపి ని వీడి బిఆర్ఎస్ లో చేరనున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

( వరంగల్/ పర్వతగిరి) జనవరి 27, ప్రజాకలం ప్రతినిధి.

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ తిరిగి తన సొంత గూటికి భారత రాష్ట్ర సమితిలోకి చేరుతున్నారని వార్త ఉమ్మడి వరంగల్



జిల్లా వ్యాప్తంగా శుభాపరిణంగా మారింది. గత రెండు సంవత్సరాలుగా క్రియాశీల రాజకీయాలకు కొంత దూరంగా ఉన్నప్పటికీ ఆయన పైన ఉన్న అభిమానం ఇసుమంతైనా తగ్గలేదు నియోజకవర్గ నాయకుల్లో హనుమకొండలోని ఆరూరి ఇంటి వద్ద నేటి జనసమూహం నిరూపిస్తుంది. బుధవారం నాడు తెలంగాణ భవన్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ సమక్షంలో ఆయన గులాబీ తీర్థం పుచుకున్నట్టుగా వెలువడిన ప్రకటనతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరిసింది. మంగళవారం పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు, ఆరూరి అనుచరులు, ఆరూరి రమేష్ ని కలిసి పార్టీ కి ఆహ్వానించడం జరిగింది. వీరితో పాటు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, పర్వతగిరి మండల అధ్యక్షులు చీమల బిక్షపతి, యాదవ్ నియోజకవర్గ ఎస్సీ మోర్చా కన్వీనర్ బొట్ల మధు, మాజీ జెడ్పిటిసి మాదాసి శైలజ సుధాకర్, మాజీ ఎంపీపీ రంగు రజిత కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసి లు పట్టాపురం తిరుమల, బూత్ కన్వీనర్లు మండల నాయకులు చేరనున్నారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్, మండలాధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మాజీ ఏనుమాముల డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు, మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, సోమవారం గ్రామ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, గోరు గుట్ట తండా మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్న, గూడ నరేందర్, సోమవారం గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ రాపాక మధు, రాపాక రాజశేఖర్, పర్వతగిరి మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మునిసిపల్ ఎన్నికల నిర్వహణ

## మునిసిపల్ ఎన్నికల నిర్వహణపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

ఖమ్మం, జనవరి 27
( ప్రజా కలం న్యూస్)

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పారదర్శక నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పిఓ లు, ఎపిఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా






వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికలలో వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో 5 మునిసిపాలిటీలు ఏదులాపురం, కల్లూరు, మధిర, వైరా, సత్తుపల్లి పరిధిలో 117 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్, నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, పిఓ లు, ఓపిఓల నియామకం, శిక్షణ, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, డిపిఓ రాంబాబు, ఆర్టిఓ జగదీష్, డిసిఓ గంగాధర్, మునిసిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

## - నవ భారత యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో నేతాజీ జయంతి

## - విద్యార్థినులకు స్ఫూర్తినిచ్చిన వింగ్ కెప్టెన్ ఆశా జ్యోతిర్మయి




ఖమ్మం, జనవరి 27( ప్రజా కలం న్యూస్ ) భారత స్వాతంత్ర్య సంగ్రామ సింహం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు, వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలో మంగళవారం నవ భారత యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో అద్భుతమైన కార్యక్రమం జరిగింది. గాంధీ చౌక్ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వేదికగా జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వింగ్ కెప్టెన్ ఆశా జ్యోతిర్మయి విద్యార్థినులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. దేశ రక్షణలో మహిళల పాత్ర, వైమానిక దళంలో విద్యార్థినులకు ఉన్న సువర్ణావకాశాలను ఆమె పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. ప్రతి విద్యార్థిని తమ తల్లిని ఆదర్శంగా తీసుకుని, ఉన్నత లక్ష్యాలతో జీవితంలో ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన రిటైర్డ్ నేవీ లెఫ్టినెంట్ కమాండర్ అభిజిత్ మాట్లాడుతూ.. త్రివిధ దళాల్లో చేరేందుకు విద్యార్థినులకు ఉన్న విస్తృత అవకాశాలను వివరించారు. దేశ సేవలో భాగస్వాములు కావడం ద్వారా కలిగే గౌరవం, గుర్తింపు గురించి తెలియజేసి విద్యార్థులను ఉత్తేజపరిచారు. మరోవైపు, ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు ఒత్తిడిని ఎలా జయించాలనే అంశంపై ఖమ్మం ప్రముఖ వైద్యులు డాక్టర్ కుసుమరాజు రవికుమార్, కూరపాటి ప్రదీప్ అమూల్యమైన సలహాలు, సూచనలు అందించారు. మానసిక దృఢత్వంతో పరీక్షలను ఎదుర్కోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది హార్కర శ్రీరాం రావు, సిఆర్ఐ పంప్స్ డీలర్ అధినేత బోనాల రామకృష్ణ, సహస్ర హాస్పిటల్ అధినేత మారుతి బాబు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. నేతాజీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఈ ఓ రవిబాబు, నవ భారత యువ చైతన్య సమితి అధ్యక్షులు రాఘవ రావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి, సమితి ప్రధాన కార్యదర్శులు గణేష్, దేవేందర్, కోశాధికారి నవీన్, సెక్రటరీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## - మునిసిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను వెల్లడించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, జనవరి 27( ప్రజా కలం న్యూస్)

ఖమ్మం జిల్లాలో మునిసిపల్ ఎన్నికలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాష్ట్రంలో 7 మునిసిపల్ కార్పొరేషన్లు, 116 మునిసిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ మంగళవారం నోటిఫికేషన్ జారీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలోని 5 మునిసిపాలిటీలు (ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి) లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలు జరగనున్న 5 మునిసిపాలిటీల్లో ఎలక్టోరోల్ సంబంధ 417 అభ్యంతరాలు రాగా, అన్నిటినీ పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 5 మునిసిపాలిటీల్లో 117 వార్డులు ఉన్నట్లు, 242 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటిలో 28830, మధిరలో 25679, వైరా లో 24689, ఏదులాపురంలో 45256, కల్లూరు మునిసిపాలిటీలో 18866 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకొనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 55 మంది ఆర్వో లు, 55 మంది ఏఆర్వో లు, 291 మంది పిఓ లు, 948 మంది ఓపిఓ లు, 26 మంది జోనల్ అధికారులు, 10 ఫ్లయింగ్ స్క్వాడ్, 10 ఎస్ఎస్టి టీములు సిద్ధం చేశామన్నారు. ఎన్నికల ఖర్చు నిఘాకు 5 గురు వ్యయ పరిశీలకులను , 2 సభ్యుల అకౌంటింగ్ టీములతో నియమించామన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి, అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు ఏదులాపురం మునిసిపాలిటీలో 13, కల్లూరు లో 7, మధిర లో 8, సత్తుపల్లి లో 8, వైరా మునిసిపాలిటీలో 7 మొత్తం 43 నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రాల్లో, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఏదులాపురానికి 166, కల్లూరు కు 96, సత్తుపల్లి కి 113, మధిర కు 106, వైరా కి 99 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు తెలిపారు. 5 మునిసిపాలిటీల్లోని 242 పోలింగ్ కేంద్రాల్లో 25 సెన్సిటివ్, 33 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, భద్రతా చర్యలు పటిష్టం చెందినట్లు కలెక్టర్ అన్నారు. పటిష్ట భద్రత చర్యలు చేపడుతున్నట్లు, 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే అమలులోకి వస్తుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికలు స్వేచ్ఛ గా, న్యాయబద్ధంగా, ప్రశాంతంగా నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ అన్నారు.

# క్రెడిట్ కార్డ్ అమౌంట్ ఇంక్రిస్ పేరుతో మోసలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్ : ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్

హనుమకొండ జనవరి 27 ప్రజా కలం ప్రతినిధి : క్రెడిట్ కార్డ్ అమౌంట్ ఇంక్రిస్ చేస్తానని అమాయకుల క్రెడిట్ కార్డ్స్ నుండి అమౌంట్ ట్రాన్స్ఫర్ చేసుకుంటూ మోసం చేస్తున్న బలోజు అఖిల్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు . బలోజ్ అఖిల్ ఇంతకు ముందు ఎస్బిఐ బ్యాంకు క్రెడిట్ కార్డ్స్ ఎగ్జిక్యూటివ్ గా పనిచేసినప్పుడు తన దగ్గరకు వచ్చిన కస్టమర్స్ ని మోసం చేసి క్రెడిట్ కార్డు అమౌంట్ లిమిట్ ఇంక్రీజ్ పేరుతో




మోసం చేసి తన అకౌంట్ లోకి డబ్బులు ట్రాన్స్ఫర్ చేసుకోగా సుబేదారి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా విషయం తెలిసి ఎస్బిఐ బ్యాంకు వారు ఇతనిని పని నుండి తీసివేశారు. ఆ తర్వాత కూడా తాను ఎస్బిఐలో ఎగ్జిక్యూటివ్ గా పని చేస్తున్నానని చెప్పి తనకు తెలిసిన పాత కస్టమర్ల దగ్గరికి వెళ్లి క్రెడిట్ కార్డు అమౌంటు లిమిట్ ఇంక్రీజ్ చేస్తానని చెప్పి హనుమకొండ కు చెందిన ముగ్గురు బాధితుల దగ్గర నుండి సుమారు రెండు లక్షలు తన అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ చేసుకున్నాడు. అదేవిధంగా హుస్నాబాద్ కు చెందిన బాధితుని నుండి 1,40,000 ట్రాన్స్ఫర్ చేసుకొని మోసం చేసిడన్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సర్విస్ సెంటర్/ మీసేవ సెంటర్ మరియు ఇతర రిటైలర్స్ వారు క్రెడిట్ కార్డ్ హోల్డర్ ఫిజికల్ గా మీదగ్గరికి రాకుండా,ఎవరితో అయిన కార్డ్ పంపిన,మరొక వ్యక్తి కార్డ్ తెచ్చి ట్రాన్స్ఫర్ చేయమని చెప్పిన,అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయకూడదనీ.ఫోన్లో మాట్లాడి ఓటిపి చెప్పి కూడా అమౌంటు ట్రాన్స్ఫర్ చేయకూడదు ఒక వేళ గుర్తు తెలియని వ్యక్తులు తెచ్చిన కార్డ్స్ తో అమౌంట్ ట్రాన్స్ఫర్ చేసినచో తదుపరి చర్యలకు భాధ్యులు అవుతారని హెచ్చరించారు.నిందితుని వద్దనుండి ఊ20 ఆస్థా కారు మరియు 10000 రూపాయలు నగదు ఒక గూగుల్ మొబైల్ ఫోన్ 30000 విలువ సీజ్ చేసినట్లు తెలిపారు.

# రోగి ఇంటి వద్దకే నాణ్యమైన వైద్యం

## - వరంగల్ మెడికవర్ హాస్పిటల్

హనుమకొండ జనవరి 27 ప్రజాకలం ప్రతినిధి

వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వారు తమ రోగి కేంద్రిత వైద్య సేవల నిబద్ధతను మరోసారి చాటుతూ, ఆసుపత్రిలో అందించిన సమగ్ర చికిత్స అనంతరం ఇంటివద్ద కూడా నిరంతర వైద్య సహాయం అందించే మెడికవర్ హోమ్ హెల్త్ కేర్ సేవలను విజయవంతంగా అమలు చేసింది. 86 సంవత్సరాల వయసు గల పి. రామానుజ చారి అనే రోగి నిద్రమత్తు,మింగడంలో ఇబ్బంది వంటి లక్షణాలతో మెడికవర్ హాస్పిటల్, వరంగల్‌లో చేరారు. ఆయనకు కన్సల్టెంట్ ఫిజీషియన్ డా. గిరీష్ లోయా గారి పర్యవేక్షణలో చికిత్స అందించగా డా. లక్ష్మణ్ (కన్సల్టెంట్ యూరాలజీ) మరియు డా. వెంకటేశ్వరరావు (కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజీ) నుంచి నిపుణుల సలహాలు తీసుకున్నారు. విస్తృత వైద్య పరీక్షల అనంతరం రోగికి మెటబాలిక్ ఎన్‌సెఫలోపతి,పార్కిన్‌సన్ వ్యాధి, మూత్రనాళ ఇన్‌ఫెక్షన్,బీనైన్ ప్రోస్టాటిక్ హైపర్‌ప్లాసియా, షుగర్ మరియు అధిక రక్తపోటు ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. ఎమ్ఆర్ఐ బ్రెయిన్‌లో డిజెనరేటివ్ మార్పులు కనిపించగా, ఎలక్ట్రోలైట్స్,ఈఈజీ పరీక్షలు సాధారణంగా ఉన్నాయి. ఆహారం అందించేందుకు ఎండోస్కోపీ మార్గదర్శకంతో రైల్స్ ట్యూబ్ అమర్చి మూత్రంలో రక్తస్రావం కనిపించడంతో యూరాలజీ విభాగం సలహా మేరకు క్యాథెటరైజేషన్ మరియు బ్లాడర్ ఇరిగేషన్ చేపట్టారు. సకాలంలో అందించిన ఐవి




ద్రవాలు, యాంటీబయాటిక్స్ మరియు అవసరమైన సహాయక చికిత్సల ఫలితంగా రోగి చైతన్యం,సాధారణ ఆరోగ్య పరిస్థితి క్రమంగా మెరుగుపడింది. అనంతరం రోగిని హీమోడైనమిక్‌ంగా స్థిరమైన పరిస్థితిలో డిశ్చార్జ్ చేసి,తదుపరి వైద్యం మరియు సూచనలు అందించారు. డిశ్చార్జ్ అనంతరం కూడా చికిత్సలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు, మెడికవర్ హాస్పిటల్ వరంగల్ ద్వారా సమగ్ర హోమ్ హెల్త్ కేర్ సేవలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇందులో అర్హత కలిగిన నర్సింగ్ సిబ్బంది ఇంటికి వచ్చి సేవలందించడం, వైద్యులు కాలానుగుణంగా పర్యవేక్షణ చేయడం, శిక్షణ పొందిన కేర్ టేకర్లు రోజువారీ అవసరాల్లో సహాయపడటం జరుగుతోంది. అదేవిధంగా వైటల్ సైన్స్ పర్యవేక్షణ, మందుల నిర్వహణ, క్యాథెటర్ సంరక్షణ, రైల్స్ ట్యూబ్ ద్వారా ఆహారం అందించడం మరియు పరిశుభ్రత పరిరక్షణ వంటి అన్ని వైద్య సేవలు రోగి ఇంటివద్దనే కొనసాగుతున్నాయి.

# ఇక తెలంగాణలో ఎస్ఐఆర్



హైదరాబాద్ : తెలంగాణలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ త్వరలో నిర్వహించే అవకాశం ఉంది ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ మాట్లాడుతూ.. మిగిలిన రాష్ట్రాలలో త్వరలో అమలు చేస్తాం, నిజమైన ఓటర్ల జాబితాలు ప్రజాస్వామ్యానికి పునాది అని ఆయన అభివర్ణించారు. అయితే తెలంగాణలో ఎస్ఐఆర్ అమలు చేస్తే ప్రజల నుంచి కొన్ని పత్రాలు కోరే అవకాశం ఉంది. మరి అవేంటో తెలుసుకుంటే రెడీగా ఉండొచ్చు.గణన దశలో ఓటర్లు ఎటు వంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. అయితే నోటీసు దశలో అవి మ్యాప్ చేయకపోతే, లేదా ఓటర్ నిర్ధారణలో ఏమైనా సమస్యలు ఉంటే వారు పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. గణన ఫారమ్‌లో ఓటర్లు మునుపటి ఎస్ఐఆర్ నుండి తమ లేదా వారి బంధువుల వివరాలను ఇవ్వవచ్చు. ఈ రెండు వివరాలను ఇవ్వడం వలన లింక్ చేయడం లేదా మ్యాపింగ్ చేయడంలో సహాయపడుతుంది. అటువంటి ఓటర్లు గణన ఫారమ్‌లు తప్ప మరే పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేదు.

మ్యాపింగ్ కొరకు బంధువులు:
తండ్రి
తల్లి
తల్లి తరపు తాత
అమ్మమ్మ
తండ్రి తరపు తాత
తండ్రి తరపు నాన్నమ్మ

జాబితాలో పేరు లేదా బంధువుల పేరు (సంతాన భావన) లేని వారు తెలంగాణ, ఇతర రాష్ట్రాలలో ఎస్ఐఆర్ తరువాతి దశలో పత్రాలను సమర్పించమని అడుగుతారు. వ్యక్తి ఈ క్రింది 11 పత్రాలలో ఒకదాన్ని సమర్పించాలి
ఏదైనా కేంద్ర ప్రభుత్వం/రాష్ట్ర ప్రభుత్వం/సాధారణ ఉద్యోగి/పెన్షనర్‌కు జారీ చేయబడిన ఏదైనా గుర్తింపు కార్డు/పెన్షన్ చెల్లింపు ఉత్తర్వు.
1987 జూలై 1కి ముందు భారతదేశంలో ప్రభుత్వం/స్థానిక అధికారులు/బ్యాంకులు/పోస్ట్ ఆఫీస్ జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు/సర్టిఫికేట్/పత్రం.
సమర్థ అధికారం జారీ చేసిన జనన ధృవీకరణ పత్రం.
పాస్‌పోర్ట్...గుర్తింపు పొందిన బోర్డులు/విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్/విద్యా ధృవీకరణ పత్రం
సమర్థ రాష్ట్ర అధికారం జారీ చేసిన శాశ్వత నివాస ధృవీకరణ పత్రం
అటవీ హక్కుల ధృవీకరణ పత్రం
కాంపిటెంట్ అథారిటీ జారీ చేసిన ఏదైనా కుల ధృవీకరణ పత్రం
జాతీయ పౌరుల రిజిస్టర్ (అది ఎక్కడ ఉన్నా)
రాష్ట్ర/స్థానిక అధికారులు తయారుచేసిన కుటుంబ రిజిస్టర్.
ప్రభుత్వం నుండి ఏదైనా భూమి/ఇల్లు కేటాయింపు ధృవీకరణ పత్రం
ఆధార్ కోసం, 09.09.2025 తేదీ 23/2025- లేఖ ద్వారా జారీ చేయబడిన కమిషన్ ఆదేశాలు వర్తిస్తాయి.

అయితే ఎస్ఐఆర్‌కి అవసరమైన పత్రాలు హైదరాబాద్, ఇతర తెలంగాణ జిల్లాల్లోని అందరు ఓటర్లకు పుట్టిన తేదీ ఆధారంగా ఉంటాయి. జూలై 1, 1987 కి ముందు జన్మించిన వారు తమ కోసం జాబితా చేయబడిన ఏవైనా పత్రాలను సమర్పించాలి. మరోవైపు జూలై 1, 1987న లేదా ఆ తర్వాత, డిసెంబర్ 2, 2004న లేదా అంతకు ముందు జన్మించిన వారు తమ కోసం ఒక పత్రాన్ని, తండ్రి లేదా తల్లి పత్రాన్ని అందించాలి. 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ తల్లిదండ్రులిద్దరికీ సంబంధించిన పత్రాన్ని సమర్పించాలి.

# దొడ్డుబియ్యం అమ్మకం సవాలే



నల్గొండ, హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వానికి దొడ్డు బియ్యాన్ని వేలం వేయడం సవాల్‌గా మారింది. గోదాములు, రేషన్ షాపుల వద్ద నిల్వ ఉన్న దొడ్డు బియ్యం విక్రయానికి సివిల్ సప్లయ్ శాఖ టెం డర్ పిలిచినా.. ఒక్క కంపెనీ కూడా ముందుకు రావడం లేదు. వేలం వేయడం ఆలస్యమైన కొద్దీ నష్టం కూడా పెరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో దొడ్డు బియ్యం విక్రయానికి మరోసారి టెండర్‌ను ఆహ్వానించి.. త్వరగా విక్రయించాలని సంబంధిత శాఖ అధికారులు ఆలోచన చేస్తున్నారు. తెలంగాణ పర్యాటకంరెండోసారి ఆహ్వానించే టెండర్‌లో.. కిలో బియ్యం ధరను కొంత తగ్గించాలనే ఆలోచనలో ఉన్నట్లుగా సమాచారం. సర్కార్ నుంచి అనుమతి రాగా నే.. టెండర్ ఆహ్వానించాలనే యోచనలో ఉన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. గతేడాది ఏప్రిల్‌లో ఉగాది నుంచి రాష్ట ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డులున్న వినియోగదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అప్పటివరకు రాష్ట్రంలో 1.40 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం మిగిలింది. ఈ బియ్యం విలువ సుమారుగా రూ. 500 కోట్ల వరకు ఉంటుందని సివిల్ సప్లయ్ శాఖ అంచనా వేసింది. మిగిలిపోయిన ఈ దొడ్డు బియ్యం టెండర్ ద్వారా విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే గత నెలలోనే పేరుకుపోయిన దొడ్డు బియ్యానికి సివిల్ సప్లయ్ శాఖ టెండర్‌ను ఆహ్వానించినా.. ఒక్క టెండర్ కూడా రాలేదు. దీంతో దొడ్డుబియ్యం కొనుగోలు కోసం టెండర్లు వస్తే గత మంగళవారమే తెరవాలి. కానీ ఒక్క టెండర్ కూడా రాకపోవడంతో.. మరోసారి టెండర్లను ఆహ్వానానికి కసరత్తు చేస్తున్నారు.అయితే దొడ్డు బియ్యం కొనుగోలుకు మొదటిసారి బిడ్డర్లు ముందుకు రాకపోవడానికి ప్రధాన కారణం మొత్తం నిల్వగా ఉన్న 1.40 లక్షల టన్నులను ఒకే లాట్ కింద పెట్టడమే ఇబ్బందికరంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ఈ టెండర్‌క్ పెద్ద బిడ్డర్లు రాకపోవడం, చిన్నబిడ్డర్లు పాల్గొనే అవకాశం లేక పోవడం ప్రధాన కారణమని చెబుతున్నారు. కనీసం చిన్న లాట్లుగా ఏర్పాటుచేసి టెండర్ ఆహ్వానిస్తే ఎక్కువ సంఖ్యలో బిడ్డర్లు పాల్గొనే అవకాశం ఉండేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా వేలం వేయా లనుకున్న బియ్యం ధరను కిలో రూ.24గా సివిల్ సప్లయ్ శాఖ ముందే నిర్ణయించడం కూడా బిడ్డర్లు ముందుకు రాకపోవడానికి ప్రధానకారణమని చర్చ ఉంది. వేలం వేయాలనుకుంటున్న దొడ్డురకం బియ్యం అప్పటికే పాతపడటం, సగానికిపైగా పురుగులు పట్టి నాణ్యత లోపించి ఉండటంతో ఆ ధర మరీ ఎక్కువ అని బిడ్డర్లు అభిప్రాయపడినట్టు తెలిసింది. ఇది సివిల్ సప్లయ్ శాఖ అధికారుల నిర్లక్ష్యం, ముందుచూపులేని వి ధానంతోనే సర్కార్‌కు ఆర్థికంగా తీవ్రనష్టం చేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండోసారి ఆహ్వానించే టెండర్లలో మార్పు లు చేయనున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఏప్రిల్ నుంచి రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేస్తుందని తెలిసినా.. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి దొడ్డుబియ్యాన్ని సరఫరా చేశారు. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన తేదీ మేరకు ఏప్రిల్ నెలలోనే ఉగాది పండుగ రోజునే సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడంతో.. గోదాముల్లో 1.4 లక్షల టన్నుల బియ్యం, రేషన్‌షాపు డీలర్ల వద్ద 40 వేల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలుగా పేరుకుపోయినాయి.రేషన్‌షాపుల్లోని బియ్యం పందికొక్కులు బుక్కి, ముక్కిపోయి పాడైపోతు న్నాయని, వాటిని వెంటనే వెనక్కి తీసుకోవాలని డీలర్లు అధికారులు ఇప్పటికే అనేకసార్లు ఫిర్యాదులు చేశారు. అధికారుల ఉదాసీనత వల్లే 10 నెలలుగా రూ.500 కోట్ల విలువైన బియ్యం అటు రేషన్‌దుకాణాలు, ఇటుగోదాముల్లో మూలుగుతున్నట్లుగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దొడ్డుబియ్యాన్ని వేలం వేయాలని సెప్టెంబర్ 9న అప్పటి సివిల్ సప్లయ్ శాఖ కమిషనర్ చౌహాన్ ఉత్తర్వులు జారీచేసినా టెండర్ పట్టాలెక్కడానికి 4నెలలు పట్టడం గమనార్హం. అధికారులు ముందుగా స్టాక్ నిలిపేసినా, లేదంటే స్టాక్‌ను వెంటనే వేలంలో అమ్మినా సివిల్ సప్లయ్‌కు భారీనష్టం తప్పేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# గ్రేటర్‌లో బలవంతులదే రాజ్యం

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలనలో పారదర్శకత ప్రశ్నార్థకంగా మారింది. అధికారుల బదిలీలు ప్రహసనంగా మారాయి. సమర్థత, నిజాయితీ కంటే రాజకీయ అండదండలు, పైరవీలకే పెద్దపీట వేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు, ఏసీబీ విచారణల పరిధిలో ఉన్నవారు సైతం చక్రం తిప్పుతూ, బదిలీ అయిన గంటల వ్యవధిలోనే తిరిగి తమకు నచ్చిన పోస్టింగ్లను దక్కించుకుంటున్న వైనం బల్దియాలో చర్చనీయాంశంగా మారింది.జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తీసుకుంటున్న నిర్ణయాలు, జారీ చేస్తున్న సర్క్యులర్లు గందరగోళానికి గురిచేస్తున్నాయి. మొదట ఒక అధికారిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం.. రాజకీయ ఒత్తిళ్లు రావడం తోనో, లేక తెరవెనుక ఒప్పందాలతోనో కేవలం రెండు గంటల వ్యవధిలోనే ఆ ఉత్తర్వులను వెనక్కి తీసుకుని కొత్త సర్క్యులర్ జారీ చేయడం పరిపాటిగా మారింది. ఈ వ్యవహారం వెనుక భారీ ఎత్తున దందా నడుస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ గా ఉన్న జ్యోతి రెడ్డి వ్యవహారం విస్మయం కలిగిస్తోంది. కమిషనర్ ఆర్వీ కర్ణన్ మొదట జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆమెను పటాన్చెరువు డీసీ గా బదిలీ చేశారు. అయితే, ఆ ఉత్తర్వు వెలువడిన గంటల వ్యవధిలోనే సీన్ మారిపో యింది. రాజకీయ ఒత్తిడితో తిరిగి ఆమెను అమీన్పూర్డీసీగానే కొనసాగిస్తూ కమిషనర్ సవరించిన సర్క్యులర్ జారీ చేశారు. గంటల వ్యవధిలో ఆమె బదిలీ ఎందుకు ఆగింది.. ఆమె వెనుక ఉన్న శక్తి ఎవరన్నది ఇప్పుడు ప్రశ్నార్థకం.పటాన్చెరు డీసీగా పనిచేస్తున్న సతీష్ విషయంలోనూ ఇదే తంతు నడిచింది. మొదట ఆయన్ను జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి. సాధారణంగా హెడ్ ఆఫీస్‌కి పంపడమంటే లూప్ లైన్ కింద లెక్క. కానీ, రెండు గంటల్లోనే చక్రం తిప్పిన సదరు అధికారి.. ఏకంగా యూసఫ్ గూడా డీసీగా కీలకమైన పోస్టింగ్ దక్కించుకోవడం విశేషంఆదిభట్ల డీసీగా ఉన్న సత్యనారాయణ రెడ్డిని మొదట యూసఫ్ గూడాకు బదిలీ చేశారు. అయితే, ఆయనకు ఆ స్థానం నచ్చలేదో లేక ఆదిభట్లలోనే ఉండాలని రాజకీయ నేతలు కోరుకున్నారో తెలియదు కానీ, రెండు గంటల్లోనే ఆయన బదిలీ ఉత్తర్వులు రద్దయ్యాయి. తిరిగి ఆదిభట్ల డీసీగానే పోస్టిం గ్ ఇస్తూ కమిషనర్ కార్యాలయం నుంచి మరో ఆర్డర్ వచ్చింది.బడంగ్పేట కార్పొరేషన్ వ్యవహారం అయితే అవినీతికి నిలువుటద్దంగా మారింది. బడంగ్పేట కమిషనర్గా ఉన్న సరస్వతిపై గతంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమెను ఇటీవలే కమిషనర్ ఆర్వీ కర్ణన్ హెడ్ ఆఫీస్కు సరెండర్ చేశారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు.. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గారు. ఆమె తనకున్న పొలిటికల్ ఇన్ఫ్లుయెన్స్తో ఏకంగా బడంగ్పేట సర్కిల్కు డిప్యూటీ కమిషనర్ పోస్టును సష్టించుకుని,తెప్పించుకుని మరీ తిరిగి అదే స్థానంలో తిష్టవేయడం గమనార్హం. అవినీతి ఆరోపణలున్న వ్యక్తికి ప్రమోషన్ లాంటి పోస్టింగ్ ఇవ్వడంపై నిజాయితీ గల ఉద్యోగులు విస్తుపోతున్నారు.

# మళ్లీ విధుల్లోకి 175 మంది ఉద్యాన విస్తరణాధికారులు

మహబూబ్ నగర్ : తెలంగాణ ఉద్యాన శాఖలో గత ఐదేళ్లుగా అన్యాయానికి గురైన 175 మంది ఉద్యాన విస్తరణాధికారులను తిరిగి విధుల్లోకి తీసుకోవడంపై హర్షం వ్యక్తమవుతోంది. 2020లో కరోనా సాకుతో గత ప్రభుత్వం వీరిని తొలగించగా.. అప్పటి నుండి వీరు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమను తిరిగి నియమించడం పట్ల అధికారుల సంఘం నాయకులు విశ్వనాథ రెడ్డి, సంధ్యా జోషి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఉద్యానవన శాఖలో గత ఐదేళ్లుగా అన్యాయానికి గురైన 175 మంది ఉద్యాన విస్తరణాధికారులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత ప్రభుత్వం 2020 మే నెలలో కరోనా సాకుతో బడ్జెట్ భారం పేరు చెప్పి వీరిని విధుల నుంచి తొలగించింది. అప్పటి నుండి వీరు ఆర్థిక ఇబ్బందులతో పోరాడుతూ.. తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని పాలకుల చుట్టూ తిరిగినా ఫలితం దక్కలేదు. అయితే, తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ వీరిని తిరిగి నియమిస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఆ కుటుంబాల్లో వెలుగులు నిండాయి.తమకు ఇచ్చిన ఎన్నికల హామీని నిలబెట్టుకున్నందుకు ఉద్యాన విస్తరణాధికారుల సంఘం ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపింది. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని కలిసిన సంఘం నాయకులు విశ్వనాథ రెడ్డి, సెక్రటరీ సంధ్యా జోషి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. 175 కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రికి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు. ఈ అధికారులు ఇకపై క్షేత్రస్థాయిలో రైతులకు. ప్రభుత్వానికి మధ్య ఒక బలమైన వారధిగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యాన శాఖ అమలు చేసే ప్రతి పథకాన్ని రైతుల చెంతకు చేర్చడంలో తమ వంతు పాత్ర పోషిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ సానుకూల నిర్ణయం ఇతర ఒప్పంద ఉద్యోగుల్లో కూడా ఆశలు చిగురింపజేసింది. బండి వేణు కుమార్, సైదులు సహా పలువురు ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సంతోషాన్ని పంచుకున్నారు.ఉద్యాన ఎక్స్ టెన్షన్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో రైతులకు కొత్త టెక్నాలజీలు, ఆధునిక సాగు పద్ధతులను వివరించి.. ఉద్యాన పంటల ఉత్పాదకతను పెంచే కీలక బాధ్యతలు నిర్వహిస్తారు.

### షిరిడీ సాయిబాబా పై చేసిన అనుచిత వ్యాఖ్యలను

# ఖండించిన రాంచందర్ రావు

**- అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు షిరిడీ సాయిబాబా భక్తులందరికీ క్షమాపణ చెప్పాలి**

**- సోషల్ మీడియా మాధ్యమాలలో ఉన్న సంబంధిత వీడియోలను తక్షణం ఉపసంహరించుకోవాలి**

హైదరాబాద్ ; ఇటీవల గత కొంతకాలం గా కొంత మంది షిరిడీ సాయిబాబా పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను మరియు శ్రీ సాయిబాబా భక్తులను కించ పరుస్తూ, దుర్భాషలాడిన విషయాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలోని శిరిడీ సాయి భక్త సంఘాల వారు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గౌరవనీయులుఎన్ రాంచందర్ రావు దృష్టికి తీసుక వచ్చారు. వాటిని పరిశీలించిన పిమ్మట అధ్యక్షులు అత్యంత ఆశ్చర్యానికి గురి అయినారు. త మంది షిరిడీ సాయిబాబా పై చేసిన అనుచిత వ్యాఖ్యలన్నిటిని బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు బీజేపీ పార్టీ విధానాలకు పూర్తి వ్యతిరేకంఅని వారు స్పష్టం చేశారు.బిజెపిపార్టీ సమాజంలో ఐక్యతని, మతసామరస్యాన్ని, దేశభక్తిని పెంపొందించే విధంగా పనిచేస్తుంది కానీ, వ్యక్తుల మధ్య ప్రాంతాల మధ్య విభేదాలను ఎప్పటికీ సమర్థించదు అన్నారు.కొంత మంది చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతమైన వ్యాఖ్యలుగా బిజెపి పార్టీ భావిస్తుందిఅని కోట్లాది మంది షిరిడీ సాయిబాబా భక్తుల మానో భావాలను కించపరిచే విధంగా కొంత మంది చేస్తున్న వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ షిరిడీ సాయిబాబా భక్తులందరికీ క్షమాపణచెప్పాలని బిజెపి పార్టీసూచన చేస్తూ సోషల్ మీడియా మాధ్యమాలలో ఉన్న సంబంధిత వీడియోలను తక్షణం ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము అని అన్నారు. ఇకపై భవిష్యత్తులో బిజెపి పార్టీలో ఉన్న వారు ఎవరూ భక్తుల హృదయాలను గాయ పరిచే ఇటువంటి వ్యాఖ్యలను చేసి సమాజంలో వివాదలకు తావు ఇవ్వరు అని శ్రీ ఎన్ రాంచందర్ రావు గారు శ్రీ షిరిడీ సాయి భక్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ సాయిబాబా భక్తులందరి తరఫున తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎన్ రాంచందర్ రావు కి కృతజ్ఞతలు మరియు అభినందనలు షిరిడి సాయి భక్త సమాజాలు తెలిపాయి. ఈ సందర్భంగా అధ్యక్షుల వారికి శ్రీ సాయిబాబా ప్రసాదాన్ని అందచేసి శాలువతో సత్కరించారు.

# తెలంగాణ చేనేతలపై కేంద్రానిది రాజకీయ కక్షే

సిరిసిల్ల : సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు.సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు.

కేంద్రం వివక్ష..మంత్రులు ఉత్సవ విగ్రహాలు

అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ఫైళ్లను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు.సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు.

కాంగ్రెస్ పాలనలో సంక్షోభంలో చేనేత రంగం

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుంది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు.

వచ్చే కేంద్ర బడ్జెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయకపోతే మూడు పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటిస్తాం

**- బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేసే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

**- బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**

హైదరాబాద్ : మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయకపోతే మూడు పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటిస్తామని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై కనీసం చర్చించలేదని, బీసీ రిజర్వేషన్లపై చర్చించకుండా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని క్యాబినెట్ నిర్వహించడం బీసీలను మరోసారి దగా చేయడ మేనని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా ఫైర్ అయ్యారు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు హైదరాబాదులోని లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు బీసీ జేఏసీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఆందోళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మించి మోసం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఖరి మారకపోతే భవిష్యత్తులో రాజకీయంగా భారీ మూల్యం చెల్లించక తప్పదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేసే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం మంత్రివర్గ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల పై ఎందుకు చర్చించలేదు చట్టపరంగా ఇవ్వలేనప్పుడు పార్టీ పరంగానైనా ఇస్తామని ఎందుకు ప్రకటించడం లేదు మున్సిపల్ ఎన్నికలలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెపుతాం బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎన్నికలు జరపాలని బిజెపి, బిఆర్ ఎస్ పార్టీలు ఎందుకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం లేదు గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఇక ఎన్నికలైనా నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్పష్టంగా హామీ ఇచ్చి ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని నిర్ణయించడం అంటే బీసీలను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసిందని ఆయన మండిపడ్డారు బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయవలసిన బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు, ఇందుకు విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని సమర్థించడం చాలా సిగ్గుచేటు అన్నారు అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు మద్దతిచ్చిన అఖిలపక్ష పార్టీలు ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తే ఏ రాజకీయ పార్టీ కూడా సడిచప్పుడు చేయకుండా మౌనం పాటిస్తున్నాయని, ఈ పార్టీలకు బీసీల పైన కపట ప్రేమ ఉందని మున్సిపల్ ఎన్నికల విషయంలో తేలిపోయింది అన్నారు మెస్సి ఆట కోసం హైదరాబాదుకు వచ్చిన రాహుల్ గాంధీ బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న హైదరాబాద్ కు వచ్చి ఎందుకు స్పందించడం లేదన్నారు బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు బుట్ట దాఖలు చేస్తుంటే రాహుల్ గాంధీ కళ్ళుమూసు కుంటున్నాడా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుమ్మక్కై బీసీలకు ద్రోహం తలపెడుతున్నాయని బీసీ రిజర్వేషన్లు తగ్గడానికి స్థానిక ఎన్నికలు జరగడానికి ఈ రెండు పార్టీలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు చట్టపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం ఇవ్వలేకపోతే బీసీ సమాజానికి క్షమాపణ చెప్పి పార్టీ గుర్తులతో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీపరంగా జనాభా దామాషా ప్రకారం 56% టికెట్లు ఇస్తామని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు,లేదంటే కాంగ్రెస్ ను బీసీలు ఇక జన్మలో నమ్మరని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇక ముగిసిన అధ్యాయంగా మిగిలిపోతుందని ఆయన హెచ్చరించారు బీసీ రిజర్వేషన్ల 42 శాతం సాధించుకునే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని రెండు రోజుల్లోనే జేఏసీ సమావేశం నిర్వహించి భవిష్యత్తు ఉద్యమ కార్యక్రమం ప్రకటించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, అధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ జేఏసీ కో చైర్మన్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్,బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, బీసీ జేఏసీ వైస్ చైర్మన్ దీటి మల్లయ్య, జజుల లింగం గౌడ్, బుదాని సదానందం,మాదేశి రాజేందర్, అంజమ్మ, బీవీ, అలవేల, తదితరులు పాల్గొన్నారు ..

# నిజామాబాద్ జిల్లా నామినేషన్ స్వీకరణ కేంద్రాలివే..

## -కార్పొరేషన్లో 3 డివిజన్లకు ఒకటి చొప్పున ఏర్పాటు

## -ఒక్కో వార్డుకు ఒక్కో ఆఫీసర్

నిజామాబాద్ జిల్లా ప్రజా కలం ప్రతినిధి : 27 జనవరి

త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలకు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేష న్లో నామినేషన్ స్వీకరణ కేంద్రాలను అధికారులు గుర్తించారు. మూడు డివిజన్లకు ఒకటి చొప్పున మొత్తం 20 కేంద్రాలను ఖరారు చేశారు. ఇందుకోసం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కమ్యూ నిటీ సెంటర్లను సిద్ధం చేశారు. నామాపత్రాలు దాఖలు చేసే అభ్యర్థులకు సలహాలు, సూచనలు ఇవ్వడం, సహకారం అందించేందుకు డివిజన్కు ఒక వార్డు ఆఫీసర్ను నియమిస్తూ మున్సిపల్ కమి షనర్ దిలీప్కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. కార్పొరేటర్లుగా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఈ కేంద్రాల్లో తమ నామినేషన్ పత్రాలు సమర్పిం చాలని ఆయన సూచించారు.

నామినేషన్ స్వీకరణ కేంద్రాలు

డివిజన్లు కేంద్రం

1.2.3
గూపన్ పల్లి వార్డు ఆఫీస్
4,5,6
సీఆర్సీ భవనం, నసీమ్ కాలనీ, వినాయకనగర్
7.8.9
కార్మికశాఖ భవనం, శివాజీనగర్
10. 11. 12 అంబేద్కర్ భవన్, నాగారం, 80 క్వార్టర్స్
13. 14. 15
ఫిషరీష్ కార్యాలయం, బోధన్ రోడ్
16, 17, 18
గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్, వాటర్ ట్యాంక్
19, 20, 21
జోన్-4 కార్యాలయం, కంఠేశ్వర్ వాటర్ ట్యాంక్
40, 41, 42 జోన్-4, శానిటరీ వార్డ్ ఆఫీస్, కంఠేశ్వర్
22. 23. 24 మహిళా భవన్, కమ్యూనిటీ హాల్, వినాయక్ నగర్ వాటర్ ట్యాంక్
25, 26, 27 టీటీడీ కల్యాణ మండపం, పులాంగ్ చౌరస్తా
28. 29, 30 ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఖిల్లా
52. 53. 54 ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్త భవనం, ఖిల్లా
31, 32, 33 జోన్-5 కార్యాలయం, అర్సపల్లి
34,35,36 హమాల్వాడీ వార్డ్ ఆఫీస్
37, 38, 39 జోన్-1 కార్యాలయం, నాందేవావాడ
43, 44, 45 రాజీవ్ గాంధీ ఆడిటోరియం. ఖలీల్ వాడి
46,47,48 జోన్-2 కార్యాలయం, గోల్ హనుమాన్ వాటర్ ట్యాంక్
49,50,51 జోన్-3 కార్యాలయం, బడాబజార్ వాటర్ ట్యాంక్
55, 56, 57 జోన్-3 కార్యాలయం, బడాబజార్ వాటర్ ట్యాంక్
58. 59, 60 జోన్-3 కార్యాలయం, బడాబజార్ వాటర్ ట్యాంక్

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

కంటోన్మెంట్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ అయిన మహిళా సంఘాలకు వడ్డీలేని ఋణాలను ఇస్తామన్న మాటకు కట్టుబడి గత ప్రభుత్వంలో మహిళా సంఘాలు తీసుకున్న ఋణాలకు చెల్లించిన వడ్డీని తిరిగి చెల్లించడంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కంటోన్మెంట్ నియోజకవర్గం లోని 590 మహిళా సంఘాల గ్రూపులకు 1 కోటి 74 లక్షల 43 వేల 938 రూపాయల చెక్కుల పంపిణీ కార్యక్రమం మెప్మా అధికారులు మారేడ్ పల్లి లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై అధికారులతో కలిసి మహిళా సోదరీమణులకు చెక్కులను పంపిణీ చేశారు . చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను శక్తి మంతులను చేయడమే కాకుండా వారిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం,అభివృద్ధే పరమావధిగా పనిచేస్తుందని, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నారని, మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నారని, మహిళా సంఘాలు ఏ వ్యాపారం చేయాలనుకున్నా నన్ను సంప్రదిస్తే బ్యాంకులతో మాట్లాడి వారి వ్యాపారానికి తోడ్పాటు అందిస్తానని చెప్పారు. ఇంటికి వెలుగు ఇల్లాలేనని మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని తద్వారా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు శ్రీమతి భానుక నర్మద మల్లికార్జున్, మెప్మా అధికారులు ప్రకాష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు

# రక్త దానానికి యువత ముందుకు రావాలి

## తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా

హైదరాబాద్ : రక్త దానానికి యువత ముందుకు రావాలని తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా పిలుపునిచ్చారు. అగర్వాల్ సమాజ్ అత్తాపూర్ శాఖ ఆధ్వర్యంలో బీబీఆర్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో, శ్రీ విద్యా నికేతన్ స్కూల్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు సత్యనారాయణ జీ ఫోగ్లా, ఉపాధ్యక్షులు నందా అగ్రవాల్, మంత్రి అశోక్ జాలన్, సహమంత్రి అంకుర్ బంసల్, సలహాదారు రామావతార్ గుప్తా, మనోజ్ గోయల్, మనీష్ అగ్రవాల్, సభ్యులు హనుమాన్ ప్రసాద్ భాల్వాలే, సంజయ్ గోయల్ భాల్వాలే, సభ్యులు అభిషేక్ అగ్రవాల్, గోవింద్ రాజ్ అగ్రవాల్, లోకేష్ పిట్టి, శ్యామ్ అగ్రవాల్, సురేష్ మోడీ, సునీల్ భూత్, సునీల్ కుమార్ సంఘీ ముందుగా మహారాజ్ శ్రీ అగ్రసేన్ జీకి పూజా అర్చనలు నిర్వహించారు. అనంతరం రక్తదాన కార్యక్రమం ఈ సందర్భంగా అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా , మంత్రి వికాస్ కేశన్ హాజరై, రక్తవీరులైన రక్తదాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ రక్తదాన సర్టిఫికెట్లు అందజేశారు.

వారు తమ ప్రసంగంలో నేటి ఆరోగ్య సమస్యల కాలంలో రక్తదాన ప్రాముఖ్యతను వివరించి, అత్తాపూర్ శాఖను ప్రశంసిస్తూ ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రవాల్ సమాజ్ తెలంగాణ పూర్వ అధ్యక్షులు మనీష్ అగ్రవాల్, రాకేష్ జాలన్, ఆశిష్ దోచానియా, రాజేంద్ర జాలన్ తదితరులు హాజరయ్యారు. శిబిరంలో మొత్తం 54 యూనిట్ల రక్తం సేకరించారు. రక్తదాతల్లో నారి శక్తి , అభిషేక్ అగ్రవాల్ ప్రయత్నాల వల్ల బెంగాలీ ఫ్రెండ్స్ అసోసియేషన్, బంజారా హిల్స్ నుంచి ప్రత్యేక సహకారం లభించింది. శిబిరం ప్రారంభం నుంచి ముగింపు వరకు జలపాన ఏర్పాట్లు చేయబడ్డాయి. బీబీ ఆర్ బ్లడ్ బ్యాంక్ అత్తాపూర్ శాఖకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రోత్సాహక పత్రం అందజేసింది. శిబిరం ముగింపులో మంత్రి అశోక్ జాలన్ రక్తదాతలు, శ్రమదాతలు, కార్యకర్తలు, సభ్యులు, ఆర్థిక సహకారదాతలకు ధన్యవాదాలు తెలిపారు.

# కదులుతున్న సింగరేణి డొంక




హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో సింగరేణి బొగ్గు గనుల కేటాయింపు వ్యవహారం ఇప్పుడు ఒక పెద్ద కుదుపుకు కారణమైంది. తెలంగాణ రాజకీయాల్లో సింగరేణి కాలరీస్ చుట్టూ ముసురుకున్న అవినీతి ఆరోపణలు పెను దుమారం రేపుతున్నాయి. సింగరేణిలో జరుగుతున్న టెండర్ల ప్రక్రియలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని, ఈ మొత్తం వ్యవహారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూత్రధారి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కుంభకోణంలో ప్రధానంగా 'సైట్ విజిట్ సర్టిఫికెట్' అనే కొత్త నిబంధనను హరీశ్ రావు ఎండగట్టారు. గతంలో లేని విధంగా, కేవలం తమకు కావలసిన కాంట్రాక్టర్లకు పనులు కట్టబెట్టేందుకే ఈ నిబంధనను తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు. జనవరి 2025లో భూపాలపల్లి పనుల కోసం జారీ చేసిన టెండర్లలో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేదని, అప్పుడు అంచనా వ్యయం కంటే 7 శాతం తక్కువకే టెండర్లు ఖరారయ్యాయని ఆయన గుర్తు చేశారు. మూడు నెలల వ్యవధిలోనే, అంటే మే 2025లో నిబంధనలను మార్చి కొత్త టెండర్లు జారీ చేయడంలోని అంతరార్థం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ మార్పుల వల్ల పోటీ తగ్గి, సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డికి చెందిన 'శోధా కన్స్ట్రక్షన్స్' లబ్ధి పొందిందని హరీశ్ రావు స్పష్టం చేశారు. నైనీ బ్లాక్ టెండర్లను ప్రభుత్వం రద్దు చేయడమే అక్కడ అక్రమాలు జరిగాయనడానికి నిలువెత్తు నిదర్శనమని హరీశ్ రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితులైన వారికే కాంట్రాక్టులు దక్కేలా నిబంధనలను తుంగలో తొక్కారని విమర్శించారు. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన మూడు ప్రధాన అంశాలను ఆయన లేవనెత్తారు. ఈ కుంభకోణానికి బాధ్యులు ఎవరు?, దీని వల్ల సింగరేణికి, ప్రభుత్వానికి జరిగిన నష్టం ఎంత?, ఈ వ్యవహారంలో వ్యక్తిగతంగా లబ్ధి పొందిన వారెవరు? లాంటి అంశాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ నిర్వహణ బాధ్యతలను ఒక ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందన్న ఆరోపణలు, చివరకు విచారణ డిమాండ్ల దాకా వెళ్లాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య ఈ అంశంపై మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ఒడిశాలో సింగరేణికి కేటాయించిన నైని బొగ్గు గని తవ్వకాల కోసం పిలిచిన టెండర్లలో నిబంధనలను ఒకరికి అనుకూలంగా మార్చారనేది ప్రధాన ఆరోపణ. ముఖ్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఒక ప్రముఖ మీడియా సంస్థ అధిపతి అల్లుడికి చెందిన సంస్థకు ఈ కాంట్రాక్ట్ దక్కేలా చేస్తున్నారని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. 'సైట్ విజిట్' నిబంధనను సాకుగా చూపి అర్హత ఉన్న సంస్థలను తప్పించారని విపక్షాలు ఆరోపించాయి ఈ ఆరోపణలు వెల్లువెత్తిన వెంటనే అప్రమత్తమైన భట్టి విక్రమార్క, ప్రభుత్వంపై ఎటువంటి మచ్చ పడకూడదనే ఉద్దేశంతో ఆ టెండర్లను రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. తాజాగా మీడియా ముందుకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బీఆర్ఎస్ విమర్శలపై ధీటుగా స్పందించారు. కేవలం తాజా టెండర్లే కాకుండా, 2014 నుంచి సింగరేణిలో జరిగిన బొగ్గు గనుల కేటాయింపులన్నింటిపై విచారణ జరిపించేందుకు తాము సిద్ధమని ప్రకటించారు. "దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి హరీశ్ రావు లేఖ రాయాల్సిన అవసరం లేదు. మాకు లేఖ రాస్తే చాలు, గత పదేళ్లలో జరిగిన ప్రతి వ్యవహారంపై సమగ్ర విచారణ చేయిస్తాం" అని భట్టి సవాల్ విసిరారు. ఈ వివాదంలో ప్రధానంగా వినిపిస్తున్న పేరు సృజన్ రెడ్డి. ఆయనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధం ఉందని బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను భట్టి తీవ్రంగా ఖండించారు. సృజన్ రెడ్డికి, రేవంత్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, అసలు వాస్తవాలను బయటపెట్టారు. సృజన్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అల్లుడని భట్టి వెల్లడించారు. ఆయన ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నారని, సొంత పార్టీ నేత అల్లుడిపైనే బీఆర్ఎస్ బురద జల్లడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. టెండర్లలో అక్రమాలకు తావిచ్చేలా ఉన్న 'సైట్ విజిట్' నిబంధనపై భట్టి క్లారిటీ ఇచ్చారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తెచ్చింది కాదని భట్టి పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాం నుంచే ఈ నిబంధన అమల్లో ఉందని, గతంలో జరిగిన కేటాయింపుల్లోనూ ఇదే పద్ధతి అనుసరించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి బొగ్గు గనుల వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక టెండర్ రద్దుతో ముగిసిపోయేలా కనిపించడం లేదు. 2014 నుంచి జరిగిన కేటాయింపులపై విచారణకు ప్రభుత్వం సిద్ధమనడం ద్వారా బంతిని ఇప్పుడు బీఆర్ఎస్ కోర్టులోకి నెట్టింది. ఒకవేళ విచారణ జరిగితే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఒప్పందాలలోని లోపాలు కూడా బయటపడే అవకాశం ఉంది. మొత్తానికి, సింగరేణి బొగ్గు గనుల సెగ తెలంగాణ రాజకీయాలను మరింత వేడెక్కించబోతోంది. కేవలం టెండర్ల అక్రమాలే కాకుండా, సింగరేణి కార్మికులకు చెల్లించాల్సిన బోనస్ విషయంలో కూడా ప్రభుత్వం మోసానికి పాల్పడిందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. సింగరేణికి సుమారు రూ. 6,900 కోట్ల లాభాలు వచ్చినప్పటికీ, ఆ లెక్కలను ప్రభుత్వం దాచిపెట్టిందని ఆరోపించారు. లాభాలను తక్కువ చేసి చూపడం ద్వారా కార్మికులకు దక్కాల్సిన బోనస్ను కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గించిందని ఆయన విమర్శించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం, ఇంత పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వస్తున్నా ఎందుకు మౌనంగా ఉందని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు ఒకరికొకరు సహకరించుకుంటూ సింగరేణిని ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు వెంటనే స్పందించాలని, అప్పుడే నిజానిజాలు బయటకు వస్తాయని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసలు విషయాలను పక్కన పెట్టి, సంబంధం లేని పత్రాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' పేరుతో జారీ చేసిన అన్ని టెండర్లను రద్దు చేయాలని, తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని ఆయన పట్టుబట్టారు.

# ఇక తగ్గనున్న రిజిస్ట్రేషన్ కష్టాలు

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం వాహన రిజిస్ట్రేషన్ విధానంలో కొత్త పద్ధతి అమలులోకి తెచ్చింది. ఇటు వాహనదారులకు, అటు రవాణా అధికారులకు ఇద్దరికీ మేలు జరిగేలా నూతన విధానం నుంచి అమలులోకి వచ్చింది. వాహనం కొన్న చోటే రిజిస్ట్రేషన్ చేసే విధానం ప్రవేశపెట్టింది. మాదాపూర్ రవాణా కార్యాలయంలో నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. దీంతో రాష్ట్రమంతా అమలులోకి తెచ్చింది. కొత్త వాహనాలు కొనుగోలు చేస్తే ఇకపై ఆర్టీవో కార్యాలయాల్లో క్యూలు, చక్కరలు అవసరం లేదు. డీలర్లు ఫొటోలు, డాక్యుమెంట్లు ఆన్లైన్లో సమర్పించి నంబర్ కేటాయిస్తారు. డీలర్లు ఇన్వాయిస్, బీమా, చిరునామా ధ్రువీకరణ, వాహన చిత్రాలు అప్లోడ్ చేస్తారు. అధికారులు డిజిటల్ పరిశీలన తర్వాత ఆమోదం ఇస్తారు. ఆర్సీ కార్డు చిరునామాకు పోస్ట్ అవుతుంది. అవసరమైతే షోరూమ్లో తనిఖీ జరుగుతుంది. అయితే కొత్త విధానం ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలకు మాత్రమే. వాణిజ్య వాహనాలు ఆర్టీవోలోనే చేసుకోవాలి. ఆర్టీవోలో స్లాట్ బుకింగ్, వేచి ఉండటం ముగిసిపోతుంది. కొనుగోలు రోజు సాయంత్రానికి రిజిస్ట్రేషన్ పూర్తి. పట్టణ ప్రజలకు మార్గదర్శకం. డిజిటల్ పారదర్శకత పెరుగుతుంది, అక్రమాలు, బ్రోకర్ వ్యవస్థ తగ్గుతుంది. ఈ వ్యవస్థ వాహన డీలర్లను బలోపేతం చేస్తుంది. వినియోగదారుల అనుభవం మెరుగవుతుంది. రాష్ట్రవ్యాప్త అమలుతో ట్రాఫిక్, కార్యాచరణ సమస్యలు తగ్గుతాయి. తెలంగాణ సంయుక్త రవాణా కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన నూతన విధానాన్ని ప్రారంభించారు. ఈ విధానం వల్ల వినియోగదారులకు సమయం ఆదా అవుతుంది. రిజిస్ట్రేషన్ కోసం రవాణా కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. వాహనం అమ్మిన డీలర్ శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేస్తారు. రవాణా శాఖ అధికారులు ఆన్లైన్లో పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటారు. ఉదయం వాహనం కొనుగోలు చేస్తే.. సాయంత్రానికి శాశ్వత రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. ఒకవేళ ఆ వాహనాన్ని సాయంత్రం కొనుగోలు చేస్తే.. రిజిస్ట్రేషన్ మాత్రం మరుసటి రోజు పూర్తవుతుంది.

# మలుపులు తిరుగుతున్న సజ్జనార్ వర్సెస్ ప్రవీణ్





హైదరాబాద్ : ఒకప్పుడు రాజకీయ నాయకుల మధ్య విభేదాలు ఉండేవి. రాజకీయ నాయకులు మాత్రమే సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకునేవారు. కానీ, ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతిపక్ష నాయకులు వర్సెస్ అధికారులు అన్నట్టుగా పరిస్థితి రూపాంతరం చెందింది. భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానంగా కొంతమంది పోలీసు అధికారులను టార్గెట్ చేసేవారు.. వారిని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేసేవారు. అప్పట్లో ఈ తరహా విమర్శలు కాంగ్రెస్ పార్టీ నేతల నుంచి ఎదుర్కొన్న వారిలో పురపాలక శాఖను పర్యవేక్షించిన అరవింద్ కుమార్, అప్పటి చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్, ఇంకా కొంతమంది అధికారులు ఉన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. భారత రాష్ట్ర సమితి ప్రతిపక్షంలో ఉంది. ఈ నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అధికార పార్టీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ దర్యాప్తు బృందం ఇప్పటికే హరీష్ రావు,కేటీఆర్కు నోటీసులు అందించింది. వారిని విచారించింది. కేటీఆర్, హరీష్ రావు ను ప్రత్యేక దర్యాప్తు బృందం విచారించిన నేపథ్యంలో తెరపైకి గులాబీ పార్టీ నేతలు వచ్చారు. ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులను విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందానికి సజ్జనార్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సజ్జనార్ ను ఉద్దేశించి గులాబీ పార్టీ కీలక నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన విమర్శలు చేశారు. "ఆరోజు నోటుకు ఓటు కేసులో సజ్జనార్ అధికార దుర్వినియోగం చేశాడని కేసులు.. ఇప్పుడు అదే సజ్జనార్ ఈ కేసు విచారణ చేస్తా అంటున్నాడు. ప్రజా ప్రతినిధులను ఇబ్బంది పెట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందానికి సజ్జనార్ చీఫ్ గా ఉన్నాడు. సజ్జనార్ సిట్ ను లీడ్ చేసి, ఈ వ్యవహారాన్ని విచారించే నైతిక అర్హత లేదు. రేవంత్ రెడ్డి ఓటుకు నోటు దొంగగా అరెస్టు అయినప్పుడు ఎస్ ఐ జీ సజ్జనార్ ఉన్నాడు. ఇంటెలిజెన్స్ చీఫ్ గా ప్రస్తుత డిజిపి శివధర్ రెడ్డి ఉన్నాడు. ఆనాడు ఈ సజ్జ నార్ ఇంకా కొంతమంది అధికారులు ఫోన్ లు ట్యాప్ చేసారని ఏపీ లో కేసులు ఉన్నాయని" ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ ఆరోపణలు చేసిన నేపథ్యంలో సజ్జనార్ నోటీసులు పంపించారు. " నాపై ఎక్కడ ఏడు కేసులు ఉన్నాయో.. పోలీస్ స్టేషన్ వివరాలు, నమోదైన కేసులకు సంబంధించిన వివరాలు ఇవ్వకపోతే క్రిమినల్ చర్యలు తప్పవని'' సజ్జ నార్ నోటీసులు అందించారు. దీంతో ఇప్పటిదాకా రేవంత్ వర్సెస్ బీ ఆర్ ఎస్ అన్నట్టుగా సాగిన ఫోన్ ట్యాపింగ్ కేసు ఒక్కసారిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వర్సెస్ సజ్జనార్ అన్నట్టుగా మారిపోయింది.

# 8 శతాబ్దాల చరిత్ర... సమ్మక్క సారక్క జాతర

వరంగల్ : తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల మేడారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జాతీయ మీడియాలో మార్మోగుతూ ఉంటుంది. అంతర్జాతీయ మీడియాలోనూ స్థానం సంపాదించుకుంటూ ఉంటుంది. ఇంతటి చరిత్ర.. ఇంతటి ఘన కీర్తి వెనక చాలా చరిత్ర ఉంది. ఈ చరిత్ర తెలుసుకోవాలంటే ఒక ఎనిమిది శతాబ్దాలు వెనక్కి వెళ్లాలి. సమ్మక్క జాతర 8 శతాబ్దాల క్రితం నుంచే మొదలైంది. ఆదివాసులకు ఆరాధ్య దైవంగా సమ్మక్క సారలమ్మ నిలవడం అప్పుడే ప్రారంభమైంది. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, నాగులమ్మ, జంపన్నకు ఎటువంటి రూపాలు ఉండవు. కేవలం గద్దెల రూపంలోనే వీరికి పూజలు జరుగుతూ ఉంటాయి.. ఒకప్పుడు ఆదివాసీ దేవతల గద్దెలు ఇనుప గ్రిల్స్ మధ్య, వెదురు బొంగుల రూపంలో ఉండేవి. అయితే ఇప్పుడు ప్రభుత్వం ఆ వనదేవతల గద్దెలను పునర్ నిర్మించింది. అప్పట్లో సమ్మక్క సారలమ్మ కు మాత్రమే ఈ గద్దెలు ఉండేవి. అనంతరం భక్తుల రాక పెరుగుతున్న నేపథ్యంలో ఆలయానికి సరికొత్త రూపం తీసుకొచ్చారు. సమ్మక్క, సారలమ్మకు దక్షిణం వైపు చిన్న గద్దెల రూపంలో పగిడిద్దరాజు, గోవిందరాజులు ఉండేవారు. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఈ గద్దెలు ఉన్న ప్రాంతాన్ని విస్తరించింది. గతంలో గద్దెలు ఉన్న విస్తీర్ణంలో కేవలం 2500 మంది భక్తులు మాత్రమే ఉండడానికి అవకాశం ఉండేది. ఇప్పుడు గద్దెలను విస్తరించిన తర్వాత 9,000 మంది దాకా భక్తులు ఉండడానికి అవకాశం ఏర్పడింది. దీనికి తోడు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను ఒకే వరుసలోకి తీసుకొచ్చాడు. ముందుగా భక్తులు నాగులమ్మ గద్దె వద్ద పూజలు చేస్తారు. ఆ తర్వాత వరుసగా సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకుంటారు. భక్తుల మొక్కులు చెల్లించుకుని సాఫీగా బయటికి వెళ్లే విధంగా ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. వరదేవతల చుట్టూ గ్రానైట్ రాతితో నిర్మాణాలను రూపొందించింది. అంతేకాకుండా, సమ్మక్క వంశ చరిత్ర తెలిసే విధంగా గ్రానైట్ రాతి మీద తోరణాలు ఏర్పాటు చేసింది. నాలుగు గద్దెల చుట్టూ 32 గ్రానైట్ స్తంభాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. వాటి మీద ఆదివాసి సంస్కృతి, ఆచారాలు తెలిపే విధంగా చిహ్నాలు రూపొందించింది. ఈ స్తంభాల మీద సుమారు 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించిన ఏడు వేలకు పైగా శిల్పాలను రూపొందించారు. సమ్మక్కతోపాటుగా మిగతా ఆదివాసీల గోత్రాలను.. వారి వ్యవహారాలను చిత్రాలుగా రూపొందించారు. రాతి స్తంభాల మధ్య గతంలో వెదురు బొంగుల రూపంలో ఉన్న అమ్మవార్ల ప్రధాన రూపాలను యధావిధి గానే ఉంచారు.. సూర్యచంద్రులు, నెలవంక, త్రిశూలం, బండి చక్రాలు, కంకవనం, నిలువు గీతలు వంటి వాటిని రాతి స్తంభాల మీద చెక్కారు

గొట్టు గోత్రాలు ఎలా ఉన్నాయి అంటే

సారలమ్మ వంశానిది మూడవ గొట్టు. ఈమె వంశవృక్షం ఇప్ప. పూజిత వృక్షం కస్సు.

పగిడిద్దరాజు,గోవిందరాజునాలుగవ గొట్టు గోత్రానికి చెందినవారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం

## టీ ఆర్ పీ జిల్లా అధ్యక్షులు రవి

జయశంకర్ భూపాలపల్లి : రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) తరఫున పూర్తి స్థాయిలో పోటీ చేస్తామని పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ విలేకరుల సమావేశంలో ప్రకటించారు. గత పాలకులైన టిఆర్ఎస్ మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయని ఆరోపించారు.

ఎన్నికలు సమీపించగానే ప్రజలను మభ్యపెట్టేందుకు మళ్లీ దొంగ హామీలతో ముందుకు వస్తున్నారని విమర్శించారు. కావున ప్రజలు కాంగ్రెస్ గానీ, టిఆర్ఎస్ గానీ ఈ రెండు పార్టీలను నమ్మవద్దని పిలుపునిచ్చారు. భూపాలపల్లిలో మెజారిటీగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు టిఆర్పి పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని, తీన్మార్ మల్లన్న నాయకత్వంలోనే భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. సామాన్యుడు కూడా కౌన్సిలర్గా పోటీ చేయగలిగే విధంగా టిఆర్పి పార్టీ అవకాశం కల్పిస్తుందని అన్నారు. ఇకపై ఆశావాహులు కాంగ్రెస్, టిఆర్ఎస్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, బీసీల, ఎస్సీల, ఎస్టీల, మైనారిటీల హక్కుల కోసం ఏర్పడిన టిఆర్పి పార్టీ మీ అందరినీ ఆహ్వానిస్తోందని తెలిపారు.

భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా పార్టీ మేనిఫెస్టో రూపొందించబడుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం భూపాలపల్లి మున్సిపాలిటీ దయనీయ స్థితిలో ఉందని, మళ్లీ పాత పాలకుల చేతికి అధికారాన్ని అప్పగిస్తే అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందని హెచ్చరించారు. కావున విజ్ఞులైన ప్రజలు టిఆర్పి పార్టీని ఆదరించాలని, ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు నేరుగా తనను సంప్రదించాలని రవి పటేల్ కోరారు.

# క్రాస్ రోడ్స్‌లో జగన్



విజయవాడ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కోటరీ రగడ ఇప్పుడు బహిరంగ చర్చకు వచ్చేసింది. పార్టీ ఆవిర్భావం నుండి జగన్ వెన్నంటే ఉండి, 2019 విజయపథంలో కీలక పాత్ర పోషించిన విజయసాయిరెడ్డి, ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి, జగన్‌కు దూరమయ్యారు. కానీ తాను జగన్ కోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన సంకేతాలు పంపుతున్నారు. కాకపోతే ప్రస్తుతం ఉన్న సజ్జల కోటరీని బయటకు పంపాలంటున్నారు. దీంతో జగన్ కు ఇప్పుడు కొత్త ఆలోచనలు వచ్చే అవకాశం ఉంది. ఒకప్పుడు జగన్ 'ఏ-2'గా, పార్టీకి వెన్నెముకగా భావించిన విజయసాయిరెడ్డి ఇప్పుడు దూరమయ్యారు. అయితే తాను జగన్‌కు దూరం కాలేదని, తనను జగన్ నుండి ప్రస్తుతం ఉన్న కోటరీ సభ్యులే దూరం చేశారని ఆయన బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి సహా ప్రస్తుతం జగన్ చుట్టూ ఉన్న వారికి కనీస రాజకీయ పరిజ్ఞానం లేదని, వారు జగన్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించడం పార్టీలో ఉన్న తీవ్ర విభేదాలను సూచిస్తోంది. తనను తిరిగి పార్టీ బాధ్యతల్లోకి తీసుకుంటే కూటమిని విడగొట్టి, జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెడతానని ఆయన చేస్తున్న ప్రకటన వైసీపీ శ్రేణుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.వైసీపీ క్షేత్రస్థాయి క్యాడర్‌లో విజయసాయిరెడ్డి పట్ల సానుకూలత కనిపిస్తోంది. 2019 ఎన్నికల సమయంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి, బూత్ స్థాయి వరకు యంత్రాంగాన్ని నడిపించిన ఘనత విజయసాయిరెడ్డిదేనని మెజారిటీ కార్యకర్తలు నమ్ముతున్నారు. అదే సమయంలో 2024 ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయానికి సజ్జల రామకృష్ణారెడ్డి

## సజ్జల వైపా.. విజయసాయి వైపా..

నేతృత్వంలోని కోటరీ అనుసరించిన అతి విశ్వాసం, కార్యకర్తలకు నేతలను దూరం చేసిన తీరే కారణమని క్యాడర్ బలంగా విశ్వసిస్తోంది. క్షేత్రస్థాయి పరిస్థితులను జగన్ దృష్టికి వెళ్లకుండా అడ్డుకున్నారనే అపవాదు సజ్జల కోటరీపై బలంగా పడింది.ప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డి ఒక కీలకమైన కూడలిలో ఉన్నారు. ఆయన ముందు ప్రధానంగా రెండు మార్గాలు కనిపిస్తున్నాయి: ఒకటి, గడిచిన ఐదేళ్లుగా తన వెన్నంటే ఉండి, పార్టీ విధానాలను నడిపించిన సజ్జల. ప్రస్తుత కోటరీనే నమ్ముకుని ముందుకు సాగడం. రెండు, పాత మిత్రుడిని, వ్యూహకర్తను విశ్వసించి విజయసాయిరెడ్డికి మళ్లీ పగ్గాలు అప్పగించడం. అయితే, జగన్ సాధారణంగా తాను నమ్మిన వారిని వదులుకోవడానికి ఇష్టపడరని, కానీ ఇప్పుడు పార్టీ ఉనికికే ప్రమాదం ఏర్పడిన తరుణంలో ఆయన తన పంథాను మార్చుకుంటారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.విజయసాయిరెడ్డి ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులతో వ్యక్తిగత సంబంధాలను కలిగి ఉన్నారు. ఆయనను పక్కన పెట్టడం వల్ల ఉత్తరాంధ్రతో పాటు పలు జిల్లాల్లో పార్టీ పట్టు కోల్పోయిందనే వాదన ఉంది. మరోవైపు, సజ్జల రామకృష్ణారెడ్డి అన్ని విభాగాలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేసినప్పటికీ, అది కేవలం పాలనాపరమైన సలహాలకే పరిమితమైందని, రాజకీయ వ్యూహాల్లో ఆయన విఫలమయ్యారని పార్టీలోని ఒక వర్గం భావిస్తోంది. ఇప్పుడు విజయసాయిరెడ్డి నేరుగా సవాల్ విసురుతున్నందున జగన్ ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అత్యంత పటిష్టంగా ఉంది. ఇటువంటి బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవాలంటే కేవలం సామాజిక సమీకరణాలు మాత్రమే సరిపోవని, రాజకీయంగా చీలికలు తెచ్చే పక్కా వ్యూహాలు అవసరమని విజయసాయిరెడ్డి అభిప్రాయపడుతున్నారు. ఆయనకు ఉన్న పాత నెట్‌వర్క్, రాజకీయ చాణక్యం ఇప్పుడు పార్టీకి అవసరమని క్యాడర్ కోరుకుంటోంది. జగన్ తన కోటరీని ప్రక్షాళన చేయకుండా కేవలం ప్రజల్లోకి వెళ్తే ఫలితం ఉండదని, లోపల వ్యవస్థను మార్చాలని కోరుకుంటున్నారు. రాబోయే రోజుల్లో జగన్ కోటరీలో మార్పులు జరిగే అవకాశాలను కొట్టిపారేయలేం. ఒకవేళ విజయసాయిరెడ్డిని జగన్ ఆహ్వానిస్తే సజ్జల కోటరీ బయటకు పోవాల్సి ఉంటుంది. జగన్ ఇప్పటికీ మౌనంగానే ఉంటూ పరిణామాలు గమనిస్తున్నారు. విజయసాయిరెడ్డి చేస్తున్న ప్రతిపాదన జగన్ హృదయాన్ని గెలుచుకుంటుందా లేక కోటరీ గోడలకు తగిలి వెనక్కి వస్తుందా అనేది వేచి చూడాలి.

# గీతం చుట్టూ వివాదం

విశాఖపట్నం : విశాఖపట్నంలోని గీతం విద్యా సంస్థలకు సంబంధించిన భూముల క్రమబద్ధీకరణ అంశం ప్రస్తుతం రాజకీయంగా, జనవరి 30, 2026న జరగనున్న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని అజెండాలో చేర్చడం వివాదానికి దారితీసింది. అది అప్పనంగా భూములు కట్టబెట్టడమేనని వైసీపీ సహా కొంత మంది సామాజికవేత్తలు ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఇవి తమకు గతంలో కేటాయించినవేనని గీతం అంటోంది. సుమారు 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని క్రమబద్ధీకరించాలని జీవీఎంసీ ప్రతిపాదించింది. విశాఖలోని అత్యంత ఖరీదైన రుషికొండ, ఎండాడ గ్రామాల్లోని సర్వే నంబర్లు 17/1, 17/28 వంటి చోట్ల ఈ భూములు ఉన్నాయి. గీతం సంస్థ 1980లో స్థాపించబడింది. అప్పటి నుంచి వివిధ దశల్లో ప్రభుత్వం కేటాయించిన భూములతో పాటు, మరికొంత భూమిని సంస్థ తన అధీనంలో ఉంచుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. సుమారు 4 దశాబ్దాలుగా ఈ భూములు ఆ సంస్థ అధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భూముల చుట్టూ ఉన్న వివాదం ప్రధానంగా మూడు అంశాలపై ఆధారపడి ఉంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో, గీతం సంస్థ సుమారు 40 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని ఆక్రమించిందని ఆరోపిస్తూ రెవెన్యూ అధికారులు కొన్ని ప్రహరీ గోడలను కూల్చివేసి, భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఆ భూములకు కంచె వేసి ప్రభుత్వ భూమి అని బోర్డులు కూడా పెట్టారు. అక్కడ ప్రస్తుత భూముల విలువ భారీగా పెరిగింది. విలువైన భూమిని ఒక ప్రైవేట్ సంస్థకు తక్కువ ధరకే లేదా ఉచితంగా క్రమబద్ధీకరించడంపై మాజీ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ వంటి మేధావులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, విద్యా సంస్థల అవసరాల దృష్ట్యా ఈ భూములను క్రమబద్ధీకరించాలని భావిస్తోంది. దీనిని జీవీఎంసీ కౌన్సిల్ అజెండాలో 15వ అంశంగా చేర్చారు. కౌన్సిల్ ఆమోదం పొందితే, ప్రభుత్వం నిర్ణయించిన క్రమబద్ధీకరణ ఫీజు చెల్లించి గీతం సంస్థ ఈ భూములను అధికారికంగా పొందవచ్చు.గీతం విద్యాసంస్థల యాజమాన్యం తమపై వస్తున్న ఆక్రమణ ఆరోపణలను మొదటి నుంచి ఖండిస్తూనే ఉంది. సంస్థ ప్రతినిధుల ప్రకారం, గీతం క్యాంపస్ ఉన్న భూమిలో మెజారిటీ భాగం 1980వ దశకంలో అప్పటి ప్రభుత్వం నుంచి అధికారికంగా కేటాయించింది. విద్యాసంస్థల విస్తరణ కోసం అప్పట్లో భూములను ప్రభుత్వం కేటాయించిందని, తాము నిబంధనలకు విరుద్ధంగా ఏదీ నిర్మించలేదని వారు వాదిస్తున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించినప్పుడు, గీతం యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. ఆ భూములకు సంబంధించి తమ వద్ద తగిన పత్రాలు ఉన్నాయని వారు కోర్టుకు సమర్పించారు. అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని వారు వాదించారు. గీతం ఒక లాభాపేక్ష లేని విద్యాసంస్థగా, వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తోందని వారి వాదన. క్యాంపస్‌లో ఉన్న ఖాళీ స్థలాలు లేదా వివాదాస్పదంగా మారిన భూములు కూడా క్రీడా మైదానాలుగా, విద్యా సంబంధిత సౌకర్యాల కోసమే వాడుతున్నామని వారు చెబుతున్నారు. దశాబ్దాల కాలంగా సంస్థ అధీనంలో ఉన్న భూములను ఇప్పుడు ఆక్రమణలుగా పరిగణించడం సరికాదని వారి అభిప్రాయం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైనా సాంకేతిక కారణాల వల్ల భూమి కేటాయింపులో లోపాలు ఉంటే, ప్రస్తుత ప్రభుత్వ జీవోల ప్రకారం నిర్ణీత రుసుము చెల్లించి ఆ భూములను క్రమబద్ధీకరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని సంస్థ గతంలోనే సూచించింది. గీతం సంస్థ వాదన ప్రకారం, వారు ఏ భూమినీ ఉద్దేశపూర్వకంగా ఆక్రమించలేదు. 40 ఏళ్లుగా విద్యా సేవలు అందిస్తున్న సంస్థపై రాజకీయ కారణాలతోనే ఆరోపణలు వస్తున్నాయని, చట్టపరంగా తమకు హక్కులు ఉన్నాయని వారంటున్నారు. గీతం యాజమాన్యం రాజకీయ కుటుంబం. ప్రస్తుత విశాఖ ఎంపీగా ఉన్న భరత్ విద్యాసంస్థ వ్యవహారాలు చూస్తున్నారు. మాజీ ఎంపీ ఎంవీవీఎస్ మూర్తి మనవడు భరత్. ఆయన బాలకృష్ణ అల్లుడు కూడా. అంటే సీఎం చంద్రబాబుకు సమీప బంధువే. రాజకీయ కుటుంబం కావడంతో ఈ వ్యవహారంపై మరిన్ని ఆరోపణలు వస్తున్నాయి. ఆ భూములు దశాబ్దాలుగా విద్యా సంస్థ అవసరాలకు వాడుతున్నామని ఆ విషయం ఎక్కడా బయటకు రాకుండా ఆరోపణలు చేస్తున్నారని భరత్ వర్గీయులు అంటున్నారు. మొత్తానికి ఈ వివాదం రాజకీయ మలుపులు తిరగడం ఖాయంగా కనిపిస్తోంది.

# లోకల్ పోల్స్‌కు జనసేన ప్లాన్

కాకినాడ : పార్టీ పెట్టినప్పటి నుంచి పవన్ స్ట్రాంగ్ ఓ నమ్మకం మీదే ఉంటూ వస్తున్నారు. 20 ఏళ్ల పోరాడదానికి కూడా సిద్ధం. కానీ పవన్ వి స్టెప్ ఇన్..పాతుకు పోతామంటూ చెప్పుకొచ్చారు. ఎవరి మీదో ఆధారపడి..ఏ పార్టీ నుంచో లీడర్లు వస్తారని..ఆశపడట్లేదు. నాయకులు ఎక్కడి నుంచో రారు. కార్యకర్తలనే లీడర్లుగా తీర్చిదిద్దుతామంటున్నారు.ఇదే విషయంపై గత కొన్ని రోజులుగా సీరియస్ ఫోకస్ పెట్టారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే పనిలో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం 21 అసెంబ్లీ, ఇద్దరు ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్సీలు, ముగ్గురు మంత్రులు, పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో బలంగా ఉన్న పార్టీని రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేయాలని ఫిక్స్ అయిపోయారు. కూటమిలో భాగస్వామ్యంగా ఉంటూనే సొంతంగా బలపడేందుకు వ్యూహ రచన చేస్తున్నారు.అధికారం, విపక్షం అన్న తేడా లేకుండా.. రోల్ ఏదైనా పది కాలాల పాటు పార్టీ నిలబడాలని కలలు కంటున్నారు పవన్. ఇందుకోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ పటిష్టతపై ఫోకస్ పెట్టి..పార్టీ కమిటీలు నియామక ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించారు. మార్చి 14న జనసేన ఆవిర్భావ దినోత్సవం నాటికి కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలని డెడ్ లైన్ పెట్టారు.పార్టీలో జరుగుతున్న కొన్ని అంతర్గత సంఘటనలపైనా పవన్ దృష్టి పెట్టారట. వీటిపై తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై జనసేన నేతలతో ఇటీవలే పవన్ సమావేశం నిర్వహించారు. కొందరు పార్టీ నేతల చుట్టూ ఉన్న వివాదాలు ఆర్థిక, వ్యక్తిగత ఘర్షణలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత, కుల విభేదాలు, వివాహేతర సంబంధాల విషయంలో జరుగుతున్న గొడవలపై పవన్ ఆరా తీసినట్లు ఇన్‌సైడ్ టాక్.అలాంటివన్నీ వ్యక్తిగత అంశాలుగా ఆలోచించవద్దు మాడాలని..పార్టీ పరంగా వారిపై యాక్షన్ తీసుకోవాలని ముఖ్య నేతలకు సూచించారు పవన్. అయితే ఇలాంటివన్నీ పార్టీకి ఆపాదించే కుట్ర జరుగుతుందని అలాంటి వాటిని తిప్పికొట్టాలని పార్టీ నేతలకు సూచిస్తున్నారు పవన్. అయితే పవన్ ఇంతలా పార్టీపై ఫుల్ ఫోకస్ పెట్టడానికి ప్రధాన కారణం స్థానిక సంస్థల ఎన్నికలే అంటున్నారు నేతలు.సార్వత్రిక ఎన్నికల్లో 21 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలు మాత్రమే తీసుకున్న పవన్..స్థానిక సంస్థల ఎన్నికల్లో..మెజార్టీ స్థానాలు తీసుకుని పట్టు సాధించేలా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారట. కూటమిలో భాగంగా జనసేనకు బలం ఉన్నచోట్ల ఎక్కువ స్థానాల్లో పోటీ చేసే యోచనలో ఉన్నారట. మార్పులేపు పార్టీ నిర్మాణం పూర్తి చేసి..స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలనేది పవన్ ఆలోచనగా చెబుతున్నారు.పాలిటిక్స్ ఈజ్ ఆల్‌వేస్ డైనమిక్స్. రాజకీయాలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. ఎప్పటికప్పుడు పరిస్థితులను బట్టి మారుతూనే ఉంటాయ్. పాలిటిక్స్ ఎప్పుడు ఎలా ఉంటాయో ఎవరు చెప్పలేని పరిస్థితి. పైగా ప్రజెంట్ పాలిటిక్స్ అయితే వెరీ డిఫరెంట్. ఇవాళ ఓ పార్టీలో ఉన్న నేత రేపు ఏ పార్టీలో ప్రత్యక్షం అవుతారో..ఎందుకు పార్టీ మారుతారో అంతుకులే అర్థం కాని పొలిటికల్ సినారియో ఈనాటిది. రాజకీయం అంటే అవసరాలు, ఇచ్చిపుచ్చుకోవడాలు అన్నట్లుగా మారిపోయిన సిచ్యువేషన్.కానీ జనసేన పుట్టుక వేరు. అది నడుస్తున్న తీరు వేరు. ఓ లక్ష్యం కోసం..రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్తుంటారు పవన్ కళ్యాణ్. తానే రెండుచోట్ల ఓడినా..ఆయన పార్టీ ఎక్కువ రోజులు ఉండదని విమర్శలు వచ్చినా..ఆయనెక్కడా తగ్గలేదు. పదవుల కోసం ఆరాటపడలేదు. కానీ పార్టీని మాత్రం లైమ్‌లైట్‌లో ఉంచుతూ వచ్చారు.ఎందుకంటే గతంలో ఎంతోమంది పార్టీలు పెట్టి కొన్ని రోజులు పాలిటిక్స్‌లో ఉండి తిరిగి బ్యాక్ టు పెవిలియన్ అన్నవారున్నారు. కానీ పవన్ రూటు సెపరేటు. ఆయనదంత ఫ్యూచర్ ప్లాన్.అధికారం, ప్రతిపక్షం అనే మాటలు కంటే..మంచి కోసం మార్పు అనే లైన్‌లోనే పనిచేసుకుంటూ వస్తున్న సేనాని ఇప్పుడు సరికొత్త స్కెచ్ వేస్తున్నారు.జనసేన అనేది అధికారం కోసం.

# మహిళలకు బడ్జెట్ కేటాయింపులు ఎప్పుడు?

విజయవాడ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుపై మరింత దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎన్నికల సమయంలో "సూపర్ సిక్స్" హామీలతో ప్రజల ముందుకు వెళ్లిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని హామీలను ఇప్పటికే అమలు చేస్తోంది. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం , ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు మహిళలకు ప్రత్యక్షంగా లాభం చేకూరుస్తున్నాయి. అయితే ఈ హామీల్లో కీలకమైన ఆడబిడ్డ నిధి పథకం అమలుపై ఇప్పటివరకు స్పష్టత లేకపోవడంతో విమర్శలు పెరిగాయి.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల ఈ పథకం ఆలస్యం అవుతోందని ప్రభుత్వం ఇప్పటివరకు వివరణ ఇచ్చింది. అయినా కూడా ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి పెరగడం, లబ్ధిదారులైన మహిళల్లో ఆశలు ఎక్కువ కావడంతో ప్రభుత్వం ఇప్పుడు ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు ఉన్న మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఈ మొత్తాన్ని అమలు చేయాలంటే ప్రభుత్వ ఖజానాపై భారీ భారం పడనుంది. అయినా రాజకీయంగా, సామాజికంగా ఈ పథకం ప్రాధాన్యం ఎక్కువగా ఉండటంతో అమలు తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఎన్నికలు ముగిసి దాదాపు 20 నెలలు గడవడం, త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండటం కూడా ప్రభుత్వ నిర్ణయంపై ప్రభావం చూపినట్లు చెబుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచే ఆడబిడ్డ నిధిని ప్రారంభించాలన్న ఆలోచనతో ఉన్నతస్థాయి చర్చలు జరిగాయని ప్రచారం. నెలనెలా నగదు జమ చేయాలా? లేక సంవత్సరానికి ఒకసారి మొత్తంగా ఇవ్వాలా? అనే అంశాలపై అధికారులు అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం. పథకం అమలుకు అవసరమైన మార్గదర్శకాలు, అర్హతలపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలు ఈ విషయంలో కీలకంగా మారనున్నాయి. ఫిబ్రవరి 14న అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక బడ్జెట్‌తో పాటు వ్యవసాయ, ఇరిగేషన్ రంగాలకు ప్రత్యేక కేటాయింపులు ఉండనున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో సంక్షేమ కార్యక్రమాలకు కూడా పెద్దపీట వేయనున్నట్లు సమాచారం. తల్లికివందనం, అన్నదాత సుఖీభవ, ఉపాధి కల్పన వంటి హామీల అమలుపై ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తోందని మంత్రులు చెబుతున్నారు. ఆడబిడ్డ నిధిపై బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయనే నమ్మకం ప్రజల్లో పెరుగుతోంది. అయితే కేటాయింపులు చేసినా, వాస్తవంగా ఎప్పటి నుంచి అమలు చేస్తారన్నదే ఇప్పుడు ప్రధాన ఉత్కంఠ. బడ్జెట్ ప్రకటనతో ఈ సందేహాలకు తెరపడుతుందా? లేదంటే మరోసారి ఎదురుచూపులేనా? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

# ఏడాదిలో విమానాల అద్దెకే 14 కోట్లా?

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక విమానాల వినియోగంపై మరోసారి రాజకీయ చర్చ మొదలైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు ఆయన ప్రయాణాలకు సంబంధించిన ఖర్చుల గణనీయంగా పెరిగినట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా నాలుగో త్రైమాసికానికి సంబంధించిన ఖర్చుల కోసం సాధారణ పరిపాలన శాఖతాజాగా జారీ చేసిన ఉత్తర్వులు ఈ అంశాన్ని మరింత హాట్ టాపిక్‌గా మార్చాయి.నాలుగో త్రైమాసికంలో హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల అద్దెల కోసం రాష్ట్ర ఆర్థిక శాఖ రూ.13.65 కోట్లను విడుదల చేసింది. దీనికి సంబంధించిన జీవో వెలువడటంతో ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఒకప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిప్రత్యేక విమానాల ఖర్చుపై తీవ్రంగా విమర్శలు చేసిన చంద్రబాబు, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మరింత ఎక్కువగా ఖర్చు చేస్తున్నారా? అన్న ప్రశ్న రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ముఖ్యమంత్రి హోదాలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేయాల్సి ఉంటుంది. జిల్లాల మధ్య ప్రయాణాలకు హెలికాప్టర్ లేదా ప్రత్యేక విమానం వినియోగించడం తప్పు కాదన్న అభిప్రాయం కూడా ఉంది. ముఖ్యమంత్రి సమయానికి ఉండే విలువను దృష్టిలో ఉంచుకుంటే, వేగంగా ప్రయాణించాల్సిన అవసరం ఉంటుందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే వివాదానికి కారణమవుతున్నది అధికారిక పర్యటనలకన్నా, వారాంతాల్లో విజయవాడ నుంచి హైదరాబాద్ మధ్య జరిగే ప్రయాణాలే.చంద్రబాబు కుటుంబం హైదరాబాద్‌లో ఉండటంతో వీకెండ్లలో అక్కడికి వెళ్లాల్సి వస్తోంది. ఈ ప్రయాణాలకు ప్రత్యేక విమానాలను వినియోగించడంపై ప్రతిపక్షాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. విపక్ష నేతగా ఉన్న రోజుల్లో ఆయన సాధారణ పౌర విమానాల్లో ప్రయాణించేవారని, సామాన్యులతో కలిసి ప్రయాణించిన సందర్భాలు గుర్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రి అయ్యాక భద్రతా కారణాలు, సమయపరిమితులు ఉండటం సహజమే అయినా, వ్యక్తిగత అవసరాలకు అయ్యే ఖర్చుపై మరింత జాగ్రత్తగా ఉండాల్సిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారిక గణాంకాల ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల కోసం మొత్తం ఖర్చు రూ.54.63 కోట్లకు చేరింది.తొలి త్రైమాసికంలో రూ. 19.12 కోట్లు ఖర్చు కాగా, రెండో మరియు మూడో త్రైమాసికాల్లో రూ.10.92 కోట్ల చొప్పున వెచ్చించారు. తాజాగా నాలుగో త్రైమాసికానికి విడుదల చేసిన రూ.13.65 కోట్లతో మొత్తం వ్యయం రూ.54 కోట్లను దాటింది. ఈ సంఖ్యలు బయటకు రావడంతో విమర్శలు మరింత పెరిగాయి.ప్రత్యేక విమానాల వినియోగం చంద్రబాబుపై విమర్శలకు ఆయుధంగా మారింది. ఈ విషయాన్ని రాజకీయ ప్రత్యర్థులే కాదు, సొంత పార్టీ నేతలు కూడా ప్రస్తావిస్తున్నట్లు వినిపిస్తోంది. అధికారిక బాధ్యతలు, వ్యక్తిగత అవసరాల మధ్య స్పష్టమైన గీత గీయగలిగితే, ఇలాంటి విమర్శలకు తావు లేకుండా ఉంటుందన్న మాట రాజకీయ వర్గాల్లో చర్చకు వస్తోంది. ముఖ్యమంత్రి స్థాయికి తగిన జాగ్రత్తలు తీసుకుంటే, ఈ వివాదం స్వయంగా తగ్గుతుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.

# మారుతోన్న నగరి లెక్కలు

తిరుపతి : ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నగరి నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం వేగంగా మారుతోంది. గత ఎన్నికల సమయంలో కనిపించిన సమీకరణాలకు భిన్నంగా ఇప్పుడు పరిస్థితులు రూపుదిద్దుకుంటున్నాయి. ఈ మార్పుల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకురాలు రోజా రాజకీయ భవితవ్యంపై చర్చను మళ్లీ తెరపైకి తీసుకొస్తున్నాయి. ఒకప్పుడు నగరి పరిసర మండలాల్లో రోజా పేరు బలంగా వినిపించేది. కానీ గత ఎన్నికలకు ముందే ఆమె ఉనికి తగ్గినట్టు కనిపించగా, ఇప్పుడు మరింత మౌనం నెలకొన్నట్టు రాజకీయ వర్గాలు మాట్లాడుకుంటున్నాయి.నగరి నియోజక వర్గంలో నిండ్ర, విజయపురం, నగరి , పుత్తూరు, వడమాలపేట వంటి మండలాలు ఉన్నాయి. వీటిలో గత ఎన్నికలకు ముందు వరకు నిండ్ర, వడమాలపేటల్లో రోజాకు గట్టి మద్దతు ఉందనే భావన ఉండేది. మంత్రిగా ఉన్న రోజుల్లో కూడా ఆమె ఈ రెండు మండలాలపైనే ఎక్కువ దృష్టి పెట్టారని స్థానికులు గుర్తు చేస్తారు. తరచూ పర్యటనలు, కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఇవే తన బలం ఉన్న ప్రాంతాలుగా రోజా చెప్పుకొనేవారు.నగరి మండలంలో పరిస్థితి మాత్రం సమంగా ఉండేది. అభిమానులు ఉన్నప్పటికీ వ్యతిరేకత కూడా అంతే స్థాయిలో ఉండేది. విజయపురం, పుత్తూరులో అయితే పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. అక్కడ వైసీపీ వర్గాలు రెండు గ్రూపులుగా విడిపోయాయి. ఈ పరిణామాలు గత ఎన్నికలకు ముందే మొదలయ్యాయి. అదే సమయంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రభావం ఈ ప్రాంతాల్లో ఎక్కువగా ఉండటం కూడా రోజాకు సవాలుగా మారింది. ఈ కారణాల వల్ల ఆమె నిండ్ర, వడమాలపేటలపైనే ఎక్కువగా ఆధారపడినట్టు కనిపించింది.అయితే తాజా రాజకీయ పరిణామాలు ఈ రెండు మండలాల్లో కూడా మార్పు వస్తున్నాయనే సంకేతాలు ఇస్తున్నాయి. ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నియోజకవర్గం అంతటా చురుకుగా పర్యటిస్తున్నారు. తమకు బలం ఉన్న ప్రాంతాలతో పాటు బలహీనంగా ఉన్న మండలాలపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టడం ఆయన వ్యూహంగా కనిపిస్తోంది. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో అమలు చేయడం, సమస్యలపై వెంటనే స్పందించడం వల్ల ప్రజల్లో ఆయన పట్ల అనుకూలత పెరుగుతోందని అంటున్నారు. ఇదే సమయంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు కూడా ఊపందుకున్నాయి. ఈ పరిణామాల ప్రభావంతో గతంలో రోజాకు అంతో ఇంతో మద్దతు కనిపించిన నిండ్ర, వడమాలపేటల్లో ఇప్పుడు ఆమె పర్యటనలకు పెద్దగా స్పందన లేకపోతున్నట్టు చర్చ సాగుతోంది. ఒకప్పుడు కనిపించిన స్వాగతాలు, హడావిడి ఇప్పుడు తగ్గినట్టు స్థానిక రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.ఈ మారుతున్న రాజకీయ సమీకరణ నలు వచ్చే ఎన్నికల నాటికి ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది. నగరి నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు రోజా రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయా? లేక ఆమె మళ్లీ తన పాత బలాన్ని సమీకరించుకోగలుగుతారా? అన్న ప్రశ్నకు సమాధానం కాలమే చెప్పాల్సి ఉంది. కానీ ప్రస్తుతానికి మాత్రం నగరిలో రాజకీయ గాలి మారుతోందన్న మాట వినిపిస్తోంది.

# మై బ్రిక్ - మై అమరావతి స్ఫూర్తితో..

విజయవాడ : అమరావతి నిర్మాణం కోసం ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతి రాజధాని నిర్మాణంలో ప్రజలకు భాగస్వామ్యం కల్పిస్తోంది. ఇందులో భాగంగా రాజధాని అమరావతి నిర్మాణం కోసం విరాళాలు సేకరించాలని నిర్ణయించింది. అమరావతికి విరాళాలు అందించాలనుకునే వారికోసం సీఆర్డీఏ వెబ్ సైట్‌లో క్యూఆర్ కోడ్‌ను సైతం ఏర్పాటు చేశారు. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అమరావతికి ఆన్‌లైన్ ద్వారా విరాళాలు అందించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీలోని కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాజధాని నిర్మాణంలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశంతో విరాళాల సేకరణ ప్రారంభించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక డిజిటల్ వ్యవస్థను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆన్‌లైన్ ద్వారా విరాళాల సేకరణ ప్రారంభించింది. రాజధాని నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలనుకునే దాతల కోసం ఆంధ్రప్రదేశ్ తన అధికారిక వెబ్‌సైట్ ఆర్టీజీఎస్.జీవో.ఇన్‌సీఎల్.సిన్ లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఆన్ లైన్ విధానంలో విరాళాల సేకరణ కోసం సీఆర్డీఏ వెబ్‌సైట్‌లో 'అనినీటివ లనీత ఎఆజీజీజీబీటి' అనే ఆప్షన్ తెచ్చారు. ఒక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారు. అమరావతికి విరాళాలు అందించాలనుకునే దాతలు గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి యూపీఐ పేమెంట్ ఇతర యాప్ ద్వారా ఈ కోడ్‌ను స్కాన్ చేసి నేరుగా సీఆర్డీఏ బ్యాంక్ ఖాతాకు నిధులను పంపవచ్చు.మరోవైపు గతంలోనూ అమరావతి నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. 2015లో రాజధాని నిర్మాణం కోసం 'మై బ్రిక్ - మై అమరావతి' కార్యక్రమాన్ని చేపట్టారు. అప్పట్లో ఒక్కో ఈ-ఇటుక ధరను రూ. 10గా నిర్ణయించగా, సామాన్యుల నుంచి సంపన్నుల వరకు వేలాది మంది స్పందించారు. ఎన్నారైలు సైతం ఈ-ఇటుకలను కొనుగోలు చేసి అమరావతి పట్ల తమ మమకారాన్ని చాటుకున్నారు. ఇప్పుడు మళ్లీ అదే స్ఫూర్తిని రగిలించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.మరోవైపు ప్రస్తుతం అమరావతిలో తొలి విడత నిర్మాణ పనులు వేగవంతమయ్యాయి. ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## సివిల్ క్లబ్ దుబ్బాక నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షుడిగా ఎర్రగుంట ప్రసాద్.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 27.

సివిల్ క్లబ్ దుబ్బాకకు 2026--2028 కాలానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయింది.



ఈ సమావేశంలో అధ్యక్షుడిగా ఎర్రగుంట ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గాజుల రామచంద్రం, కోశాధికారిగా బింగి ప్రభాకర్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా రేపాక శ్రీనివాస్ రెడ్డి, గడ్డం భగవాన్, సంయుక్త కార్యదర్శులుగా స్వర్గం శ్రీనివాస్, పరస కృష్ణ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సివిల్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో చలివేంద్రాల ఏర్పాటు, పేదలకు సహాయం, ఉచిత ఆరోగ్య శిబిరాల నిర్వహణ వంటి సామాజిక సేవా కార్యక్రమాలను చేపడతామని వెల్లడించారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కందుకూరు బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ అనేగౌని దామోదర్ గౌడ్



కందుకూరు, జనవరి 27,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజక వర్గం కందుకూరు మండలం పులిమామిడి గ్రామం లో పాపగల్ల శ్రీశైలం గత సంవత్సరం నుంచి అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది.అతని కుటుంబ సభ్యులకు భార్య అలాగే తండ్రికి10,000 వేల రూపాయలు అంతక్రియ ఖర్చులకు కందుకూరు మండల బిఆర్ ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ అనేగౌని దామోదర్ గౌడ్ అందించడం జరిగింది.



## మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి.

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 27.

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్ మున్సిపాలిటీలకు నిర్వహించనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, మున్సిపల్ ఎన్నికలలో అధికారులు అంకితభావంతో పనిచేసి ఎలాంటి తప్పులకు తావు లేకుండా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం జిల్లా కలెక్టర్ కే. హైమావతి కలెక్టరేట్?లో మున్సిపల్ ఎన్నికల జిల్లా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణ, బ్యాలట్ బాక్సులు, రవాణా, మెటీరియల్ మేనేజ్‌మెంట్, ఖర్చుల పర్యవేక్షణ, మీడియా, హెల్ప్‌లైన్, ఫిర్యాదుల పరిష్కారం, నివేదికలు, మైక్రో అబ్జర్వర్లు తదితర కీలక అంశాలకు జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. నియమితులైన నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో రాజ్?కుమార్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీసీఈఓ రమేష్, డిపిఆర్ఓ రవికుమార్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్, డివిజనల్ పంచాయతీ అధికారి, సహకార అధికారి నాగేశ్వరరావు, ఎన్నికల శిక్షణ అధికారులు అయోధ్య రెడ్డి, రామస్వామి, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ మండల ఇంచార్జి ఎంపీఓగా శివకుమార్ బాధ్యతల స్వీకరణ.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 27:



రాయపోల్ మండల ఇంచార్జి ఎంపీఓగా రాయపోల్ పంచాయతీ కార్యదర్శి శివకుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చేపట్టే అన్ని అభివృద్ధి పనులను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన, గ్రామాల అభివృద్ధి కోసం అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చురుకుగా కృషి చేస్తానన్నారు. మండలంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు, గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని శివకుమార్ స్పష్టం చేశారు.

## చైతన్య మహిళా మండలి 37వ వార్షికోత్సవ వేడుకలు లో కార్పొరేటర్

మల్కాజిగిరి,జనవరి27(ప్రజాకలం ప్రతినిధి)

మహిళలు అన్ని రంగాలలో ధీటుగా రాణించాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు.గౌతమ్ నగర్




డివిజన్ పరిధిలోని హనుమాన్ పేట్ కమ్యూనిటీ హాల్లో చైతన్య మహిళా మండలి 37వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## మార్చ్ లో భారత్ ఎలక్ట్రిసిటీ సబ్మిట్

### ప్రపంచానికి భారత సామర్థ్యాన్ని తెలిపేలా ప్రదర్శన

**హైదరాబాద్, జనవరి 27 (ప్రజాకలం ప్రతినిధి) :**

భారతదేశ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించేందుకు భారత్ ఎలక్ట్రిసిటీ సబ్మిట్ ను తలపెట్టినట్లు ఈ ఈ పి సి ఇండియా రీజినల్ చైర్మన్ రామన్ రఘు స్పష్టం చేశారు. హైదరాబాద్ బేగంపేటలో ఏర్పాటు చేసిన స్టాక్ హోల్డర్ ఎంగేజ్మెంట్ రోడ్ షో అండ్ భారత్ ఎలక్ట్రిసిటీ సబ్మిట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్చి 19 నుండి 22 వరకు ఢిల్లీలోని ద్వారకా లోని యశోభూమి వద్ద విద్యుదీకరణ వృద్ధి సుస్థిర సాధికారత, ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ ప్రదర్శన ప్రపంచ వ్యాప్తంగా కనెక్ట్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్పత్తి ప్రసారం పంపిణీ స్టోరేజీ స్మార్ట్ వినియోగం వంటి పలు




అంశాలపై సెమినార్లు,చర్చలు అమ్మకాలు కొనుగోలు చేపట్టేలా కార్యక్రమాలను రూపొందించినట్లు వివరించారు. దక్షిణ భారతదేశంలో పలు రాష్ట్రాల్లో ఇప్పటికే ఈ కార్యక్రమాలు నిర్వహించగా హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమం చివరిదని స్పష్టం చేశారు. ఈ ప్రదర్శనలో స్టార్టప్ కంపెనీలకు ఫ్రీ బూత్ పేరుతో అర్హత నిర్వహించి వారికి సహకారం అందిస్తామని వెల్లడించారు. ఎకో సిస్టం పవర్ కోసం ప్రయత్నిస్తున్న వారికి కేంద్రం సహకారం అందిస్తుందని సూచించారు. పవర్ సెక్టార్ కు సంబంధించి పూర్తి సమాచారం ఇక్కడ కొలువు తీరని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని భారత ప్రధానమంత్రి మోడీ ప్రారంభిస్తారని ఇది ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ప్రదర్శన అని ఆయన తెలిపారు. ఇక భారత దేశము నుండి విదేశాలకు ఎలక్ట్రిసిటీ ఉత్పత్తులు ఎగుమతి పెరిగిందని తెలిపారు 20204లో 160 బిలియన్ల ఎగుమతి చేయగా 2025 లో 90 బిలియన్ డాలర్ల ఎగుమతి చేసినట్లు వెల్లడించారు అమెరికా తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా ఎగుమతి పై తీవ్ర ప్రభావం చూపిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో భారత ఎలక్ట్రిసిటీ మరింత ఆదరణ లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా భారతదేశంలో విద్యుత్తు ఉత్పత్తి పంపిణీ స్టోరేజ్ స్మార్ట్ వినియోగం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈపీసీ రీజినల్ డైరెక్టర్ రాజగోపాల్ రావు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఇది దిలీప్ నగేష్ ఎన్ టి పి సి లిమిటెడ్ బిజిఎం ఇబ్రహీం రాజీ ఆర్ ఇ సి లిమిటెడ్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి లక్ష్మణాచార్యులు ఎన్ హెచ్ పి సి జి ఎస్ ఎం కిషన్ చాంద్ ఎన్ హెచ్ పి సి సీనియర్ మేనేజర్ తోట సుగుణ సుందర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బసిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ బుట్టా రేణుక

ఎమ్మిగనూరు :ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మిగనూరు నుండి హైదరాబాద్‌కు వెళ్తుం డగా, మార్గమధ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట (వి) జానంపేట సమీపంలోని జాతీయ రహదారి 44 పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆయన భార్య రాధ (36), కుమార్తె లక్ష్మీదుర్గ (8) అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత విషాదకరం.బిఈ ప్రమాదంలో బనవాసి బసిరెడ్డి మరియు ఆయన కుమారుడికి స్వల్ప గాయాలు కాగా, ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం వారు బనవాసి గ్రామంలోని తమ నివాసానికి చేరుకున్నారు. ఈ విషాద వార్త తెలుసుకున్న వెంటనే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివనీలకంఠ బనవాసి గ్రామానికి చేరుకొని బనవాసి బసిరెడ్డి గారిని, ఆయన కుమారుడిని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## బోర్డు విలీనంకు కలిసిరాని కాలం,నెరవేరని కళ

### ముగిసిన ఎమ్మెల్యే శ్రీగణేష్ రిలే నిరహార దీక్ష

### ప్రజాస్వామ్యంలో ఏదీ ఒక్కరోజులో సాధ్యం కాదని వ్యాఖ్య



కంటోన్మెంట్: జనవరి 27: ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ బోర్డు మున్సిపల్ లో విలీనం చేయాలని తలపెట్టిన రిలే నిరాహార దీక్ష అనూహ్యంగా ముగిసింది. విలీనం అయ్యేవరకు తన పోరాటం ఆపను అని చెప్పిన ఆయన 8వ రోజు దీక్షను విరమించి నట్లు వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో ఒక్క రోజులో ఏది సాధ్యం కాదని ఆయన వ్యాఖ్యానించారు. విలీన ఉద్యమం భవిష్యత్తులో మరింత రూపాంతరం చెంది పోరాటం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.దేశ స్వాతంత్ర పోరాటం,తెలంగాణ రాష్ట్రము కోసం ఎన్నో ఏళ్ల పాటు కొనసాగిందని గుర్తు చేశారు. ప్రజల మద్దతుతో దేశానికి స్వాతంత్రం వచ్చిందని, ఇటు తెలంగాణ కల సహకారమైందని స్పష్టం చేశారు. కేంద్ర బిజెపి నాయకులు మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఇప్పటికైనా విలీన ప్రక్రియను మొదలుపెట్టి కంటోన్మెంట్ బోర్డును మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేస్తే ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని ఆయన ఆకాంక్షించారు. తాను చేపట్టిన రిలే నిరాహార దీక్షకు తెలంగాణ ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, టిపిసిసి జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి భూపతి రెడ్డి, పృథ్వీ చౌదరి,బియస్పి నాయకులు రాజేందర్ తరలివచ్చి సంఘీభావం తెలియజేశారు.

ఈ పోరాటానికి మద్దతు తెలిపి, ప్రజల అభివృద్ధి కోసం అడుగులో అడుగు వేసి వెన్ను దన్నుగా నిలిచిన నాయకులు, ప్రజా సంఘాలు నేతలు, మేధావులు, కవులు, కళాకారులు అందరికీ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..







## న్యాయవాదుల కోసం సెవెన్ రా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### మల్కాజిగిరి బార్ సోసియేషన్, న్యాయవాదులు

**మల్కాజిగిరి,జనవరి 27 (ప్రజా కలం ప్రతినిధి)**

మల్కాజిగిరి కోర్టులో సెవెన్ రా ఫౌండేషన్ చైర్మన్,హైకోర్టు న్యాయవాది తిప్పారపు కీర్తి కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపును న్యాయవాదుల కోసం మంగళవారం కుషాయిగూడ కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయవాదులకు షుగర్, బిపి,హెచ్ బి ఏ వన్ సి, ఊపిరితిత్తుల, దంత,కంటి పరీక్షలటివి నిర్వహించారు.సెవెన్ రా ఫౌండేషన్ వారు న్యాయవాదుల కోసం హెల్త్ క్యాప్ నిర్వహించి వందలాది మంది న్యాయవాదులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడాచేయడాన్ని అసోసియేషన్ నాయకులు,న్యాయవాదులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బాపిరెడ్డి, అమరేందర్ రెడ్డి,రాజభక్షి శ్రీనివాస్,అరుణ్ చంద్ర, ఫౌండేషన్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ మనోహర్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## ఐఓసిలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కోసం ఏర్పాట్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

గజ్వేల్ :27 జనవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ ఐఓసీలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కోసం చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. హేమావతి. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణంలో గల 20 వార్డులకు సంబంధించి ఐఓసీలో నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని ఎలాంటి ఇబ్బంది కలగకుండా సాఫీగా నామినేషన్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించాలని,దాంతోపాటు పూర్తి ఎన్నికల ప్రక్రియను స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు సమర్థవంతంగా నిర్వహించాలని గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. వీరితోపాటు ఏసీబీ నర్సింలు, గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, ట్రాఫిక్ సిఐ మురళి, తహసిల్దార్ శ్రవణ్ కుమార్ ఉన్నారు.





# పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

## చిన్న మాసాన్ పల్లి ప్రాథమిక పాఠశాల గేట్ క్రమబద్ధీకరణ.

సిద్దిపేట జిల్లా
ప్రజాకలం ప్రతినిధి జనవరి 27.



రాయపోల్ మండల కేంద్ర పరిధిలోని చిన్న మాసన్ పల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణ గేట్‌ను స్థానికులు అరిగే బాలేష్, దర్ని పరిశరములు స్వయంగా ముందుకొచ్చి క్రమబద్ధీకరించారు. కొన్ని సంవత్సరాలుగా పాఠశాల గేట్ సరిగా లేకపోవడంతో పశువులు, వీధి కుక్కలు పాఠశాల ఆవరణలోకి రావడం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పలు మార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని గమనించిన స్థానికులు అరిగే బాలేష్, దర్ని పరిశరములు మాట్లాడుతూ తమ పిల్లలు ఇదే పాఠశాలలో చదువుతు న్నారని, గతంలో తాము కూడా ఇదే పాఠశాలలో విద్యనభ్యసించామని తెలిపారు. అప్పట్లో ఏర్పాటు చేసిన గేట్లు దాదాపు ఇరవై సంవత్సరాలు కావడంతో పూర్తిగా పాడయ్యాయని గుర్తించి, తమ వంతు సహాయంగా తక్కువ సమయంలోనే గేట్?ను మరమ్మతులు చేసి పునరుద్ధరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు మద్దూరి శ్రీకాంత్, ఉపాధ్యాయురాలు కళ్యాణి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరించిన అరిగే బాలేష్, దర్ని పరిశరములకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారికి శాలువా కప్పి సన్మానించారు. అలాగే గ్రామాభివృద్ధి, పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, ప్రభుత్వ బడుల సుందరీకరణకు సమిష్టిగా సహకరించాలని వారు పిలుపునిచ్చారు. గ్రామంలోని పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



# జగద్ధంబ కంపెనీ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 27.

జగద్ధంబ కంపెనీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ మంత్రి, శాసన సభ ఉప నేత తన్నీరు హరీష్?రావు సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో, ప్రజాప్రతినిధులు, నాయకుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా జగద్ధంబ కంపెనీ యాజమాన్యాన్ని అభినందిస్తూ, సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, శాసన సభ ఉప నేత తన్నీరు హరీష్?రావు మాట్లాడుతూ జగద్ధంబ కంపెనీ వ్యాపార రంగంలో నాణ్యతకు, నమ్మకానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్న సంస్థలు సమాజ పురోగతికి దోహదపడతాయని పేర్కొన్నారు. జగద్ధంబ కంపెనీ రాబోయే రోజుల్లో మరింత విస్తరించి, ప్రజల విశ్వాసాన్ని మరింతగా సంపాదించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దేవి రవీందర్, మాత్పల్లి గ్రామ సర్పంచ్ మహిపాల్?తో పాటు ఇతర నాయకులతో మాజీ మంత్రి హరీష్?రావు ప్రత్యేకంగా మాట్లాడారు. వారి సేవలను కొనియాడుతూ, ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాజు, భాస్కర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జగద్ధంబ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలను గౌరవించాలి

## ప్రజ్ఞా హైస్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ప్రీతమ్



కూకట్ పల్లి , జనవరి 27,
ప్రజా కలం ప్రతినిధి:

దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ విలువలను గౌరవించాలని ప్రజ్ఞా హైస్కూల్ వైస్ ప్రిన్సిపాల్ ప్రీతమ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి పరిధిలోని పాపిరెడ్డి నగర్ ప్రజ్ఞా హైస్కూల్ నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ప్రజ్ఞా హైస్కూల్ ప్రిన్సిపాల్ అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రీతమ్ కుమార్ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని ప్రతిబింబించే పండుగగా గణతంత్ర దినోత్సవానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నా రు. ప్రజలంతా రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం క్రీడల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, వివేకానంద నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషపాక యాదగిరి, ఎస్సి సంగం రాష్ట్ర నాయకులు కొమ్మగళ్ల మోజెస్, రాము, హనుమాన్ నగర్ అధ్యక్షులు విఠల్, కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, పోక్సో చట్టం పై విద్యార్థులకు అవగాహన కల్పించిన కందుకూరు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సీతారాం

మహేశ్వరం, జనవరి 27, (ప్రజా కలం)




విజిబుల్ అండ్ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కే సీతారాం, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గుడూర్ గేట్ వద్ద ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డయల్ 112 వినియోగం, సైబర్ నేరాలు, పోక్సో చట్టం, యాంటీ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, మహిళలకు సంబంధించిన నేరాలు వంటి ముఖ్యమైన అంశాలపై విద్యార్థినులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కి ఎలా సమాచారం ఇవ్వాలి, సైబర్ నేరాల నుంచి ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, పోక్సో చట్టం ద్వారా చిన్నారులకు కలిగే రక్షణ, ర్యాగింగ్ మరియు ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు తెలియజేయాల్సిన అవసరం గురించి వివరించారు. అలాగే, మహిళల భద్రతకు పోలీసులు ఎప్పుడూ అండగా ఉంటారని, ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు విద్యార్థినులు సుమారు వందమంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, జనవరి 27,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని ఎస్ఎన్‌డీపీ నాళాల అభివృద్ధి, శుభ్రపరిచే పనులపై ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులతో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన నాళాలను పూర్తిస్థాయిలో శుభ్రపరచి, రెండో దశలో మిగిలి ఉన్న నాళాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా లెనిన్ నగర్, మిథిలా నగర్ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, తక్షణమే ఎస్ఎన్‌డీపీ నాళాల అభివృద్ధి పనులను ప్రారంభించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌డీపీ నాళాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కంచి మహేందర్

## తన స్వంత నిధులతో ఎల్ బీఎస్ నగర్ లో బోరు ఏర్పాటు



కూకట్ పల్లి ,
జనవరి 27, ప్రజా కలం ప్రతినిధి:

ఫతేనగర్ పరిధిలోని ఎల్‌బీఎస్ నగర్ ప్రాంతంలో ప్రజాసమస్యల పరిష్కారానికి కంచి మహేందర్ మరోసారి తన ప్రజాప్రతినిధి బాధ్యతను చాటుకున్నారు. ఇటీవల ఆ ప్రాంతంలో పర్యటించిన సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యతో పాటు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన కంచి మహేందర్ రైల్వే ట్రాక్ సమీపంలోని ప్రాంతంలో తన స్వంత నిధులతో బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో బాలేశ్ తో పాటు ఎల్‌బీఎస్ నగర్‌కు చెందిన పలువురు స్థానికులు పాల్గొని తమ సహకారం అందించారు. ఏళ్లుగా ఎదురుచూస్తున్న నీటి సమస్యకు వెంటనే పరిష్కారం లభించడంతో అక్కడి ప్రజలు కంచి మహేందర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఫతేనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఆయన చేస్తున్న కృషి, ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు పేర్కొన్నారు.

# వైభవంగా తెలంగాణ పబ్లిక్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

సిద్దిపేట జిల్లా: 27 జనవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి)



సిద్దిపేట పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాల్‌లో తెలంగాణ పబ్లిక్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 ఐఎన్టియుసి ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ( డీఎంహెచ్వో) డాక్టర్ ధనరాజ్ యూనియన్ క్యాలెండర్?ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో యూనియన్ సభ్యుల కృషి అభినందనీయమని కొనియాడారు. నూతన సంవత్సరంలో ఉద్యోగులందరూ మరింత ఉత్సాహంతో పనిచేసి జిల్లాను వైద్య రంగంలో ముందుంచాలని కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా వైద్య సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు బొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి, శ్యాంసుందర్, విజయభాస్కర్, డిప్యూటీ డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు వినోద్ బాబ్జి, జిల్లా అధ్యక్షులు కాల్వ చక్రధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు భాస్కర్, రాష్ట్ర నాయకులు భూంపల్లి రాజు, గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు ఆదిమూలపు నారాయణ, ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, ప్రచార కార్యదర్శి ఎన్. సురేష్ కుమార్, గజ్వేల్ డివిజన్ మహిళ అధ్యక్షులు జి.మంగ, డివిజన్ ఉపాధ్యక్షులు రవికుమార్, ముఖ్య సలహాదారు బి.శ్రీనివాస్, మహేందర్ ఫార్మసిస్ట్, వెంకటరమణ ఎంపిహెచ్వో, శ్యామల, వై.సరస్వతి, అరుణ, సుజాత, స్వరూప రాణి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుడు కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

గజ్వేల్:27 జనవరి 2026 ( ప్రజా కలం ప్రతినిధి)



గజ్వేల్ మండలం కొలుగురు గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మాసన్ పల్లి శ్రీకాంత్ అమ్మ మాసన్ పల్లి ఐలమ్మ ఇటీవల మరణించగా కొలుగురు గ్రామ సర్పంచ్ జ్యోతి స్వామి ద్వారా విషయం తెలుసుకుని మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రాష్ట్ర ఎంపీటీసీల ఫోరమ్ మాజీ అధ్యక్షులు దేవి రవీందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొడుగు స్వామి. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఆమె మృతి పట్ల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి వెంట నాయకులు రమేష్ గౌడ్, నరేష్ గౌడ్, పురం అంజి, ఉప సర్పంచ్ లక్ష్మణ్, వార్డు మెంబర్లు ఆంజనేయులు, సత్యన్నారాయణ తదితరులు ఉన్నారు.



## యుఎస్ఎఫ్ఐ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన జీడిమెట్ల సీఐ మల్లేష్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) యుఎస్ఎఫ్ఐ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను జీడిమెట్ల సీఐ మల్లేష్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని సూచించారు. ఈ క్యాలెండర్ విద్యావంతులను మేధావులను ప్రభావితం చేసే విధంగా ఉందని, దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విరోచిత పోరాటం చేసిన వారిని గుర్తు చేసుకునే మహనీయుల క్యాలెండర్ గా కొనియాడారు. విద్యార్థుల పక్షాన నిరంతరం విద్యార్థి సంఘాలు ఉద్యమించాలన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను చైతన్య పర్చాల్సిన బాధ్యత విద్యార్థి సంఘాల ప్రధాన పాత్ర పోషించాలన్నారు. విద్యార్థులు కూడా రాజకీయాల్లోకి రావాలని నేను కోరుకుంటున్నానని సీఐ మల్లేష్ సూచించారు. ఈకార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రకాంత్ మాట్లాడుతూ, రాష్ట్రంలో నిత్యా రంగ పరిస్థితి ఏమాత్రం బాగోలేదని మొత్తం కార్పొరేట్ వ్యవస్థ తన గుప్పెట్లో తెచ్చుకోవడం కోసం కొత్త కొత్త ప్రయత్నాలు కొనసాగిస్తుందని, దీన్ని మన ప్రభుత్వం అక్షరమే అడ్డుకట్ట వేసే విధంగా చట్టాలు చర్యలు చేపట్టాలని కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ కేజీ రియంబర్స్మెంట్, హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగా అభివృద్ధికై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి ఈ సంవత్సరమైనా కొత్త ప్రణాళికను సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకై మరింత ముందుకు వెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రకాంత్ జిల్లా సహాయ కార్యదర్శి ధర్మ భాయ్, ఖుషి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటు పడాలి

మహేశ్వరం, జనవరి 26 (ప్రజా కలం)

జల్పల్లి డివిజన్ శ్రీరామ కాలనీలో కోటి విద్యాలయంలో డైరెక్టర్ సచిన్ సోని ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు.



జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులతో జాతీయ జెండాను ఎగురవేయించారు. ఈ సందర్భంగా దామోదర్ సచిన్ మాట్లాడుతూ విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటు పడాలన్నారు. చట్టాల పై విద్యార్థుల అవగాహన కల్పించారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బుడమాల కుమార్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రావిర్యాల చౌరస్తాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గోనెమోని కుమార్

మహేశ్వరం, జనవరి 27,(ప్రజా కలం)

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిర్యాల చౌరస్తా లో గోనెమోని కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించినారు.ఈ సందర్భంగా గోనెమోని కుమార్ మాట్లాడుతూ గత 38 సంవత్సరాలు నుండి ప్రతి సంవత్సరం 26 జనవరి ఆగస్టు 15 అక్టోబర్ 2 గాంధీ జయంతి కార్యక్రమాలు అన్ని ప్రతి సంవత్సరం రావిర్యాల గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించారు. వారికి దేశభక్తి మీద ఎంతో ప్రేమ గౌరవం ఉన్నదని ఎంతోమంది త్యాగ ఫలాలే మనకు ఈ స్వాతంత్రం వచ్చిందని వారు అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 26, ఆగస్టు 15, రావిరాల గ్రామం గాంధీ బొమ్మ చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరుగుతుందని కుమార్ తెలిపారు. దీనికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# కష్టాల మధ్య వెలిగిన గురువుతార అట్టే కవిత

## ఏడేళ్ల వయసులో తండ్రిని కోల్పోయిన ఓడిపోని ధైర్యం

## తండ్రి మరణం తల్లి త్యాగం విజయానికి ప్రేరణగా మారిన జీవితం

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా (ప్రజా కలం) జనవరి 27

కొన్ని కథలు చదివితే కళ్లలో నీరు తిరుగుతుంది కొన్ని జీవితాలు చూస్తే తల వంచాల్సి వస్తుంది...అట్టే కవిత జీవితం ఈ రెండింటికీ ప్రతిరూపం. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టీ) మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో టీజీటీ జీవశాస్త్రం ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న అట్టే కవిత జీవితం కేవలం ఒక వ్యక్తిగత విజయగాథ కాదు. తల్లి కన్నీళ్లకు ఇచ్చిన న్యాయం ఆడపిల్ల చదువు శక్తిని నిరూపించిన స్ఫూర్తిదాయక అధ్యాయం. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయంలో జరిగిన అధికారిక వేడుకల్లో,గురుకుల విద్యా వ్యవస్థలో అంకితభావంతో, నిబద్ధతతో, మౌనంగా సేవలందించిన ఉపాధ్యాయురాలిగా అట్టే కవితను ఎంపిక చేసి,కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కే. హరిత చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ఉపాధ్యాయురాలుగా సోమవారం ప్రశంసా పత్రం అందజేశారు. ఆ క్షణంలో ఆమె చేతిలో ఉన్నది కేవలం ఒక సర్టిఫికెట్ కాదు తండ్రి సమాధి వద్ద కార్చిన కన్నీళ్లకు వచ్చిన న్యాయం.

**ఏడేళ్ల వయసులోనే తండ్రి మృతి అక్కడే మొదలైన పోరాటం**

అట్టే కవితకు ఏడేళ్లు. ఆడుకుంటూ తిరగాల్సిన వయస్సు బడికి వెళ్లి కలలు కనాల్సిన దశ...అంతలోనే విధి ఆమె జీవితాన్ని తీవ్రంగా మలిచింది.తండ్రి అట్టే చిన్న మల్లయ్య మంచిర్యాల జిల్లా సీసీసీ కార్నర్ ప్రాంతంలో నివసిస్తూ, సింగరేణి ఆర్?కే--6 మైన్?లో కోల్ పిల్లర్?గా పని చేస్తూ కుటుంబానికి అండగా నిలిచిన వ్యక్తి.క్యాన్సర్ అనే క్రూర వ్యాధి అతన్ని కుటుంబం నుంచి దూరం చేసింది. ఆ రోజు నుంచి ఇంట్లో ఆదాయం లేదు తండ్రి ఒడిలో భద్రత లేదు కన్నీళ్లే కవితకు నిద్రపోయే స్నేహితులయ్యాయి.

**ఆకలితో తానుండి కూతుళ్లకు అన్నం పెట్టిన తల్లి**

భర్త మరణంతో కుటుంబం మొత్తం తల్లి అనసూర్య భుజాలపై పడింది.ముగ్గురు కూతుళ్లు కవిత, అక్క సుమలత, చెల్లి హరిత. పెన్షన్ డబ్బులే జీవనాధారం. తల్లి తిన్నా తినకున్నా కూతుళ్లు ఆకలితో పడుకోకూడదన్న ఆలోచన ఒక్కటే ఆమె బతుకు.పుస్తకాలు కొనడానికి డబ్బులు లేకపోయినా చదువు ఆపకూడదు అన్న తల్లి పట్టుదలే నేడు ఈ ప్రశంసా పత్రంగా మారింది.

**పేదరికం మధ్య చదువు కన్నీళ్ల మధ్య కలలు**

అట్టే కవిత పదవ తరగతి శ్రీరాంపూర్ భారతి హైస్కూల్ ఇంటర్ లో శ్రీ సాయి కాలేజ్, సీసీసీ కార్నర్,డిగ్రీ సీవీ రామన్ కాలేజ్లో పూర్తి చేశారు. చదువు ఆమెకు విలాసం కాదు అది బతుకు అది తల్లి ఆశ ప్రతి రోజు పాఠశాలకు వెళ్లేటప్పుడు నువ్వు చదవాలి కవిత నీ జీవితం నువ్వే మార్చుకోవాలి అన్న తల్లి మాటలే ఆమెకు దిక్సూచి.

**వివాహం తర్వాత కూడా కలలను చంపుకోని మహిళ**

2010లో ముతినేని శ్రీవర్ధన్?తో వివాహం జరిగింది.చాలామందికి వివాహం అంటే కలలకు ముగింపు కానీ కవితకు అది నూతన ప్రారంభం.భర్త శ్రీవర్ధన్ ప్రస్తుతం వివేకానంద జూనియర్ కళాశాలలో లెక్కల అధ్యాపకుడు. ఆమె చదువు, ఉద్యోగ లక్ష్యాలకు వెన్నెముకలా నిలిచారు. నువ్వు ఉపాధ్యాయురాలు కావాలి నీ లాంటి వాళ్లు పిల్లల జీవితాలు మార్చాలి అన్న భర్త మాటలే ఆమెకు ధైర్యంగా మారాయి.

**గురుకుల బాలికలకు ఒక అమ్మలా... ఒక దీపంలా**

సిర్పూర్(టీ) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అట్టే కవిత కేవలం జీవశాస్త్రం ఉపాధ్యాయురాలు మాత్రమే కాదు. ఆమె తల్లిలా చూసే అమ్మ అక్కలా భరోసా ఇచ్చే మహిళ గురువులా దారి చూపే దీపం. విద్యార్థినుల క్రమశిక్షణ,పాఠశాల నిర్వహణ, బాలికల ఆత్మవిశ్వాసం పెంపకం ప్రతి విషయంలో ఆమె చేసిన మౌన సేవలే ఈ అవార్డుకు బీజం.

**విజయం వెనుక ఉన్న ప్రోత్సాహం**

ఈ గౌరవానికి తోడ్పడిన వారు

సిర్పూర్(టీ) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ శారద,ఉపాధ్యాయులు లావణ్య, యాస్మిన్, రేణుక, మమత, పుష్పలత.వారి ప్రోత్సాహం లేకపోతే ఈ రోజు కవిత ఈ స్థాయిలో ఉండేదే కాదని ఆమె కళ్లలో నీళ్లతో చెబుతుంది.

**ఈ రోజు అట్టే కవిత ఎవరు?**

ఈ రోజు అట్టే కవిత ఒక ఉపాధ్యాయురాలు మాత్రమే కాదు ఒక అవార్డు గ్రహీత మాత్రమే కాదు తండ్రిని కోల్పోయిన ప్రతి ఆడపిల్లకు ఆశ తల్లి త్యాగానికి నిలువెత్తు సాక్ష్యం గురుకుల బాలికలకు జీవించే ధైర్యం

**సమాజానికి ఒక కన్నీటి సందేశం**

పేదరికం ఆడపిల్లను ఆపలేదు ఆమెను ఓడించలేదు తల్లి త్యాగం చదువు పట్టుదల ఉంటే ఆడపిల్ల కూడా చరిత్ర రాయగలదని అట్టే కవిత జీవితం నిరూపించింది.ఇలాంటి మహిళలను గౌరవించాలి ఇలాంటి ఉపాధ్యాయులను కాపాడాలి ఎందుకంటే ఇది కేవలం ఒక కథనం కాదు ప్రతి ఆడపిల్ల భవిష్యత్తుకు వెలిగే దీపం.



# మహాశివరాత్రికి అట్టహాసంగా ఏర్పాట్లు

### శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయ ఏర్పాట్లు పరిశీలన
### అభివృద్ధి పనులకు నిధులకు కొరత లేకుండా చూస్తాం
### భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జనవరి 27, (ప్రజా కలం)

మహేశ్వరం పట్టణంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయాన్ని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సందర్శించారు. త్వరలో జరగ నున్న బ్రహ్మోత్సవాలు, మహాశివరాత్రి సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను ప్రభుత్వం తరపున పరిశీలించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ ఆలె కుమార్ ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం సహా ఇతర నిర్మాణాలు చకచకా జరుగుతున్నా యని కె ఎల్ ఆర్ కొనియాడారు. ఆలయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎస్ డి ఎఫ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుంచి నిధులను కిచ్చెన్నగారి సహకరంతో వచ్చాయని ఆలయ ఛైర్మన్ ఆలె కుమార్ తెలిపారు. మహాశివరాత్రి, బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల ఏర్పాట్లు చేయాలని లక్ష్మారెడ్డి పలు సూచనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉండే అయ్యప్ప భక్తులకు కొత్త సన్నదానం కట్టుకునేందుకు సహకరిస్తానని కె ఎల్ ఆర్ హామీ ఇచ్చారు. శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయంతో పాటు అక్కన్న- మాదన్న ప్రాంగణాలను తిర్చిదిద్దేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ అను బంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## తనిఖీలు చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారిపై దాడికి యత్నం

### -ఫుడ్ సేఫ్టీ అధికారులను అడ్డుకొని అసభ్య పదజాలంతో దూషించిన కిరాణం షాప్ యజమాని...

### - అధికారుల పిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు

వలిగొండ జనవరి 27 (ప్రజాకలం ప్రతినిధి):వలిగొండ మండల కేంద్రంలోని కిరాణా షాపులను,హటరీటల్స్ ను యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ శివ శంకర్ రెడ్డి తనిఖీలు చేస్తున్న సమయంలో కిరణ్ షాప్ యజమాని దాడి చేసిన ఘటన వలిగొండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.



ఫుడ్ సేఫ్టీ అధికారి తెలిపిన వివరాల ప్రకారం.తమ విధి నిర్వహణలో భాగంగా మండల కేంద్రంలోని మాతాజీ కిరాణం షాపు తనిఖీ చేసిన అనంతరం మణికంఠ కిరాణాల షాపులోని ఆహార పదార్థాలను తనిఖీ చేయడానికి షాపులోకి వెళు తుండగా,షాపు యజమాని నాగభూషణం, అతని భార్య లలిత,కొడుకు మణికంఠలు ముగ్గురు కలిసి దుర్భాషలాడుతూ,అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తూ, అధికారుల పట్ల ప్రవర్తిస్తూ తనిఖీని అడ్డుకున్నారని,ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగాపై అధికారుల సూచన మేరకు పోలీసుల సహకారంతో షాపులో తనిఖీలు నిర్వహించామని,లేబుళ్లు లేకుండా,గడువు ముగిసిన ఆహార పదార్థాలు,ప్యాక్ చేసిన ఆహార పదార్థాలతో పాటు అధిక మొత్తంలో రంగులు,రసాయనాలు వాడినట్లుగా గుర్తించి శాంపిల్ సేకరించిన్నట్లు తెలిపారు. తనిఖీలు చేసిన సమయంలో మొబైల్ ఫోన్ లాక్కుని ధ్వంసం చేసే ప్రయత్నంతో పాటు ముకుమ్మడిగా దాడికి ప్రయత్నించినట్లు తెలిపారు.ఫుడ్ సేఫ్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు యుగంధర్ గౌడ్ తెలిపారు.

## మాధవి జాదవ్ ధైర్యానికి

# అంబేడ్కరైట్ల సెల్యూట్



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 27:

సోమవారం, మహారాష్ట్ర నాసిక్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ప్రభుత్వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామీణాభివృద్ధి మంత్రి గిరీష్ మహాజన్ వేదికపై నుంచి ప్రసంగిస్తుండగా, అటవీ శాఖ మహిళా పోలీస్ ఉద్యోగి మాధురి జాదవ్ బహిరంగంగా నిరసన వ్యక్తం చేశారు. ఎందుకంటే మంత్రి తన ప్రసంగంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గురించి ప్రస్తావించలేదని, దీనితో ఆ



మహిళా ఉద్యోగి అక్కడికక్కడే నినాదాలు చేయడం ప్రారంభించారు. “దేశానికి రాజ్యాంగాన్ని అందించి, ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహనీయుని గురించి ప్రస్తావించకపోవడం ఘోరమైన తప్పు. నన్ను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయవచ్చు, కానీ అంబేడ్కర్ పేరు ఎందుకు ఉచ్చరించా లేదని పదేపదే ప్రశ్నిస్తానని” ఖరాఖండిగా మీడియా ముందు అన్నారు. ఈ వార్త మహారాష్ట్రంతటా దావనంలా ప్రాకింది. మంత్రి స్పందిస్తూ తాను కావాలని చేయలేదని, అనుకోకుండా జరిగిందని అన్నారు. మంగళవారం ముంబై దాదర్లోని బుద్ధుడి సాంచి గెట్ వద్ద స్వాభిమాని యూత్ రిపబ్లికన్ ఆధ్వర్యంలో మాధవి జాదవ్ చిత్రపటం పట్టుకొని ఆమెకు సంపూర్ణ మద్దత్తు ప్రకటించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఆమెపై ఉద్యోగపరమైన ఎలాంటి చర్యలు చేపట్టవద్దని కోరారు. ఇండియన్ సోషల్ మూవ్మెంట్ నాయకులు ఆనందా ఓవల్ మాట్లాడుతూ ఆమె మనోభావాన్ని వ్యక్త పరిచ్చారని, తమ జాబ్ ను లెక్క చేయకుండా ప్రజాస్వామ్య హక్కును ప్రదర్శినందుకు ఆమె ధైర్యానికి సెల్యూట్ తెలిపారు. ఇందులో సిద్ధార్థ్ మేశ్రామ్, దిలీప్ మాదిగ, లాలు యాదవ్, ఎం.మాలజీ ఉన్నారు.

## ఉద్యమకారులను గుర్తించకుంటే

# పతనం తప్పదు

### సంగిశెట్టి క్రిస్టఫర్ మలిదశ ఉద్యమకారుడు

వలిగొండ జనవరి 27 ప్రజాకలం:తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను లెక్కచేయకుండా,



బుల్లెట్ గాయాలు తగిలిన,పోలీసుల లాఠీ దెబ్బలు తిన్న, జైలు జీవితాలను గడిపి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను గుర్తించకుంటే ప్రభుత్వం పతనం తప్పదని,మలిదశ ఉద్యమకారుడు టీయు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులు రోడ్డున ఉంటే,రాష్ట్రాన్ని వ్యతిరేకించిన ద్రోహులు భోగాలు అనుభవిస్తున్నారని,ఆయన ఎద్దేవా చేశారు.తెలంగాణ ఉద్యమకారులు చరిత్రలో నిలిచిపోతారని,ఉద్యమకారులను గుర్తించకుంటే ఉసురు తగులుతుందన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించి,వారి డిమాండ్లను నెరవేర్చాలన్నారు.

## వీలీనం పేరుతో కబ్జాలకు
## తెర-బీజేపీ నేత రామకృష్ణ ఆరోపణలు

కంటోన్మెంట్: జనవరి 27: ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తలపెట్టిన రిలే నిరాహార దీక్షను బిజెపి నేత బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ తీవ్రంగా తప్పుపట్టారు.దొంగ దీక్షలు చేస్తున్నారని ఆరోపించారు.కంటోన్మెంట్ లోని బంగ్లాలు,ఆర్మీ ల్యాండ్ లోని ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడానికి విలీనమనే పేరుతో నాటకమాడుతున్నారని ధ్వాజ మెత్తరు. కంటోన్మెంట్ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేస్తున్నారని కంటోన్మెంట్ బిజెపి నాయకుడు.. బోర్డు మాజీ వైస్ ప్రసిడెంట్ రామకృష్ణ ఆరోపించారు... కంటోన్మెంట్ కి ఒక ప్రత్యేకత ఉంటుందని,భద్రతా దృష్ట్యా ఆర్మీ నిబంధనలు ఉంటాయని, బహుళ అంతస్తుల భవనాలు లేకపోవడంతో కంటోన్మెంట్



లో ఎక్కువగా శాతం పచ్చదనం ఉంటుందని రామకృష్ణ అన్నారు. జిహెచ్ఎంసిలో నిధులు లేక అరకోర వసతులతో ఉద్యోగులకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని గుర్తు చేశారు.ఇక కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేక ధర్నాలు చేసే పరిస్థితి టాలెత్తినట్లు ఆయన ఆరోపించారు. ఇటువంటి పరిస్థితుల్లో కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసి లో విలీనం చేయడంతో లాభమేంటో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బహుళ అంతస్తుల పేర్ల మీద వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసి కమిషన్లు దండు కోవడం, భూములు కబ్జాలు చేసే ప్రయత్నం చేసేందుకు యత్నిస్తు న్నారని వెల్లడించారు.ఇక కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అన్ని నియోజకవర్గాలతో పాటు కంటోన్మెంట్ కు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని సవాల్ విసిరారు.గత తెరాసా ప్రభుత్వం,తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కంటోన్మెంట్ కు విస్మరించడంతోనే విలీనం అంశం తెరపైకి తీసుకొస్తున్నారని ఆయన అన్నారు..సర్వీస్ ఛార్జీల విషయంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు మధ్య లెక్కల విషయంలో అభిప్రాయ బేధాలు ఉండడం వల్ల సర్వీస్ ఛార్జీల రావడంలేదని వాటిని సాధించే దిశగా బిజెపి నాయకులు ప్రయత్నం చేస్తున్నట్టు రామకృష్ణ తెలిపారు.గతంలో రాష్ట్రం నుండి రావాల్సిన టిపిటి చార్జీల కోసం నామినేటెడ్ బోర్డ్ మెంబర్గా కోర్టుకెళ్లడంతో 100 కోట్లు తీసుకు వచ్చినట్లు వివరించారు.కాంగ్రెస్ నేతలకు దమ్ము ధైర్యం,చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ధర్నాలు చేసి సర్వీస్ చార్జీల తెప్పించుకునే ప్రయత్నం చేయండి అని సవాల్ విసిరారు.ఇక ఎమ్మెల్యే ప్రజలను మభ్యపెడు తున్న విషయాన్ని బస్తి బాట కార్యక్ర మాలు నిర్వయించి ప్రజలను చైతన్యం చేస్తాని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి 40 లక్షల ప్రజల కాళ్లకు ముల్లు విరిగితే పీకే బిడ్డని

# నాకు ప్రజలే ముఖ్యం

### రైల్వే పనులకు మొత్తం కేంద్రం నిధులు ఇస్తున్న మహానీయుడు మోడీ
### నియోజకవర్గానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా కావలసిన పనులన్నిటికీ తీర్చేందుకు ముందుంటా
### మల్కాజిగిరి లో రైల్వే అండర్ బ్రిడ్జి,సబ్ వే పనుల ప్రారంభంలో ఎంపీ ఈటెల రాజేందర్



మల్కాజిగిరి,జనవరి27(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి నియోజకవర్గ 40 లక్షల ప్రజల కాళ్లకు ముల్లు విరిగితే పీకే బిడ్డని, నాకు కులం లేదు మతం లేదు నా ప్రజలే నాకు ముఖ్యం మా నాన్న ఇస్తే నాకు ఈ పదవి రాలేదని ప్రజలకు నష్టం చేసే పని ఎక్కడ చేయనని ఈటల రాజేందర్ అన్నారు.

వాజపేయి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి,సఫిల్ గూడ సబ్ వే నిర్మాణానికి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, రైల్వే అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన ఎంపీ ఈటల రాజేందర్ 81 కోట్లతో ఈ పనులు జరుగుతున్నాయని తెలిపారు.పనుల ప్రారంభ సభలో ఈటెల మాట్లాడుతూ 2014 లో మల్కాజిగిరిలో హరీష్ రావు ఒక శిలాఫలకం వేశారు.ఇప్పటికీ పనులు పూర్తి కాలేదు అన్నారు. 50 వేల కార్లు ప్రయాణం చేస్తేనే ఒక బ్రిడ్జి ఉండాలి అలాంటిది 10 లక్షల కార్ల ట్రాఫిక్ ఉన్నా నిర్మాణం చేయకపోవడం షేమ్ అని తెలిపారు.2022 లో కేంద్రం ఒక కీలక నిర్ణయం తీసుకుంది రాష్ట్రాలు సహకరిస్తలేరు రైల్వే ప్రాజెక్టు ఆలస్యం అవుతున్నాయని అందుకే మొత్తం నిధులు రైల్వే ద్వారానే అందించాలనే ఆలోచన చేసిన మహనీయుడు నరేంద్ర మోదీ అన్నారు.

1993 బొల్లారంలో ఒక బ్రిడ్జి కి శంకుస్థాపన చేశారు.భూ సేకరణ కూడా జరిగింది కానీ 33 సంవత్సరాలు అయినా పని మొదలు కాలేదు అలాంటివి కూడా పనులను చేసుకోబోతున్నాం, ఎంఎంటీఎస్ రైల్వే లైన్ కి 1043 కోట్లు ఖర్చు ప్రతిపాదన చేస్తే అందులో రాష్ట్రం 400 కోట్లు ఇవ్వాలి కానీ ఇవ్వలేదు. అందుకే ఆ మొత్తం 1043 కోట్లు రైల్వే డిపార్ట్మెంట్ ఇచ్చి పూర్తి చేసిందని తెలిపారు.నేను ప్రధానికి లేఖ రాసిన నాలుగుసార్లు కమిటీ మెంబర్ గా మీటింగ్ పెట్టిన,రైళ్ళ వేగం, ఫ్రీక్వెన్సీ పెరిగింది రైల్వే లైన్ల మీదకు మనుషులు,పశువులు రాకుండా చూడాలని కోరాను అందుకు అనుగుణంగా హైదరాబాద్ లో 100 పాయింట్స్ లో అండర్ పాస్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం కోసం అనుమతి ఇచ్చారు అని చెప్పారు.చిన్న చిన్న పనులకు కూడా రాష్ట్రంలో కాంట్రాక్టర్స్ ముందుకు రావడం లేదు. అది రాష్ట్ర ప్రభుత్వ దుస్థితి అని ఎమ్మెల్యేకు గుర్తు చేశారు. ప్రజల కోణంలోనే పని చేస్తాం తప్ప...ఎవరు అధికారంలో ఉన్నారు అని చూసే వ్యక్తిని కాదు నేను అన్నారు.ప్రజల కోసం ఒక ఎంపీగా ఉండి చెంప చెళ్లుమనిపించిన. ఈ అధికారులు, పోలీసులు స్పందించకపోతే కొట్టిన.

తెలంగాణ గడ్డ మీద గుండాలు,ల్యాండ్ గ్రాబర్స్ భరతం పట్టడమే నా పని అని హెచ్చరించారు. జిహెచ్ఎంసి మీటింగ్ కి పోతే మీరెందుకు ఈ మీటింగ్ కి వచ్చారని కార్పొరేటర్లు అడిగారు. 45 మంది కార్పొరేటర్లు ఉన్న నియోజకవర్గం మల్కాజిగిరి,మా కార్పొరేటర్లకు నిధులు ఇప్పించడం నా బాధ్యత. నేను మాట్లాడిన తరువాత 4 వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి అని గుర్తు చేశారు.చిన్న పనికోసం అయినా దరఖాస్తు పట్టుకొని పోవడం నా నైజం పదవులు ఉంటాయి పోతాయి కానీ ప్రజలు ప్రజాస్వామ్యం శాశ్వతం. రాజశేఖర్ రెడ్డి నా కొడుకు లాంటి వాడు,ప్రజలకోసం కష్టపడు..ఆశీర్వాదం ఉంటుంది. నేను పొత్తుల సద్దిని నాకు కులం మతం లేదు నాకు ప్రజలే హైకమాండ్. వాళ్ళే నాకు దేవుళ్ళు. ఎమ్మెల్యే చెప్పిన అన్ని పనులు చేయించడానికి నా వంతు కృషి చేస్తా. ఈ బ్రిడ్జులు అన్నీ రెండేళ్లలో పూర్తి చేయిస్తాం మనం చేసుకుంటున్నవి శుభకార్యాలు. బలప్రదర్శనకు వేదికలు కాకూడదు. పరస్పర గౌరవంతో ఉందాం. పోలీసులు వచ్చి మనలను కంట్రోల్ చేయడం అంటే మనకు మెచ్యూరిటీ లేదు అన్నట్టు భావించాలి. పోలీసులు లేని సభ జరిగితేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లినట్లు అని బిఆర్ఎస్ నాయకులకు, ఎమ్మెల్యేకు చెప్పకనే హెచ్చరించినట్లుగా చెప్పారు.రక్షణ మంత్రితో చర్చించి కంటోన్మెంటులో కూడా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం అన్నారు. ప్రారంభం ముందు ఇరు పార్టీల నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేసుకోవడంతో కొద్దిసేపు గందరగోళంగా అక్కడ పరిస్థితిలో మారాయి పోలీసులు అదుపులోకి తీసుకురావడంతో ఈటెల మాట్లాడటంతో పూర్తిగా సర్దుమరిగాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు రాజ్యలక్ష్మి,శ్రవణ్ కుమార్,మీనా ఉపేందర్ రెడ్డి,గున్నల సునీత శేఖర్ యాదవ్,కొంతం దీపిక నరేష్,చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి,మేకల సునీత యాదవ్,సబితా కిషోర్ గౌడ్,సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ డా. ఆర్. గోపాల కృష్ణ,అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ కే. ముత్యాల నాయకుడు, రామారావ, శ్రీధర్ రావు ఉదయ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.



## మేడారం జాతర పై డాక్టర్ మల్లికార్జున నాయక్
## వదితె పరిశోధనా,గ్రంథం రచన, ఆవిష్కరణ..

హైదరాబాద్, జనవరి 27 (ప్రజాకలం ప్రతినిధి) :

ఆసియాలో అతిపెద్ద గిరిజన పండుగ సరలమ్మ జాతరలో సంస్కృతి,ప్రజల విశ్వాసం, ఆర్థిక వ్యవస్థ వంటి అంశాల పై పరిశోధన చేసిగ్రంథంను రచించినట్లు డాక్టర్ మల్లికార్జున నాయక్ వదితె తెలిపారు. 2018-2024 వరకు ఫీల్డ్ వర్క్ చేసి పరిపాలనా రికార్డులు,మౌఖిక చరిత్రలు, విధానపరమైన అధ్యయనాల ఆధారంగా ఈ గ్రంథం రూపొందించినట్లు వెల్లడించారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఈ గ్రంథాన్ని ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రంథకర్త డాక్టర్ మల్లికార్జున నాయక్ వదితె తో పాటు తెలంగాణ హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ వి. బాలకృష్ణారెడ్డి, సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూని వర్సిటీ వైస్ చైర్మన్ వై.ఎల్. శ్రీనివాస్, లోక్ సత్తా పార్టీ ఫౌండర్ జయప్రకాష్ నారాయణ్, ఓయూ డీన్ బీ.సుధాకర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడారం జాతరకు సుమారు 1 నుండి 1.5 కోట్ల మంది భక్తులు హాజరయ్యి వనదేవతలకు మొక్కులు చెల్లించడం జరుగుతోందని స్పష్టం చేశారు.ఈ జాతర మతపరమైన ఉత్సవంగా మాత్రమే కాదని, నైతిక విలువలు, ప్రజాకేంద్రీకృత పాలనా విధానాలు, గిరిజన జీవన తత్వం ఆధారంగా పనిచేసే సమగ్ర సామాజిక వ్యవస్థగా లోతుగా విశ్లేషిస్తుందన్నారు




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by KALAKONDA RAMAKRISHNA, Printed at TEJOMAI PUBLICATION, H.NO.2-24/98/B L N COLONY ,IDA UPPAL MEDCHAL-MALKAJGIRI, HYDERABAD, TELANGANA - 500013. , Published from H.NO.10-1-7, BADA BAZAR, BESIDE POTHALINGAIAH TEMPLE, AZAM ROAD, NIZAMABAD, TELANGANA - 503001. Editor: KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com